విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
A.P VISION TV
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | మంగళవారం 01-04-2025 | సంపుటి : 11 | సంచిక : 74 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# జగన్ మాజీ మంత్రులకు బిగిస్తున్న ఉచ్చు

శ్రీకాకుళం జిల్లాలో రాజకీయం అంతా ఇప్పుడు సీదిరి అప్పలరాజు చుట్టూనే నడుస్తోంది. ఒకప్పుడు మంత్రిగా ఉన్న ఆయన ఇప్పుడు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తోంది. మాజీ మంత్రి, పలాస నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ సీదిరి అప్పలరాజును పోలీస్ కేసులు వెంటాడుతున్నాయి. తాజాగా ఆయనపై కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. ఢిల్లీరావు అనే వ్యక్తి అనుమానాస్పద మృతి కేసు దర్యాప్తులో జాప్యం జరుగుతుందంటూ శుక్రవారం పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేసినందుకుగాను కేసు నమోదు చేశారు పోలీసులు. విధులకు ఆటంకం కలిగించారంటూ అప్పలరాజుతో పాటు మరో 16 మందిపై కేసు నమోదు చేశారు. రాష్ట్రంలో ఎప్పుడూ పొలిటికల్ హీట్ తో రగిలిపోయే నియోజకవర్గాలలో పలాస నియోజకవర్గం ఒకటి. ఇక్కడ ఏ పార్టీ అధికారంలో ఉన్న నిత్యం ఏదో ఒక అంశంపై రచ్చ జరుగుతూ వార్తలలో ఉంటుంది ఈ నియోజకవర్గం. రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలు పక్కన పెడితే ఇక్కడి నేతలను పోలీసు కేసులు వెంటాడుతూ ఉంటాయి. ప్రతిపక్ష వైసీపీకి చెందిన మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుపై కూటమి ప్రభుత్వం వచ్చాక మూడు కేసులు నమోదయ్యాయి. వీటికి తోడు ఇప్పుడు తాజాగా మరో కేసు నమోదు కావడంతో కేసుల సంఖ్య నాలుగుకి చేరింది. తాజాగా పోలీసుల విధులకు ఆటంకం కల్పించారంటూ శ్రీకాకుళం జిల్లా కాశిబుగ్గ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. పలాస మండలం నీలావతికి చెందిన ఢిల్లిరావు అనే పౌర హక్కుల సంఘం నేత అనుమానాస్పద మృతి కేసు విషయమై శుక్రవారం(మార్చి 28) మృతిని భార్య కమల, గ్రామ పెద్దలతో కలిసి మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేశారు. ఢిల్లీ రావు మృతికి కారణం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. 3 నెలలు గడిచినా ఇప్పటికీ పోలీసులు మృతికి కారణం ఏంటనేది చెప్పలేకపోతున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో పోలీసులకు, మాజీ మంత్రికి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దర్యాప్తు వేగవంతం చేసి నెల రోజుల్లో ఢిల్లి రావు మృతికి కారణం ఏంటనేది స్పష్టం చేస్తామని చివరకు పలాస %ఃబ్రా% వెంకట అప్పారావు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు అప్పలరాజు. అయితే అదే రోజు అదే పోలీస్ స్టేషన్ లో ఎస్పీ మహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో గ్రీవెన్స్ జరగాల్సి ఉంది. కాసేపటిలో కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ కి %ఃబ్రా% చేరుకుంటారనగా మాజీ మంత్రి అప్పలరాజు నిరసనకు దిగారు. దీంతో గుంపుగా ధర్నా చేపట్టి పోలీసుల విధులకు ఆటంకం కలిగించారంటూ అప్పలరాజుతో సహా మరో 16 మంది పైన పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటికే సీదిరి అప్పలరాజుపై కూటమి



ప్రభుత్వం వచ్చాక వివిధ అభియోగాలపై జిల్లాలో మూడు కేసులు నమోదు కాగా తాజాగా ఇపుడు ఆయనపై మరో కేసు నమోదయింది. తనపై పోలీసులు తాజాగా మరో కేసు నమోదు చేయటంపై మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఘాటుగానే స్పందించారు. మేము ధర్నా చేసామని మాపై నమోదు చేస్తే.. ఢిల్లీ రావు మృతి చెంది మూడు నెలలైన కనీస వివరాలు వెల్లడించకుండా విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులను ఏం చెయ్యాలని ప్రశ్నించారు. ఇది మీ రోజు.. తైతక్కలు ఆడండి మేం భరిస్తాం. కానీ మా రోజు వచ్చినపుడు మాత్రం ఇంతకన్నా గట్టిగా మీ చేత తైతక్కలాడిస్తాం అని మంత్రి పోలీసులను హెచ్చరించారు. ఈ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో తనపై నాలుగు కేసులు పెట్టారని, రానున్న నాలుగేళ్లలో ఇంకా తనపై ఎన్ని  వేయాల్సి వస్తాదో ఆని అన్నారు. తెప్పల ఢిల్లీరావు అనే ఉద్దానం వాసి మృతి కేసులో నిజనిజాలు వెల్లడించండని అనేకసార్లు డిఎస్పీకి వినతిపత్రాలు ఇచ్చామన్నారు. పోలీసులు రెండు రోజుల్లో, వారం రోజుల్లో చెబుతామని చెప్పి ఎంతకీ తేల్చకపోతే తాము వెళ్లి స్టేషన్ ముందు ధర్నా చేశామని చెప్పారు. ప్రశ్నించే వారిపై  వేస్తామంటే అదేం పరిపాలన అని  మండిపడ్డారు.

## ఏపీ సర్కార్ కీలక ప్రకటన
## ఏపీలో కరువు 51 మండలాలు




అమరావతి: గత ఏడాది ఏపీలో సాధారణ స్థాయిలో కూడా వర్షాలు పడలేదు.. అయితే గత జగన్ ప్రభుత్వం మాత్రం కరువు మండలాలను ప్రకటించడంలో నిర్లక్ష్యం చేసింది. మొక్కుబడిగా కరువు మండలాలను ప్రకటించి చేతులు దులుపుకుంది. రైతుల ఇబ్బందులను, స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకున్న కూటమి ప్రభుత్వం కరువు మండలాలపై దృష్టి సారించింది. ఇందులో భాగంగానే కరువు మండలాలపై కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీలో కరువు మండలాలుగా 51 మండలాలను ప్రకటించారు. 37 మండలాల్లో తీవ్రమైన కరువు ఉన్నట్లు ఉత్తర్వుల్లో వెల్లడించారు. 14 మండలాల్లో కరువు ప్రభావం ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు రబీ సీజన్ 2024-25 కరువు మండలాలను వెల్లడిస్తూ ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల రాష్ట్ర విపత్తుల నిర్వహణ కార్యాలయంలో నిర్వహించిన కరువు ప్రభావ కమిటీ సమావేశంలో జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖలు సమర్పించిన నివేదికలను కరువు ప్రభావ కమిటీ నిశితంగా పరిశీలించింది.

# ఏపీ ఐకానిక్ క్యాపిటల్‌గా విశాఖ

విశాఖపట్నం, మార్చి 31: విశాఖను హైదరాబాద్ కంటే గొప్పగా తీర్చిదిద్దుతామని మంత్రి నారా లోకేష్ అన్నారు. విశాఖలో పర్యటినస్తున్న మంత్రి ఆర్కే బీచ్ వద్ద వరుణ్ గ్రూప్ నిర్వహిస్తున్న వరుణ్ బే సౌండ్స్ హొటల్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... వరుణ్ బే సాండ్స్ హొటల్ విశాఖకు ఐకానిక్ గా మారనుందన్నారు. విశాఖ పరిశ్రమలు, ఐటీ హబ్‌గా మార్చుతున్నామన్నారు. గడిచిన 10 నెలల్లో విశాఖకు చాలా ప్రాజెక్టులు తీసుకువచ్చామని.. రానున్న 5 సంవత్సరాల్లో విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. విశాఖను ఆంధ్రప్రదేశ్ ఐకానిక్ క్యాపిటల్‌గా మార్చుతామని చెప్పారు. విశాఖను దేశంలోనే ఐదవ ఎకనామిక్ క్యాపిటల్‌గా మార్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విశాఖను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని.. విశాఖను ఒక బ్రాండ్‌గా మార్చుతామని చెప్పుకొచ్చారు. ఎన్నికల ఫలితాల్లో తనకు రాష్ట్రంలో అత్యధిక మెజార్టీల స్థానాల్లో మూడవ స్థానం వచ్చినందుకు కొంచెం బాధనిపించిందని.. కానీ మొదటి రెండు అత్యధిక మెజారిటీ స్థానాలు విశాఖకు వచ్చాయన్నారు. దీన్ని బట్టి విశాఖ ప్రజలు తమపై ఎంతో నమ్మకాన్ని పెట్టుకున్నారని అర్థమైందన్నారు. విశాఖ అభివృద్ధి చేసి ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. వరుణ్ గ్రూప్ నిర్మాణం చేపడుతున్న వరుణ్ బే సాండ్స్ హొటల్ కేవలం ఆంధ్రప్రదేశ్‌కే కాదు... భారతదేశంలోనే ఒక ఐకానిక్ ప్లేస్‌గా మిగులుతుందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ వైపు పరుగులు పెడుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా, పర్యాటకంగా, ఐటీ పరంగా అభివృద్ధి చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రజలు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులు తీవ్రమైన



ఇబ్బందులకు గురయ్యారన్నారు. చంద్రబాబును విశాఖపట్నం ఎయిర్‌పోర్టులోకి నగరంలోకి రాకుండా అడ్డగించారన్నారు. విజయనగరం తీర్థాలు గుడికి వెళుతుంటే బుల్డేజర్లు, జేసీబీలు పెట్టి రాకుండా చేయాలని చేశారని మండిపడ్డారు. లులు గ్రూప్ కూడా త్వరలో విశాఖకు వస్తుందన్నారు. గడిచిన 10 నెలల్లోనే విశాఖకు టీసీఎస్, మెటల్ ప్లాంట్, హైడ్రోజన్ ప్లాంట్ వంటి సమస్యను తీసుకువచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యంగా తీసుకున్నామని  చెప్పారు.

## ప్రాణత్యాగానికైనా సిద్ధమే: ఈద్ ప్రార్థనల్లో మమతా బెనర్జీ



కోల్‌కతా: బెంగాల్‌లో అల్లర్లను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అలాంటి వారి ఉచ్చులో పడవద్దని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ  పిలుపునిచ్చారు. బెంగాల్ ప్రభుత్వం మైనారిటీలకు అండగా నిలుస్తుందని, రాష్ట్రంలోని మతసామరస్యాన్ని ఎవరూ దెబ్బతీయలేరని, అన్ని మతాలను పరిరక్షించేందుకు ప్రాణత్యాగానికైనా సిద్ధమని అన్నారు. బీజేపీ 'విభజన రాజకీయాలు' చేస్తోందని ఆరోపించారు. కోల్‌కతాలోని రెడ్ రోడ్‌లో సోమవారంనాడు జరిగిన ఈద్ ప్రార్థనల్లో మమతా బెనర్జీ పాల్గొన్నారు. బీజేపీ విభజన రాజకీయాలకు పాల్పడుతోందని, వారికి మైనారిటీలతో సమస్య ఏదైనా ఉంటే అందుకోసం దేశ రాజ్యాంగాన్ని మారుస్తారా? అని ప్రశ్నించారు. మీరు హిందువా అని ఎవరైనా ప్రశ్నిస్తే, తాను హిందువునని, ముస్లింనని, సిక్కునని, ఇండియన్‌నని చెబుతానని, ఎవరేమి చేస్తారని నిలదీశారు. విభజించి పాలించాలని బీజేపీ చూస్తోందని, అలా తాము జరగనీయమని చెప్పారు. "మేము లౌకికవాదులం. ఒకవైపు నవరాత్రులు జరుగుతున్నాయి. వారికి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఇలాంటి సమయంలో ఎలాంటి అరాచకాన్ని వ్యాప్తి చేయరాదని కోరుకుంటున్నాం. సామాన్యులు అరాచకాన్ని వ్యాప్తి చేయరు. రాజకీయ పార్టీలు అలాంటి చర్యలకు పాల్పడతాయి. ఇది సిగ్గుచేటు. ఇంతకు ముందు వామపక్షాలు సెక్యులరిజం గురించి స్టేట్‌మెంట్లు ఇచ్చేవి. ఇప్పుడు వామపక్షాలు, బీజేపీ చేతులు కలిపాయి. మేము ఒంటరి పోరాటం చేస్తున్నాం. అన్ని మతాల కోసం మేము ప్రాణత్యాగానికి కూడా సిద్ధం. మైనారిటీలను రక్షించడం మెజారిటీల కర్తవ్యం. మెజారిటీలతో కలిసి జీవించడం మైనారిటీల కర్తవ్యం" అని మమత పేర్కొన్నారు.


# లక్ష్యం దిశగా ఆపరేషన్ కగార్

రాయ్‌పూర్, మార్చి 31: దేశంలో మావోయిస్టుల నిర్మూలనకు కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ ప్రాజెక్ట్ సత్ ఫలితాలను ఇస్తుంది. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో ఆదివారం అంటే మార్చి 30వ తేదీన భారీగా అంటే 50 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. అదికూడా ప్రధాని నరేంద్ర మోదీ ఆ రాష్ట్ర పర్యటనకు వచ్చే కొద్ది గంటల ముందు ఈ ఘటన చోటు చేసుకోవడంతో భద్రత దళాల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపింది. వచ్చే ఏడాది అంటే 2025, మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టుల నిర్మూలనే లక్ష్యంగా కేంద్రం ఈ ప్రాజెక్ట్ చేపట్టింది. అంటే ఈ రోజుకు ఇంకా 365 రోజులు ఉంది. అయితే ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల నిర్మూలన కోసం పోలీసులు, భద్రత బలగాలు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా మావోయిస్టులకు భద్రతా దళాలకు మధ్య ఎన్‌కౌంటర్‌లు చోటు చేసుకొంటున్నాయి. వీటిలో భారీగా మావోయిస్టులు మరణిస్తున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఈ రోజు వరకు వందల సంఖ్యలో మావోయిస్టులు మరణించారు. అలాగే పోలీసుల ఎదుట లొంగిపోతున్న మావోయిస్టుల సంఖ్య సైతం రోజు రోజుకు పెరుగుతోంది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టుల ప్రాబల్యం భారీగా తగ్గింది. అయితే ఛత్తీస్‌గఢ్‌లో మాత్రం వీరి ప్రాబల్యం అధికంగా ఉంది. ఈ నేపథ్యంలో స్థానిక పోలీసులతోపాటు భద్రత దళాలు రంగంలోకి దిగి మావోయిస్టులను ఏరివేతను చేపట్టాయి. దీంతో ఒకే రోజు పలు



ప్రాంతాల్లో ఎన్‌కౌంటర్లు సైతం చోటు చేసుకొంటున్నాయి. ఇక మావోయిస్టుల్లోని కీలక నేతలంతా ఛత్తీస్‌గఢ్‌లోనే ఆశ్రయం పొందుతున్నారంటూ నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో వారే లక్ష్యంగా కూబింగ్ సైతం నిర్వహిస్తున్నారు. అదీకాక ఇటీవల మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట పలువురు మావోయిస్టులు లొంగిపోయారు. గడ్చిరోలి పోలీస్ స్టేషన్‌లో వీరంతా లొంగిపోయారు. వారిలో మావోయిస్టు అగ్రనేత కిషన్ జీ భార్య సైతం ఉన్న సంగతి తెలిసిందే.
అమిత్ షా వార్నింగ్ లొంగిపోవాలంటూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మరోసారి మావోయిస్టులకు సూచించారు. లేకుంటే వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి అదే తుది శాస్వంటూ వారికి హోం మంత్రి అమిత్ షా హెచ్చరించారు. అదీకాక..కేంద్ర మంత్రి అమిత్ షా.. ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా లొంగిపోయిన మావోయిస్టులతోనే కాకుండ.. మావోయిస్టుల వల్ల బాధితులుగా మారిన వారితో సైతం ఆయన వేర్వేరుగా సమాశమైన విషయం విధితమే.

## నేను జోక్ చేయడం లేదు..
## మూడోసారి అధ్యక్షుడయ్యేందుకు మార్గాలున్నాయ్ : డొనాల్డ్ ట్రంప్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్  ఏం చేసినా సంచలనమే అవుతుంది. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. తన పాలన ఎలా ఉంటుందో మరోసారి అందరికీ రుచిచూపిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన మూడోసారి కూడా అమెరికా అధ్యక్షుడు కావాలనుకుంటున్నట్లు తెలుస్తోంది. తాను మూడోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి మార్గాలున్నాయని ఓ న్యూస్ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ విషయంలో తాను జోక్ చేయడం లేదని వ్యాఖ్యానించారు. ఇంటర్వ్యూలో భాగంగా మరోమారు అధ్యక్షుడు కావాలనుకుంటున్నారా..? అందుకు ఏమైనా వ్యూహాలున్నాయా..? అన్న ప్రశ్న ట్రంప్‌కు ఎదురైంది. ఇందుకు ఆయన సమాధానమిస్తూ.. 'రాజ్యాంగం అనుమతించకపోయినా.. మూడోసారి అధ్యక్షుడు కావడానికి చాలా మార్గాలు ఉన్నాయి. ఈ విషయంలో నేను జోక్ చేయడం లేదు. నన్ను మూడోసారి కూడా అధ్యక్షుడిగా చూడాలని చాలామంది కోరుకుంటున్నారు. అయితే, దాని గురించి ఇప్పుడే మాట్లాడటం తొందరపాటే అవుతుంది. ఆ విషయం మీకు కూడా తెలుసు' అని ట్రంప్ పేర్కొన్నారు. నిజానికి అమెరికా రాజ్యాంగం ప్రకారం ఏ వ్యక్తీ రెండుసార్లకు మించి అధ్యక్ష పదవిని అధిష్ఠించడానికి వీల్లేదు. ట్రంప్ మూడోసారి అధ్యక్షుడు కావాలంటే 22వ రాజ్యాంగ సవరణను మార్చాల్సి ఉంటుంది. దానికి అమెరికా కాంగ్రెస్‌తోపాటు రాష్ట్రాల ఆమోదం పొందాల్సి ఉంటుంది. అది చాలా కష్టమైన పని. అమెరికా చరిత్రలో ఫ్రాంక్లిన్ రూజ్ వెల్ట్ ఒక్కరే

# సంపాదకీయం

మంగళవారం 01-04-2025

## పూర్వవైభవానికై అమెరికా ఆరాటం!

ప్రపంచ చరిత్ర కనీసంగానైనా తెలియకపోతే ప్రపంచంలో వేగంగా మారుతున్న నేటి పరిస్థితులు గందరగోళంగానే దర్శనమిస్తాయి. 1945లో రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత ఆ యుద్ధంలో గెలిచినప్పటికీ బ్రిటన్ ఆర్థికంగా చితికిపోయింది. రాజకీయంగా ఉన్న అగ్రరాజ్య ఆధిపత్య స్థానాన్ని కూడా కోల్పోయింది. అప్పటివరకు వేగంగా అభివృద్ధి చెందుతూ వచ్చిన అమెరికా, బ్రిటన్ స్థానాన్ని తీసుకున్నది. రెండు ప్రపంచ యుద్ధాలతో ప్రపంచాన్ని విధ్వంసం చేసిన దేశాలన్నీ అమెరికా నాయకత్వంలో ఒకే కూటమిగా ఏర్పడినాయి. సోషలిస్టు దేశాలకు నాయకత్వం వహిస్తున్న సోవియట్ యూనియన్‌ను బూచిగా చూపించి 1949లో అమెరికా తన కూటమిలోని దేశాలను నాటో సైనిక కూటమిగా నిర్మాణం చేసింది. మరోవైపు మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచంలో ఏర్పడిన ఒకే ఒక్క సోషలిస్టు దేశమైన సోవియట్ యూనియన్ రెండవ ప్రపంచ యుద్ధం తరువాత మరో అగ్రరాజ్యంగా అవతరించింది. అమెరికాకు బలమైన ప్రత్యర్థిగా ఎదురు నిలిచింది. 1953లో స్టాలిన్ మరణం తరువాత, నాటోకు జవాబుగా 1955 మే నెల 14న వార్సా ఒప్పందం ద్వారా సైనిక కూటమిని సోవియట్ యూనియన్ ఏర్పాటు చేసింది. 20వ శతాబ్దం మధ్య నుండి ప్రపంచంపై ఆధిపత్యం కొరకు ఈ రెండు కూటముల మధ్య కోల్డ్‌వార్ పేరు మీద ప్రాంతీయ యుద్ధాలు సాగినాయి. సోషలిస్టు కూటమిని ఓడించడానికి, అణచి ఉంచడానికి అమెరికా ప్రపంచవ్యాప్తంగా మిత్ర దేశాలకు ఎన్నో రాయితీలు, కాంట్రాక్టులు ఇచ్చింది. ఎన్నో కార్యక్రమాలకు నిధులు సమకూర్చింది. సైనిక శిబిరాలను ఏర్పాటు చేసింది. ఇలా ఎంతో ఖర్చు చేసి, ప్రపంచ ఆధిపత్యం ద్వారా అంతకంటే ఎక్కువే లబ్ధి పొందింది. కోల్డ్‌వార్ పేరుతో జరిగిన ప్రాంతీయ యుద్ధాలు 1990 దశకం నాటికి ప్రపంచం పరిస్థితిని మార్చివేశాయి. వార్సా సైనిక కూటమికి నాయకత్వం వహిస్తున్న సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమై 15 దేశాలుగా విడిపోయింది. వార్సా కూటమికి చెందిన మిగతా దేశాలలోని సోకాల్డ్ సోషలిస్టు ప్రభుత్వాలు కూడా కూలిపోయాయి. చివరికి 1991లో వార్సా సైనిక కూటమి కూడా రద్దు అయింది. ఈ కాలంలోనే నాటో రద్దు గురించి కూడా చర్చ వచ్చింది. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమై, వార్సా కూటమి రద్దు అయిన తరువాత కూడా నాటో సైనిక కూటమి అవసరం ఏమిటి అనే వాదనలు ముందుకు వచ్చాయి. కానీ అమెరికా, దాని నాటో మిత్రదేశాలు పిట్టకథలు చెబుతూ నాటోను రద్దు చేయకుండా కొనసాగించాయి. అంతే కాదు నాటోను రష్యా సరిహద్దుల వరకు విస్తరించాయి. ఇది నాటో, రష్యన్ ఫెడరేషన్‌లు కలిసి ఏర్పాటు చేసుకున్న, నాటో-రష్యన్ కౌన్సిల్ అవగాహనకు విరుద్ధం. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైన 30 సంవత్సరాల తరువాత నేడు ప్రపంచం చాలా మారింది. గ్లోబలైజేషన్ పేరుతో సాగిన వ్యాపార యుద్ధాల వలన ఓడలు బండ్లు, బండ్లు ఓడలు అయ్యాయి. 1990లో సోవియట్ యూనియన్ సూపర్ పవర్ స్థానాన్ని కోల్పోతే అమెరికా 2025 నాటికి సూపర్ పవర్ స్థానాన్ని కోల్పోయే పరిస్థితికి చేరుకుంది. అందుకే ట్రంప్ పదేపదే తిరిగి అమెరికాను గొప్ప దేశంగా చేయాలని అంటున్నాడు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అమెరికా వెన్నుదన్నుతో కోలుకున్న పశ్చిమ యూరప్, జపాన్ లాంటి దేశాలు అమెరికా నీడలో ఉంటూనే అమెరికా లాభాలు ఆదాయాలకు గండి కొట్టడం మొదలుపెట్టాయి. 1990లలో దెబ్బతిన్న రష్యా కూడా 2000 నుండి క్రమంగా కోలుకొని అమెరికాకు పోటీ ఇవ్వడం మొదలు పెట్టింది. చైనా 1980 తరువాత అమెరికాతో మైత్రిని నెరపుతూనే చాపకింద నీరులా ప్రపంచ మార్కెట్‌ను కబ్జా చేసింది. అమెరికాకు పోటీగా దాని మార్కెట్లను, ప్రాబల్య ప్రాంతాలను తన ఆధీనంలోకి తీసుకున్నది. చైనా బ్రిక్స్‌ను ఏర్పాటు చేసి అంతర్జాతీయ కరెన్సీగా ఉన్న డాలర్‌కే ఎసరు పెట్టింది. మూడు సంవత్సరాల నుండి సాగుతున్న ఉక్రెయిన్ యుద్ధంలో నాటో విజయం అసంభవంగా మారింది. ఈ పరిణామాలన్నీ అమెరికాను ఆర్థికంగానూ రాజకీయంగానూ దెబ్బతీశాయి. ప్రపంచ ఆధిపత్యం కోసం అమెరికా చేసిన యుద్ధాల వలన కూడా అమెరికా ఆర్థిక, రాజకీయ సమస్యలను ఎదుర్కొన్నది. అధిపత్యం కోసం అమెరికా చేస్తున్న ఖర్చులకు తగినంత ఆదాయం వెనక్కు రాకపోవడమే కాదు, ఆ ఖర్చులే భారంగా పరిణమించాయి. ఈ నేపథ్యంలోనే అమెరికా కొత్త ఎత్తుగడలు పాత ప్రపంచాన్ని గందరగోళపరుస్తున్నాయి. యునైటెడ్ నేషన్స్ కార్యక్రమాలలో తన ఖర్చులను తగ్గించుకుంటున్నది. దేశంలో ఉద్యోగులను తగ్గించుకుంటున్నది. వలసదారులను రానివ్వడంలేదు. విదేశీ దిగుమతులపైన పన్నులు పెంచుతోంది. స్వేచ్ఛా మార్కెట్ ఛాంపియన్ అయిన అమెరికా రక్షణ సుంకాల వకాల్తాదారు అయ్యింది. చివరికి నాటో నుంచి కూడా బయటకు వెళ్తానని చెపుతున్నది. ప్రపంచంపైన చైనా ఆధిపత్యం పెరుగుతుండడం ఇప్పుడు అన్నింటికంటే అమెరికాకు ప్రధాన సమస్య. ఉక్రెయిన్ యుద్ధం, రష్యా, ఇరాన్‌లు అమెరికాకు ప్రాధాన్యం లేని సమస్యలుగా మారిపోయాయి. పశ్చిమ యూరప్ దేశాలో ఇంకా వేరే దేశాలో అమెరికాకు మిత్రదేశాలు కాదు. చైనాతో పోరాడగలిగే, దానిని బలహీనపరచడానికి ఉపయోగపడే దేశాలే అమెరికాకు మిత్రదేశాలు. అందుకే అమెరికా రష్యాకు అనుకూలంగా వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నది. అమెరికా కోరుకున్నట్లుగా రష్యా నడుస్తుందా, కష్టకాలంలో తనకు మద్దతుగా నిలబడిన చైనాను రష్యా మరిచిపోగలదా? అసలు సంక్షోభంలో ఉన్న అమెరికాపైన ఆధారపడాలని రష్యా అనుకుంటుందా? కొత్త మిత్రులు ఏమోగానీ ఉన్న మిత్రులను కూడా అమెరికా కోల్పోయే ప్రమాదం లేకపోలేదు.

# అమాత్య యోగం ఎవరికో?

మంచిర్యాల, మార్చి 31 : రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణకు సన్నాహాలు జరుగుతుండడంతో పదవి ఎవరిని వరిస్తోందన్న ఉత్కంఠ నెలకొంది. కొద్దినెలలుగా రేపుమాపంటూ ఊరిస్తున్న మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారు అయినట్టు సమాచారం. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మంత్రివర్గ విస్తరణ ఉంటుందంటూ జోరుగా ప్రచారం సాగుతోంది. మూడురోజులుగా ఢిల్లీలో మంత్రివర్గ కూర్పుపై జరిగిన కాంగ్రెస్ అగ్రనేతల భేటిలో ఎట్టకేలకు ముహూర్తం ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. మంత్రి వర్గ విస్తరణ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆరుగురికి చోటు లభిస్తుందన్న ప్రచారం జరుగుతోంది. అందులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఒకరికి మంత్రి పదవి తథ్యం అనే ప్రచారం కూడా ఉంది. ఈ విషయమై కాంగ్రెస్ హైకమాండ్ సూచన ప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మంచిర్యాల జిల్లా నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నుంచి గెలుపొందినప్పటికీ సామాజిక సమీకరణలతో పార్టీలో సీనియర్లకు ప్రాధాన్యం ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. మంత్రి పదవి రేసులో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల




ప్రేంసాగర్‌రావు, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేకానంద, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌లు ఉన్నారు. వీరంతా పదవి కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఏడాదికాలంగా ముగ్గురు ఎమ్మెల్యేలు ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దల మద్దతు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మంత్రి పదవిపై ఎమ్మెల్యేలు ఆశలు పెట్టుకున్నారు. మంచిర్యాల జిల్లా నుంచి ప్రేంసాగర్‌రావు, వివేక్, వినోద్‌లు అమాత్య పదవి కోసం పోటీ పడుతున్నారు. వీరిలో ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు దాదాపు 14 సంవత్సరాలుగా పార్టీని నడిపిస్తూ, ఉమ్మడి జిల్లాలోనే కాంగ్రెస్‌కు జీవం పోసిన నేతగా గుర్తింపు పొందారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అట్టడుగుస్థాయికి చేరినప్పటికీ ఉమ్మడి జిల్లాలో పార్టీ సజీవంగా ఉందంటే అది ప్రేంసాగర్‌రావు కృషి వల్లనే అనే భావన ప్రతీ ఒక్కరిలోనూ ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో 60వేల పై చిలుకు భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు అత్యంత సన్నిహితుడుగా పేరున్న ప్రేంసాగర్‌రావుకు మంత్రివర్గ విస్తరణలో తప్పనిసరిగా బెర్త్ లభిస్తుందనే ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో ప్రస్తుతానికి నలుగురికి మంత్రి పదవులు ఇవ్వాల్సి వస్తే రెండు రెడ్డి సామాజిక వర్గానికి, ఒకటి వెనుకబడ్డ కులస్తులకు, మరొకటి ఎస్సీ సామాజిక వర్గానికి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించినట్లు తెలిసింది. ఇదే జరిగితే ఎస్సీ సామాజిక వర్గంలో మాల కులస్తుడైన గడ్డం వివేక్‌కు మంత్రి విస్తరణలో అవకాశం లభిస్తుందనే ప్రచారం జరుగుతోంది. గడ్డం వివేక్ 2023లో చెన్నూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. వివేక్ సోదరుడైన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సైతం మంత్రివర్గ విస్తరణపై ఆశలు పెట్టుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి ఆయన ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దలతో భేటి అయిన సందర్భాలు ఉన్నాయి. ఎస్సీ కోట కింద అవకాశం ఇస్తే తనను పరిగణలోకి తీసుకోవాలని వినోద్ పట్టుబడుతున్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో మంత్రి పదవిని అలంకరించిన వినోద్ కూడా ప్రస్తుతం మంత్రి పదవి రేసులో ఉన్నారు. అలాగే ఖానాపూర్ నుంచి ఎమ్మెల్యేగా గెలచిన వెడ్మ బొజ్జు కూడా గిరిజన కోటాలో తనకు పదవి వరిస్తుందనే ఆశతో ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన నేపథ్యంలో మంత్రివర్గ విస్తరణకు మార్గం సుగమమం అయిందనే ప్రచారం మేరకు జిల్లాలో ఎక్కడ విన్నా మంత్రి పదవిపైనే చర్చ జరుగుతుండడం గమనార్హం.

## ట్రిపుల్‌ఆర్ నిర్మాణం మరింత ఆలస్యం

హైదరాబాద్, మార్చి 31 : ప్రాంతీయ రింగురోడ్డు (ట్రిపుల్‌ఆర్) ఉత్తర భాగం నిర్మాణం మరింత ఆలస్యమయ్యే అవకాశం కనిపిస్తున్నది. రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుండటం, భూసేకరణ ప్రక్రియ ఇంకా పూర్తకాకపోవడంతో కేంద్ర ప్రభుత్వం ఆచితూచి అడుగులు వేస్తోంది. అందువల్లే ఏజెన్సీలను ఖరారు చేయడంలో జాప్యం జరుగుతోంది. ముఖ్యమంత్రితోపాటు రోడ్లు, భవనాల శాఖ మంత్రి ఇప్పటికే పలుమార్లు జాతీయ రహదారుల శాఖ మంత్రిని కలిసి విజ్ఞప్తి చేసినా ఎలాంటి పురోగతి లేకపోవడమే ఇందుకు నిదర్శనం. ట్రిపుల్‌ఆర్‌ను రెండు దశల్లో అభివృద్ధి చేయాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందులో తొలుత ఉత్తర భాగాన్ని నిర్మించేందుకు టెండర్ల ప్రక్రియ చేపట్టినప్పటికీ దాఖలైన బిడ్లను మాత్రం తెరవడంలేదు. జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖతోపాటు పీపీపీ అప్రైజల్ కమిటీ నుంచి గ్రీన్ సిగ్నల్ రాకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తున్నది. దీంతో బిడ్లు తెరిచే గడువును ఇప్పటికే నాలుగుసార్లు వాయిదా వేశారు. భూసేకరణపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడం, పలుచోట్ల కోర్టు స్టే ఉత్తర్వు లు ఉండటంతో టెండర్ల విషయంలో తొందరపడరాదని కేంద్రం నిర్ణయించినట్టు అధికారవర్గాలు చెప్తున్నాయి. బిడ్లు తెరిస్తే ఎంపికైన ఏజెన్సీకి పనులు కేటాయించాల్సి వస్తుందని, ఆ తర్వాత ఏ కారణంచేతనైనా అవి ముందుకు సాగకపోతే ఏజెన్సీలు పనులను నిలిపివేసి న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతోపాటు భారీగా నష్ట పరిహారాన్ని డిమాండ్ చేస్తాయని, అందుకే అసలు బిడ్లే తెరవకుండా ఉంటే ఏ తలనొప్పి ఉండదని, భూసేకరణ పూర్తయ్యాకే పనులు చేపడదామని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు భావిస్తున్నారు. దీనికి హైదరాబాద్-విజయవాడ రహదారిని ఉదాహరణగా చూపుతున్నారు. ఈ రహదారిని 8లేన్లుగా విస్తరించాలని ఒప్పందంలో ఉన్నప్పటికీ పనులు చేపట్టిన ఏజెన్సీ రాష్ట్ర విభజన వల్ల తనకు టోల్ వసూలు కావడంలేదనే కారణంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. పనులు నిర్వహించకపోవడంతో దాదాపు పదేళ్లపాటు ఈ రహదారి విస్తరణకు నోచుకోలేదు. తొందరపడి ట్రిపుల్ ఆర్ విషయంలో కూడా ఏజెన్సీని ఎంపికచేస్తే ఇలాగే జరుగుతుందని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు భావిస్తున్నట్టు సమాచారం. ట్రిపుల్‌ఆర్ నిర్మాణం కోసం భూములిచ్చే రైతులకు నష్టపరిహారాన్ని చాలా తక్కువగా నిర్ణయించడంతో భూసేకరణ ముందుకు సాగడం లేదు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో మార్కెట్ విలువ ప్రకారం ఎకరం రూ.2 లక్షలు, బహిరంగ మార్కెట్ ధర ప్రకారం రూ.50 లక్షలకుపైగా పలుకుతున్నది.

# సుంకాల పోరులో ఇదీ మన కర్తవ్యం



ప్రపంచ దేశాలు ఆధునిక పైడ్ పైపర్ (సుప్రసిద్ధ జర్మన్ జానపద గాథలో వేణువు ఊది పిల్లలను వెంటబెట్టుకుని వెళ్లిన వ్యక్తి)ను అనుసరిస్తాయా లేదా అనేది ఏప్రిల్ 2, 2025న, ఆ తరువాత రోజుల్లో మనకు తెలుస్తుంది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రారంభించనున్న సుంకాల సమరం గురించి నేను ప్రస్తావిస్తున్నాను. లక్ష్యంగా పెట్టుకున్న ఇతర దేశాల నుంచి దిగుమతి అయిన సరుకులపై అమెరికా, శిక్షాత్మక సుంకాలు విధిస్తే, ఆ చర్య ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటీవో) నిబంధనలను, బహు పక్షీయ వ్యాపార ఒడంబడికలను, అంతర్జాతీయ చట్టాలు, ఒప్పందాలను ఉల్లంఘించడమే అవుతుంది. అయితే అమెరికా 47వ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చట్టాలను అమెరికావి అయినా, ఇతర దేశాలవి అయినా కించిత్ కూడా లెక్క చేసే వ్యక్తి కాదు. అసలు ఆయనకు ఆయనే ఒక చట్టం కదా. తన మాటను అందరూ ఒక శిలా శాసనంగా పాటించాలని ఆయన ఆశిస్తారు. శిక్షాత్మక సుంకాల విధింపునకు ట్రంప్ కొన్ని 'టార్గెట్' దేశాలను గుర్తించారు. ఆ దేశాల నుంచి ఎంపిక చేసుకున్న దిగుమతి సరుకులపై పెద్ద ఎత్తున సుంకాలు విధించేందుకు ఆయన సంకల్పించారు. ఇందుకు ట్రంప్ గుర్తించిన దేశాల జాబితాలో భారత్ కూడా ఉన్నది. దేశీయ మార్కెట్‌లోకి ప్రవేశించి, దేశి సరుకులతో పోటీ విదేశీ వస్తువులకు అవరోధాలు కల్పించేందుకు ఉద్దేశించినవే సుంకాలు. ఈ లక్ష్య పరిపూర్తికి సుంకాల (అంటే కస్టమ్స్ సుంకాలు)తో పాటు మరికొన్ని ఇతర పన్నులు (యాన్టి-డంపింగ్ డ్యూటీ అందుకొక ఉదాహరణ) కూడా విధించడం పరిపాటి. ప్రత్యేక పరిస్థితులలో వీటిని విధించడం ప్రతి దేశంలోను జరుగుతుంది. అయితే ఈ సుంకాలు లేదా పన్నులను సవాల్ చేయడమనేది సంబంధిత దేశీయ న్యాయస్థానాలలో మాత్రమే జరగాలి. కాగా అన్ని దేశాలలోను న్యాయస్థానాలు విదేశీ ఎగుమతిదారుల కంటే దేశీయ పరిశ్రమల ప్రయోజనాలను కాపాడేందుకు అధిక ప్రాధాన్యమిస్తాయని మరి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వీటితో పాటు సరుకుల నాణ్యతా ప్రమాణాల పరిరక్షణ, ప్యాకేజింగ్ ప్రమాణాలు, పర్యావరణ సంబంధిత మార్గదర్శకాలు పేరిట సుంకాలేతర అవరోధాలూ అమల్లో ఉంటాయి. ఈ స్వీయ లేదా స్వార్థ ప్రయోజనాన్నే సంరక్షణవాదంగా పరిగణిస్తారు. 'స్వయం సమృద్ధి' లేదా 'స్వావలంబన'కు దోహదం చేసే మార్గాలలో ఒకటి సంరక్షణవాదం. ఈ సంరక్షణవాదాన్ని దేశ భక్తిగా తికమక పడకూడదు. 'స్వయం సమృద్ధి' వాదాన్ని ఆధునిక అర్థశాస్త్రం. అనుభావిక రుజువులు తిరస్కరించాయి. స్వయం సమృద్ధి అనేది ఒక మిథ్య. ఏ దేశమూ తన ప్రజలు ఆకాంక్షిస్తున్న, వినియోగిస్తున్న సరుకులు, సేవలు అన్నిటినీ ఉత్పత్తి చేయలేదు దేశీయ పరిశ్రమల సంరక్షణకు ప్రాధాన్యమిచ్చే దేశం అల్ప ఆర్థికాభివృద్ధిని మాత్రమే సాధిస్తుంది. పెట్టుబడులను స్వల్పస్థాయిలో మాత్రమే సమకూర్చుకోగలుగుతుంది. నాసిరకం సరుకులను మాత్రమే ఉత్పత్తి చేయగలుగుతుంది. తమ అభిరుచులకు అనుగుణంగా సరుకులను ఎంపిక చేసుకునేందుకు ప్రజలకు అవకాశముండదు. ఉత్పత్తిదారుల నుంచి వినియోగదారులకు అందే సేవలు నాణ్యమైనవిగా ఉండవు. సంరక్షణవాద విధానాలు కాక, స్వేచ్ఛా విపణి విధానాలే ఆర్థికాభివృద్ధికి ప్రధాన చోదనశక్తులని గత యాభై సంవత్సరాల చరిత్ర నిర్ణయాత్మకంగా నిరూపించింది. ప్రపంచ సంపన్న దేశాలన్నీ పోటీదాయక ఆర్థిక విధానాలను, స్వేచ్ఛా వాణిజ్య పద్ధతులనూ అనుసరించినవే. భారత్ నాలుగు దశాబ్దాల పాటు సంరక్షణ విధానాలను అనుసరించింది. దిగుమతులపై ఆంక్షలు విధించింది. ఫలితంగా మన ఎగుమతులు పరిమితమయ్యాయి. అంతకంతకూ కుదించుకు పోయాయి. వాణిజ్య మంత్రిత్వ శాఖలో ఒక ప్రత్యేక విభాగం ఉన్నది. చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఇంపోర్ట్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్' అన్న ఉన్నతాధికారి ఆధ్వర్యంలో పలువురు అధికారులు, ఉద్యోగులు ఆ విభాగంలో ఉన్నారు. అయితే ఒక ప్రశ్నను ఎవరూ లేవనెత్తలేదు: 'దిగుమతులపై నియంత్రణకు ఒక ప్రధానాధికారి ఉండడం అర్థం చేసుకోదగిన విషయమే. అయితే ఎగుమతుల నియంత్రణకు ప్రధానాధికారి ఎందుకు?'. విదేశీమారక ద్రవ్యం ఎంతగానో అవసరమున్న దేశంలో ఎగుమతులపై నియంత్రణకు ప్రత్యేకంగా ఒక ఉన్నతాధికారి ఎందుకు? ఈ ప్రశ్నను ఎవరూ అర్థం చేసుకోలేదు. 1991లో ఆర్థికమంత్రిగా డాక్టర్ మన్మోహన్‌సింగ్ నియమితులయ్యారు. ఆయన ఆర్థిక విధానాలు సంరక్షణవాదాన్ని త్యజించేందుకు దారితీశాయి. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానమయింది. 1991%-%92లో ప్రకటించిన కొత్త విదేశీ వాణిజ్య విధానం కాలం చెల్లిన వాణిజ్య నిబంధనలకు స్వస్తి చెప్పింది. భారత్ స్వేచ్ఛా వాణిజ్య విధానాలను పూర్తిగా అనుసరించడం ప్రారంభించింది. సంరక్షణ విధానాలు గతించిన చరిత్రగా మారిపోయాయి. ఆంక్షలను తొలగించారు. నియమ నిబంధనలను సరళీకరించారు. దిగుమతులపై సుంకాలను క్రమేణా తగ్గించారు. భారతీయ పారిశ్రామికవేత్తలకు విదేశీ పారిశ్రామిక వేత్తల నుంచి పోటీ ఎదురయింది. ఈ పోటీలో దేశీయ పారిశ్రామికవేత్తలు అద్భుత విజయాలు సాధించారు. ప్రపంచీకరణ విధానాలతో దీర్ఘకాలిక, స్వల్పకాలిక ప్రయోజనాలు అపరిమితంగా సమకూరాయి. 2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు భారత్ మళ్లీ సంరక్షణవాదాన్ని అనుసరించడం ప్రారంభమయింది. స్వయం సమృద్ధి ఒక విచిత్ర పేరు ఆత్మ నిర్భరతను సంతరించుకున్నది! ప్రపంచం ఎంతో మారిపోయిందన్న సత్యాన్ని గుర్తించడంలో మోదీ ప్రభుత్వం విఫలమయింది. అనేక దేశాలు తమ 'తులనాత్మక అనుకూలత'లను కనుగొన్నాయి. ఆ సానుకూలతలను తమకు ప్రయోజనకరంగా వినియోగించుకున్నాయి. 'సప్లై చైన్స్' (ఉత్పత్తి, సరఫరా ప్రక్రియల పరంపర) అనే కొత్త పద్ధతి అమలులోకి వచ్చింది. మొబైల్ ఫోన్ లాంటి ఒక పరికరం ఉత్పత్తి పూర్తిగా ఒక దేశంలో కాక, అనేక దేశాలలో జరగడం పరిపాటి అయింది. ఈ కొత్తఉత్పత్తి ప్రక్రియ సర్వసాధారణమైపోయింది. 'మేడ్ ఇన్ జర్మనీ', 'మేడ్ ఇన్ జపాన్' అనే ప్రతిష్ఠాత్మకత గతించిన విషయమైపోయింది. అనేక వస్తువులు 'మేడ్ ఇన్ ది వరల్డ్'గా ప్రపంచ వ్యాప్తంగా వినియోగదారులకు అందుబాటులోకి వచ్చాయి. మోదీ ప్రభుత్వ ఆత్మనిర్భర్ సాధించిందేమిటి? త్యజించిన నియమ నిబంధనలు, లైసెన్స్‌ల విధానం, ఆంక్షలు, మరీ ముఖ్యంగా సుంకాలను పునః ప్రారంభించడమే కాదూ? సరే, ట్రంప్ మహాశయుడు రెండోసారి అధికారానికి వచ్చిన కొద్ది రోజులకే సుంకాల సమరానికి నాందిగా మొదటి అస్త్రాన్ని ప్రయోగించాడు. అల్యూమినియం, ఉక్కు దిగుమతులపై సుంకాలు పెంచాడు. అయితే వెనుకడుగు వేసి ఆ సుంకాల వసూలును వాయిదావేసి, అందుకు కొత్త తేదీ నిర్దేశించాడు. మార్చి 26న ఆటోమోబైల్స్, వాటి విడిభాగాల దిగుమతులపై భారీ సుంకాలు విధించాడు. ట్రంప్ నిర్ణయాలు, చర్యలకు భారత్ ప్రతిస్పందన ఇంతవరకు గోప్యంగా, ప్రతి చర్యలు చేపట్టే రీతిలో ఉన్నది. 2025-26 కేంద్ర బడ్జెట్‌లో సుంకాల తగ్గింపును ప్రభుత్వం ప్రకటించింది. ఈ చర్య, ట్రంప్‌ను ఏమీ ప్రభావితం చేయలేదు. ఇండియాకు అనుకూలంగా ఆయన వైఖరిని మారగలదనే సూచనలు కనిపించడం లేదు. వైట్ హౌజ్ సమావేశంలో నరేంద్ర మోదీ మెరమెచ్చు మాటలు మాట్లాడారు. అయితే అవేమీ ట్రంప్‌ను సంతృప్తిపరచ లేదు. ద్రవ్య బిల్లును ఆమోదించిన సమయంలో డిజిటల్ సర్వీస్ ట్యాక్స్ ('గూగుల్ ట్యాక్స్)ను ఉపసంహరించుకున్నారు. అమెరికాకు మరిన్ని రాయితీలు ఇచ్చే విషయమై మోదీ ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. దేశ దేశాల ఆర్థిక వ్యవస్థలను కుదిపివేయనున్న ట్రంప్ సుంకాల సమరాన్ని ఎదుర్కొనేందుకు ఇది సరైన దృక్పథమేనా? సరైనదనే భావన కలిగించే రీతిలో ప్రభుత్వ తీరు లేదు. భారత్-అమెరికా పరస్పర ప్రయోజనాలకు మేలు కలిగే విధంగా సమస్త సుంకాల విషయమై సమగ్రంగా చర్చించాలి. తన స్నేహితుడు ట్రంప్ తత్వం మోదీకి బాగా తెలుసు కనుక సుంకాల విషయంలో తగ్గారు. ట్రంప్ నిర్దేశాలను పాటించేందుకు సుముఖమయ్యారు. అయితే భారత్ ప్రయోజనాలను సంరక్షించడంలో మోదీ సఫలమవుతారా లేదా అన్నది ఇప్పుడే స్పష్టంగా చెప్పలేము. ట్రంప్ ప్రారంభించనున్న సుంకాల యుద్ధంలో తన ప్రయోజనాలను రక్షించుకునేందుకు భారత్‌కు ఇతర దేశాల మద్దతు, సహాయ సహకారాలు ఎంతైనా అవసరం. అలాగే ఆ దేశాలకూ అమెరికాపై వాణిజ్య పోరులో విజయం సాధించాలంటే భారత్ మద్దతు తప్పనిసరి. కెనడా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, దక్షిణ కొరియా ఈ సుంకాల పోరులో భారత్‌తో కలిసివచ్చే దేశాలు. భారత్ అనుసరించాల్సిన వివేకవంతమైన మార్గమేమిటి? ఒక కలెక్టివ్‌గా ఏర్పడేందుకు ఆ దేశాలకు నచ్చజెప్పి అంగీకరించేలా చేసేందుకు భారత్ పూను కోవాలి. ఉమ్మడి ప్రయోజనాలను కాపాడుకునేందుకు సంఘటితమైన ఈ మిత్ర దేశాలతో సమష్టిగా చర్చలు జరిపేలా అమెరికాను ఒత్తిడి చేయాలి. ట్రంప్ ప్రభుత్వంతో చర్చల ద్వారా ప్రపంచ దేశాల సుస్థిర ఆర్థికాభివృద్ధికి దోహదం చేసే ఒక ఒప్పందానికి రావాలి.

# హిందుత్వ భావజాల విస్తరణే ప్రధాన లక్ష్యం




ఆర్ఎస్ఎస్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్. ఇప్పుడు తెలంగాణలో విస్తరించడమే టార్గెట్ గా పెట్టుకుంది. ప్రతి గ్రామంలో శాఖ ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. సంఘ్ ఏర్పడి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. ఇటీవలే బెంగళూరులో జరిగిన అఖిల భారతీయ ప్రతినిధి సభలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా ఏం చేయబోతున్నారు? ఎలా విస్తరణకు ప్లాన్ చేశారన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది. 1925 సెప్టెంబర్ 27న నాగ్ పూర్ లో ఏర్పాటైంది. ఈ సెప్టెంబర్ 27 వస్తే వందేళ్లు. అంటే శతాబ్ది ఉత్సవాలు ఓ రేంజ్ లో ఉండేలా ప్లాన్ ప్రిపేర్ చేసింది. అంతే కాదు.. విస్తరణ కూడా ఎవరూ ఊహించని వేగంతో చేయాలనుకుంటోంది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా ఈ మాస్టర్ ప్లాన్ అమలు చేయబోతోంది. ఇప్పుడు రాబోయే విజయదశమి రోజున చరిత్ర తిరగరాయాలని ఆర్ఎస్ఎస్ అనుకుంటోంది. తమిళనాడు మొదలుకుని కశ్మీర్ దాకా పథసంచలన్, శోభాయాత్రలు, ఘోష్ ఇవన్నీ చేయబోతున్నారు. ఈ ఏడాది దసరా నుంచి 2026 దసరా మధ్యలో శతాబ్ది వేడుకల కోసం సంఘ్ వేసుకున్న ప్లాన్ ఓ రేంజ్‌లో ఉంది. 1925లో సంఘ్ ప్రారంభమైనప్పటి నుంచీ చాలా సమస్యలు, సవాళ్లను ఎదుర్కొంది. దేశవ్యాప్తంగా మొత్తం 51,570 స్థలాల్లో ఖీూా రోజువారీ శాఖలు 83,129 నడిచేదాకా వెళ్లాయి. నాలుగైదేళ్లుగా శాఖలు, పాల్గొంటున్నవారి సంఖ్య దేశవ్యాప్తంగా పెరిగినట్లు సంఘ్ అంటోంది. గతేడాదితో పోల్చితే 10 వేలకు పైగా కొత్త శాఖలు ప్రారంభమయ్యాయన్నారు తెలంగాణ ప్రాంత కార్యదర్శి కాచం రమేశ్. వీటితో పాటు 32,147 వీక్లీ శాఖలు, 12,091 నెలవారీ శాఖలు నడుస్తున్నాయని, మొత్తంగా అన్నీ కలిపి 1,27,367 శాఖాపరమైన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. గ్రామీణ లేదా పట్టణ ప్రాంతాలలో 10 వేల జనాభా ఉన్న ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా పరిగణిస్తారు. ఆ లెక్కన శాఖలకు ప్లాన్ చేస్తున్నారు. వీటితో పాటే స్లమ్స్‌లో సేవాబస్తీల పేరిట సంఘ్ విస్తరణ ప్రయత్నం చేసుకుంటున్నారు. అంటే హిందూ సొసైటీలో ఏ వర్గాన్ని కూడా పక్కన పెట్టకుండా అందరినీ కవర్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. గతేడాది తెలంగాణలో విజయదశమి వేడుకల సందర్భంగా 161 ప్రదేశాలలో జరిగిన రూట్ మార్చ్‌లలో 50 వేల మందికి పైగా స్వయంసేవకులు పాల్గొన్నారు. ఇందులో 28 వేల మందికి పైగా స్వయం సేవక్స్ సంఘ యూనిఫామ్‌లో పాల్గొన్నారని తెలంగాణ ఆర్ఎస్ఎస్ శాఖ అంటోంది. ఈ సెప్టెంబర్ వస్తే ఆర్ఎస్ఎస్ ఏర్పడి వందేళ్లు అవుతుంది.

మరి ఈ వందేళ్లలో సంఘ్ ఏం చేసింది? నేడు దేశంలో 1 కోటి మందికి పైగా స్వయంసేవకులు ఉన్నారని చెబుతున్న సంఘ్ పెద్దలు ఎలాంటి ఫ్యూచర్ టార్గెట్స్ పెట్టుకున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న సామాజిక సమస్యలపై సంఘ్ ప్లాన్స్ ఎలా ఉన్నాయి? తమ అనుబంధ సంస్థలకు పొలిటికల్ ప్లాట్ ఫామ్ గా ఆరెస్సెస్ శాఖలు ఉపయోగపడుతున్నాయారాజకీయ పార్టీలతో పోలిస్తే ఆర్ఎస్ఎస్ ప్రణాళిక భిన్నంగా ఉంటుంది. హిందుత్వ భావజాల విస్తరణే ప్రధాన లక్ష్యం అయినా సామాజిక అంశాలపై స్పందించడం ద్వారా ప్రజల్లోకి వెళ్లడం సంఘ్ స్పెషాలిటీ. ఈ విషయంలో మరింత పదును పెట్టడం ద్వారా తెలంగాణ పల్లెల్లో జెండా ఎగరేయాలనేది ఆర్ఎస్ఎస్ తాజా ఆలోచన. కేవలం సంఘ్ భావజాల వ్యాప్తే కాదు.. ఇంకొన్ని లక్ష్యాలు కూడా ఇప్పటికే వారు పెట్టుకున్నారు. సామాజిక అంశాలైన ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, మొక్కల పెంపకం, జల సంరక్షణ కార్యక్రమాలు చేపట్టడం, కులాల మధ్య అంతరాల వల్ల హిందుత్వ భావజాలానికి ఇబ్బందిగా మారిందన్న ఉద్దేశంతో ఈ విషయంలో కూడా ఫోకస్ పెంచుతున్నారు. అంతే కాదు.. గ్రామ వికాస కార్యక్రమాల పేరుతో మద్యపానం తగ్గించడం, అక్షరాస్యత పెంపు, మహిళలను గౌరవించడం, వారికి ఆపద వస్తే రక్షణగా నిలబడడం, వలసల నివారణ, సేంద్రియ వ్యవసాయం, గోసంపద వృద్ధి, కుటుంబాల్లో మనస్పర్ధలు తగ్గించేలా, వృద్ధులను ఆదరించేలా, పాశ్చాత్య సంస్కృతిపై ఆకర్షణ తగ్గించేలా చేయడం, సోషల్ మీడియా అనర్థాలపైనా కార్యక్రమాల నిర్వహణ ప్రధాన లక్ష్యంగా ఉంది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా 5 అంశాలపై యూత్ కు ట్రైనింగ్ ఇవ్వాలనుకుంటున్నారు. అందులో సామాజిక సామరస్యం, కుటుంబం, పూర్వీకులు కుల దేవత గురించి స్మరించుకోవడం, పర్యావరణ పరిరక్షణ, మాతృభాషలో మాట్లాడటం, భారతీయ సాంప్రదాయ దుస్తులు వేసుకోవడం, సంస్కృతిని కాపాడడం, ప్రజల బాధ్యతల గురించి తెలిపేలా శిక్షణ ఉండబోతోంది. సంఘ్ వందేళ్ల ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ఖీూా ఆలోచనలు, భావాలను సమాజం వద్దకు తీసుకెళ్లేలా వచ్చే నవంబర్–డిసెంబర్–జనవరి నెలల్లో దేశంలో ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి వెళ్లడానికి జన సంపర్క అభియాన్ కార్యక్రమం జరగబోతోంది. ఇందులో హిందూ సంస్థలకు భాగస్వామ్యం కల్పించి హిందుత్వాన్ని, ధర్మాన్ని సమాజంలోకి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తామంటున్నారు సంఘ్ పెద్దలు. గతేడాది సర్ సంఘచాలక్ మోహన్ భగవత్.. సంఘ్ కార్యకలాపాల విస్తరణ, ఏకీకరణ కోసం 2 ఏళ్లు కేటాయించే కార్యకర్తలను ఆహ్వానించారు. ఈ పిలుపుతో 2,453 మంది స్వయంసేవకులు తమ ఇళ్లు వదిలి పూర్తిస్థాయి సంఘ్ కార్యకలాపాల్లో పాల్గొన్నారు. అటు సంఘ్ కార్యకలాపాల్లో చేరే యువకుల సంఖ్య పెరుగుతోంది. ప్రతి ఏడాది, లక్షలాది మంది యూత్, ముఖ్యంగా 14–25 ఏళ్ల మధ్య వయసున్న వారే సంఘ్ లో చేరుతున్నారంటున్నారు. ఆర్ఎస్ఎస్ అంటే సామాజిక సేవలో ముందుంటుందన్న అభిప్రాయం ఉంది. వరదలు వచ్చినా, భూకంపాలు వచ్చినా, కొండ చరియలు విరిగిపడ్డా.. సమస్య ఏదైనా విపత్తుల్లో సహాయాలు చేస్తూ స్వయం సేవకులు కనిపిస్తుంటారు. ఇలాంటి సేవా కార్యక్రమాల పట్ల యువతలో ఆసక్తి పెంచేలా కార్యక్రమాలు నిర్వహించబోతున్నారు. సమాజానికి సేవ అన్నది ఆర్ఎస్ఎస్ కార్యకలాపాల్లో ప్రధాన అంశం. ఇటీవల కుంభమేళలోనూ వచ్చిన వారికి కంటి పరీక్షలు చేయించడం, పర్యవరణ పరిరక్షణ కోసం ఏక్ థైలా ? ఏక్ థాలి ప్రచారం చేసింది సంఘ్. ప్లాస్టిక్ ప్లేట్లు, పాలిథిన్ బ్యాగుల వాడకం తగ్గించడానికి ప్రయత్నించింది. ఇవే కాదు.. సౌత్ నార్త్ విషయాలపైనా సంఘ్ రియాక్ట్ అయింది. ఇది రాజకీయంగా ప్రేరేపితమైన విషయమన్నది. అలాగే మాతృభాష విషయంలోనూ స్పష్టత ఇచ్చింది. మాతృ భాషను విద్యలోనే కాకుండా మన దైనందిన జీవితంలోని అన్ని అంశాలలో ఉపయోగించాలన్నది ఆర్ఎస్ఎస్ మాట. మాతృ భాషపై ఆర్ఎస్ఎస్ ఒక తీర్మానాన్ని కూడా ఆమోదించింది. బహుళ భాషలు నేర్చుకుంటే ఉపయోగమని, కెరీర్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ అని నేర్చుకుంటే తప్పులేదన్నది. సో సంఘ్ మ్యాటర్ ఖుల్లం ఖుల్లాగా ఉంది.

## భారీగా పడిపోయిన టమాటా ధరలు



**తిరుపతి :** టమాటా ధరలు భారీగా పడిపోయాయి. కనీసం పెట్టిన పెట్టుబడైనా రావట్లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం రైతులకు కిలో టమాటాలకు రూ. 2–రూ. 6 మధ్య మాత్రమే ఇస్తున్నారు. దీంతో చాలా మంది రైతులు టమాటాలను కనీసం మార్కెట్లకు కూడా తీసుకుపోకుండా పొలాల వద్దే పారేస్తున్నారు. ఇక రైతులు మార్కెట్‌కు టమాటాలను తీసుకువెళ్తే 25 కిలోల టమాటా బాక్సుకు కేవలం రూ. 50 ? రూ. 150 మధ్యే దక్కుతున్నాయి. మార్కెట్లో 25 కిలోల టమాటా బాక్సుకు కనీసం రూ. 400 ఇస్తేనే ఎంతో కొంత లాభాలు వస్తాయి. చిల్లర వ్యాపారులు మార్కెట్లో కిలో టమాటాను రూ. 10 ? రూ. 20 మధ్య విక్రయిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి చిత్తూరు జిల్లా పలమనేరు మార్కెట్‌లో నిన్న 15 కిలోల బాక్సుకు గరిష్ఠంగా కేవలం రూ. 90 మాత్రమే ఇచ్చారు. ఇక కనిష్ఠంగా రూ. 30 ఇవ్వడంతో రైతులు తమ గిట్టుబాటు కాదని వాపోయారు. చత్తీస్‌గఢ్, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రల్లో ప్రజల అవసరాలకు ఆయా రాష్ట్రాల టమాటాలు సరిపోతున్నాయి. ఆయా రాష్ట్రాల వ్యాపారులు ఏపీకి వచ్చి కొనడం లేదు. ఏపీలో స్థానిక వ్యాపారులకు మాత్రమే టమాటాలను రైతులు అమ్ముకోవాల్సి వస్తుంది. దీంతో ఏపీలో టమాటా ధరలు భారీగా పడిపోయాయి. ఏప్రిల్ నుంచి ధరలు మళ్లీ పెరిగే అవకాశాలు ఉన్నాయని అధికారులు అంటున్నారు.

## నకిలీ బంగారాన్ని తాకట్టు పెట్టిన బురిడీ కొట్టిస్తున్న పొట్టి కళ్యాణ్

**మేడ్చల్ :** మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధి గీత నగర్ రాఘవేంద్ర థియేటర్ ఎదురుగా ఉన్న జైన్ జువెలరీ షాపు యజమా అరవింద్ దగ్గర పొట్టి కళ్యాణ్ నకిలీ బంగారాన్ని తాకట్టు పెట్టి 18లక్షల రూపాయలు తీసుకున్నాడు. షాపు యజమాని ఆ బంగారాన్ని తీసుకొని ఫెడరల్ బ్యాంకు వెళ్లి ఆ బంగారాన్ని అక్కడ తాకట్టు పెట్టగా బ్యాంక్ సిబ్బంది బంగారాన్ని చూసి ఇది నకిలీ బంగారమని తేల్చేసారు. నేను మోసపోయానని షాపు యమజామని మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ వెళ్లి ఆ వ్యక్తిపై ఫిర్యాదు చేసాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఆదే మూర్ఖత్వం ప్రదర్శించిన రేవంత్ రెడ్డి



**సూర్యాపేట :** హుజుర్నగర్ సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మండిపడ్డారు. జగదీష్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ భాషలో ఎలాంటి మార్పు రాలేదు. సీఎం అనే సోయిలేకుండా దిగజారుడు వ్యాఖ్యలు. ఆయన భాష తీరే ఆయనను బొందపెడుతుంది. ఆదే భాష అవే పదాలు.. ముఖ్యమంత్రి స్థాయి వచ్చిన మూర్ఖత్వం మారడం లేదని అన్నారు. పచ్చి అబద్ధాలు.. అవే అర్థం లేని ఆరోపణలు. 15 నెలలు గడిచినా కేసీఆర్ మాట లేకుండా సభ సాగట్లేదు. సోనియా 6 గ్యారంటీలను నమ్మి ప్రజలు మోసపోయారు తప్ప రేవంత్ రెడ్డి మూర్ఖత్వపు మాటలకు కాదు . కాళేశ్వరాన్ని కెసిఆర్ కు అప్పగిస్తే మూడు రోజుల్లో నీళ్లు ఇచ్చి చూపిస్తామని చెప్పిన ఎలాంటి స్పందన లేదు. మళ్లీ రైతులకు కష్టాలు మొదలయ్యాయి. పంట పొలాల వద్ద కన్నీరు పెడుతున్నరు. కడుపుమండిన రైతులు, మహిళలు ప్రభుత్వానికి, రేవంత్ కు శాపనార్థాలు పెడుతుండ్రు. ప్రభుత్వం ఇస్తామన్న రుణమాఫీ లేదు.. రైతుబంధు లేదు.. బీమా లేదు.. ప్రతిదీ మభ్యపెట్టి మోసం చేశారు. బోనస్ ఇవ్వాల్సి వస్తుందని అసలు ధాన్యమే కొనడం లేదు. ఉన్న ధాన్యం ఎంత అంటే ఎక్కడ సమాధానం లేదు.. ప్రతిపక్ష నాయకుల ఫోన్లను అధికారులు ఎత్తడమే లేదు. వాన కాలంలో ఏ పంట ఎంత కొన్నారు.. దొడ్డు రకానికి బోనస్ ఇస్తామని మాటమార్చి సన్నధాన్యానికి బోనస్ అన్నారు. ఎంత ధాన్యం కొన్నారు ఎంత బోనస్ ఇచ్చారు అంటే సమాధానం లేదు. నిన్న హుజూర్నగర్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే మూర్ఖత్వాన్ని అజ్ఞానాన్ని ప్రదర్శించిందు. మళ్ళీ కెసిఆర్ ను తిట్టడం తప్ప వేరే పని లేదు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై విషం కక్కి ప్రజాక్షేత్రంలో బతకడం సాధ్యం కాదు. ఇంకా మూడేళ్లు అధికారంలో ఉంటారని తెలిసికూడా కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రజలు భయపడకుండా ఎండగడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఉరివేస్తా అంటే ప్రజలే నీకు ఉరివేసే రోజులు దగ్గరపడ్డాయి. నీ గురించి ఒక్క రోజు కూడా మాట్లాడలేదు... కేసీఆర్ గురించి మాట్లాడనిదే నీకు పూట గడవదని అన్నారు. పక్క దేశాలు చూడు... ప్రజలు తిరుగబడితే ఎలా కూలిపోయాయో తెలుస్తుంది. పద్ధతి భాష మార్చుకోవాలి.. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి. గత ఏడాది కొన్న సన్న వడ్లు ఎన్ని.. ఇచ్చిన బోనస్ ఎంతో సమాధానం చెప్పాలి. రబీ ధాన్యం కొనుగోలు చేసేందుకు ఇప్పటివరకు ఎలాంటి సమీక్షలు చేయలేదు. అసలు కొనుగోలు చేస్తారా లేదా తెలియదు. నీళ్లు ఇవ్వమంటే రైతుల పొలాలు వేసుకోరు.. నేడు నీళ్ళు ఇస్తామని ఇవ్వకపోవడంతో వేలాది ఎకరాలు నష్టపోయారు. ఒక తడికి ఇస్తే వేలాది ఎకరాలు పెట్టుబడి అయినా వస్తుంది.. చివరి భూముల వరకు నీళ్లు ఇవ్వాలి. ధాన్యం కొనుగోళ్లపై వెంటనే ఒక ప్రకటన చేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మేడిగడ్డ నుంచి 9000 క్యూసెక్కుల నీరును పారించామని అన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ బాగానే ఉందని అధికారులు చెబుతున్నారు.. అయినా నడిపించే సోయి ప్రభుత్వానికి లేదు.. ఎన్డీఎస్పీ ఒక సాకుతో కాళేశ్వరం నీళ్లు రాకుండా అడ్డుకుంటున్నారు. చంద్రబాబు నిబంధనలు తుంగలో తొక్కి నీళ్లు తీసుకుపోతుంటే ఇక్కడి ప్రభుత్వానికి సోయిలేదు. రైతులు మేలుకోవాలి.. కాళేశ్వరం కొనసాగింపుకు మరో ఉద్యమం చేయాలని అన్నారు.

# వ్యభిచార రాకెట్ పై ఈడీ గురి



**లక్నో :** ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాకు చెందిన ఉజ్వల్ కిషోర్, అతని భార్య నీలు శ్రీవాస్తవ.. ఏకంగా వ్యభిచార రాకెట్ నడుపుతూ అడ్డంగా బుక్కయ్యారు. గత ఐదేళ్లుగా గుట్టుచప్పుడు కాకుండా.. తమ నివాసంలోనే ఈ దందాను నిర్వహిస్తున్న ఉజ్వల్ కిషోర్ జంట బాగోతాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్(ఈడీ) అధికారులు బహిర్గతం చేశారు. అసభ్యకర వీడియోలను ప్రసారం చేస్తూ డబ్బులు సంపాదిస్తున్న దంపతులను నోయిడా పోలీసులు అరెస్ట్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీ శివారు నోయిడాలో మార్కెటింగ్, అడ్వర్టైజింగ్ రీసెర్చ్ పేరుతో తప్పుడు వివరాలను సృష్టించి డబ్బులను విదేశీ కంపెనీలకు తరలిస్తున్నారన్న సమాచారంతో ఈడీ అధికారులు.. దంపతుల నివాసంలో దాడులు చేశారు. దాంతో.. సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సైప్రస్ దేశానికి చెందిన టెక్నియస్ లిమిటెడ్ అనే సంస్థతో ఈ జంటకు సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అడల్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ వెబ్‌సైట్‌లను నిర్వహిస్తున్నట్లు తేల్చారు. ఈడీ దాడుల్లో 15.66 కోట్ల రూపాయల అక్రమ విదేశీ నిధులను స్వాధీనం చేసుకున్నారు. ఇక.. ఈ జంట ఇచాటో డాట్ కమ్) పేరుతో ఒక పేజీని సృష్టించి, ఆకర్షణీయమైన జీతాలు ఇస్తామనే ప్రకటనలతో యువతులను అట్రాక్ట్ చేసి మోసం చేస్తున్నట్లు గుర్తించారు. ఢిల్లీ–ఎన్‌సిఆర్ ప్రాంతానికి చెందిన చాలామంది మహిళలు ఇలాంటి యాడ్స్‌తోనే ఆకర్షితులయ్యారని.. వారికి నెలకు లక్ష నుండి 2 లక్షల రూపాయల వరకు ఇస్తామని ఆశ చూపి వ్యభిచార కూపంలోకి దింపారని ఈడీ అధికారులు వెల్లడించారు. దాడి సమయంలో అక్కడే ఉన్న ముగ్గురు మహిళల నుంచి ఈడీ స్టేట్ మెంట్ రికార్డ్ చేసింది. ఈ దందా ద్వారా సంపాదించిన ఆదాయంలో 75 శాతం ఉంచుకుని.. 25 శాతం మాత్రమే మోడల్స్‌కు ఇస్తూ గుట్టుచప్పుడు కాకుండా దందా నడుపుతున్నారని ఈడీ అధికారులు తెలిపారు. ఈ రాకెట్ దందాలో వేలాదిమంది మహిళలు చిక్కుకుని ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఈడీ అధికారులు పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టారు.

# బెట్టింగ్ యాప్ కేసులు సిట్ కు బదిలీ



**హైదరాబాద్ :** బెట్టింగ్ యాప్స్ కేసు దర్యాప్తు చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. మొత్తం 5 గురు పోలీస్ అధికారులతో స్పెషల్ టీం ఏర్పాటు చేసింది. సిట్ చీఫ్ గా సీఐడి డీజీ ఎం రమేష్‌ను నియమించారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సిట్ టీంలో సీనియర్ పోలీస్ అధికారి ఐజీ రమేష్ రెడ్డి, ఎస్పీలు సింధు శర్మ, వెంకట లక్ష్మి, అడిషనల్ ఎస్పీ చంద్రకాంత్, డీఎస్పీ శంకర్ సభ్యులుగా ఉంటారు. 90 రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఆన్లైన్ బెట్టింగ్ కు సంబంధించి కేసులను సిట్ కు బదిలీ చేయనున్నారు. ఆన్లైన్ బెట్టింగును నిరోధించేందుకు తీసుకోవాల్సిన చర్యలను సైతం సిట్ ప్రభుత్వానికి సూచించనుంది. పేమెంట్ లకు సంబంధించిన వ్యవహారాలపై ఖీఃఎ కి సిట్ సూచనలను చేయనుంది. పంజాగుట్ట, సైబరాబాద్, మియాపూర్ పోలీస్ స్టేషన్లలో 25 మంది సెలబ్రిటీలపై కేసులు నమోదయ్యాయి. ఇతర పోలీస్ స్టేషన్లలో బెట్టింగ్ యాప్ ప్రమోషన్లకు సంబంధించి కేసులు నమోదయ్యాయి. ఇదివరకే యాంకర్లు, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లకు నోటీసులు జారీ చేశారు పోలీసులు. యాంకర్లు విష్ణుప్రియ, శ్యామల సహా పలువురు విచారణకు హాజరై బెట్టింగ్ యాప్ వ్యవహారంపై పోలీసుల ప్రశ్నలు ఎదుర్కొన్నారు. తమపై నమోదైన కేసులు కొట్టివేయాలని సెలబ్రిటీలు కోర్టులను ఆశ్రయించగా.. న్యాయస్థానాలు ఆ పిటిషన్లను వాటిని కొట్టివేస్తున్నాయి. సినీ నటులు దగ్గుబాటి రానా, ప్రకాష్‌రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మీతోపాటు 25మంది సెలబ్రిటీలపై బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులు నమోదయ్యాయి. ఫణీంద్ర శర్మ అనే వ్యక్తి ఫిర్యాదుతో బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న కొందరిపై కేసులు నమోదు చేసి పోలీసులు విచారణ చేపట్టారు. టీజీఆర్టీసీ ఎండీ సజ్జనార్ చేసిన ట్వీట్లతో తెలంగాణ పోలీసులు, ప్రభుత్వం, ఏపీ ప్రభుత్వం స్పందించి పలువురు సెలబ్రిటీలపై కేసులు నమోదు చేశాయి. ఎవరి వల్ల మీరు మోసపోయారో, బెట్టింగ్ యాప్ లవైపు మిమ్మల్ని ఎవరు మళ్లించారు, వారి కారణంగా మీరు ఎంత మోసపోయారో పోలీసులకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేయాలని సజ్జనార్, పోలీసులు బాధితులకు సూచించారు. ఏపీ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి బెట్టింగ్ వ్యవహారంపై ప్రత్యేక చట్టం తీసుకురానుందని సీఎం చంద్రబాబు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఈజీ మనీ వ్యవహారాలను తేలికగా తీసుకోవడం లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి, నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. సులువుగా ఏదీ రాదని, కష్టపడి పనిచేయాలని సూచించారు. నటీనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేయడం ద్వారా అమాయకుల జీవితాలు నాశనం అవుతాయన్నారు. కనుక తెలంగాణ ప్రభుత్వం, పోలీసులు ఈ వ్యహారాన్ని అంత తేలికగా తీసుకోవడం లేదన్నారు.

# ధ్యానంలోనే సజీవ సమాధి అయ్యేందుకు ఉగాది నాడు వ్యక్తి ప్రయత్నం



**ఒంగోలు :** గత వారం రోజులుగా ధ్యానం చేస్తున్న ఒక వ్యక్తి సజీవ సమాధికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. తర్వాత మళ్లీ వెళ్లి గొయ్యి లోపల కూర్చున్న వ్యక్తి కుటుంబ సభ్యులు చెప్పడంతో బయటకు వచ్చాడు. ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం విఠలాపురంలో ఈ విచిత్ర ఘటన జరిగింది. చుట్టుపక్కల గ్రామాల్లో వ్యక్తి సజీవ సమాధి రత్నంపై చర్చ జరుగుతుంది. విఠలాపురం గ్రామ మాజీ సర్పంచ్ కైపు అంజిరెడ్డి కుమారుడు కైపకోటిరెడ్డి దశాబ్దం కిందట ఊరి చివరన ఆలయం కట్టించాడు. తమ పొలంలోనే భూదేవి ఆలయాన్ని కోటిరెడ్డి వ్యక్తిగత ఖర్చులతో సొంతంగా నిర్మించాడు. ఆలయం ముందు గొయ్యి తీసి వారం రోజులుగా అందులో కూర్చొని ధ్యానం చేస్తున్నాడు. ఉగాది పండుగ రోజు సంజీవ సమాధి కావాలని కోటిరెడ్డి ప్లాన్ చేసుకున్నాడు. ఆదివారం ఉదయం ఐదు గంటలకు తన కుమారుడితో కలిసి ఆలయానికి చేరుకొని కోటిరెడ్డి ప్రత్యేక పూజలు చేశాడు. పూజల అనంతరం పెద్ద గొయ్యిలోకి దిగి ధ్యానంలో నిమగ్నమయ్యాడు. తండ్రి కోటిరెడ్డి చెప్పినట్లుగా కుమారుడు గోబీ మీద ఉంచిన పెద్ద రేకు మీద మట్టి పోసి పొడిచాడు.. గ్రామస్తుల నుంచి విషయం తెలుసుకున్న కోటిరెడ్డి తండ్రి అక్కడికి చేరుకొని తొలగించి బయటికి రావాలని కోరాడు. తాను ధ్యానంలో ఉన్నానని ఎవరు తనకు ఆటకం కలిగించవద్దని కాయపు కోటిరెడ్డి బదులిచ్చాడు. గ్రామస్తుల నుంచి సమాచారం అందుకున్న తాళ్లూరు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. విఠలాపురం గ్రామస్తుల సహాయంతో పోలీసులు కోటిరెడ్డి నుంచి బయటకు తీశారు. అతడి సజీవ సమాధి ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. అంతా బానే ఉందనుకుంటే కోటిరెడ్డి మరోసారి గొయ్యిలోకి దిగి తిరిగి ధ్యానం మొదలు పెట్టాడు. కోటిరెడ్డి తండ్రి కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు మధ్యాహ్నం మరోసారి ఆలయం వద్దకు వచ్చారు. ఈ పిచ్చి ప్రయత్నాలు మానుకోవాలని తమ మాట విని బయటికి రావాలని రిక్వెస్ట్ చేశారు. పరుగు దగ్గరే ఉండి పదేపదే అడగడంతో దగ్గరకు కోటిరెడ్డి ఉదయం నుంచి బయటికి వచ్చి కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి వెళ్ళిపోయాడు. దాంతో గ్రామంలో ఉగాది పండుగ నాడు హై డ్రామా ముగిసింది

# ప్రవీణ్ మృతిపై అనుమానాల



**కాకినాడ, మార్చి :** పాస్టర్ ప్రవీణ్ పగడాల ఎలా చనిపోయారనే ఉత్కంఠ నడుస్తోంది. ప్రమాదమా? చంపేశారా? అనుకోకుండా జరిగిందా? పక్కా ప్లాన్డ్‌గా లేపేశారా? ఇది వాళ్ల పనేనా? ఇలా రకరకాల చర్చలు. ప్రవీణ్ ఒంటిపై గాయాలు ఎలా అయ్యాయి? దాడి చేసి కొట్టారా? కిందపడి గాయపడ్డాడా? బైక్ హెడ్‌లైట్ ఏమైంది? పక్కనుంచి వేగంగా వెళ్లిన ఆ రెడ్ కార్ ఎవరిది? ఇలా మీడియాలో గంటల తరబడి డిబేట్లు. వీ వాంట్ జస్టిస్ అంటూ క్రైస్తవ సంఘాల ఆందోళన. వేలాదిగా ఉన్న ప్రవీణ్ అనుచరుల్లో ఆగ్రహావేశాలు. సంయమనం పాటించాలని అన్నివర్గాల సూచనలు. ఇలాంటి ఉద్రిక్త వాతావరణంలో.. ప్రవీణ్ పగడాల మృతిపై ఏలూరు ఐజీ అశోక్ కుమార్ పెట్టిన ప్రెస్‌మీట్‌తో ఫుల్ క్లారిటీ వస్తుందని అంతా ఆతృతగా చూశారు. మీడియా సమావేశం అయితే పెట్టారు కానీ.. అందులో ఇచ్చిన స్పష్టత ఏమీ లేదు. ప్రవీణ్ ఎలా చనిపోయారో పోలీసులు చెప్పలేక పోయారు. పాస్టర్ మరణానికి కారణం ఏంటో పసిగట్టలేక పోయారు. పైగా విజయవాడలో ఆ 4 గంటలు ఏం చేశాడు? ఆయన ఒంటిపై గాయాలు ఎలా అయ్యాయి? బుల్లెట్ బండి ఎలా పడింది? అంటూ మరిన్ని డౌట్స్ క్రియేట్ చేసేలా చేసింది. ప్రవీణ్ డెత్ మిస్టరీ ఇప్పటికీ అలానే కంటిన్యూ అవుతోంది. డౌట్ నెంబర్ 1 : విజయవాడలో ప్రవీణ్ ఏం చేశారు? మార్చి 24, ఉదయం 11 గంటలు. హైదరాబాద్ నుంచి రాజమండ్రి బయలు దేరాడు ప్రవీణ్. మధ్యాహ్నం 1 గంటలకు చౌటుప్పల్ టోల్‌గేట్ దాటాడు. విజయవాడకు సాయంత్రం నాలుగున్నరకు చేరుకున్నాడు. సుమారు నైట్ తొమ్మిది వరకు ఆయన బెజవాడలోనే ఉన్నట్టు అనుమానం. మరి, ఆ 4 గంటలు ఆయన ఏం చేశారనేది పోలీసులకు సైతం అంతుచిక్కడం లేదు. విజయవాడలో ఎక్కడున్నారు? ఎవర్ని కలిశారు? ఏం చేశారు? అనేది సమాధానం లేని ప్రశ్న. డౌట్ నెంబర్ 2 : ప్రవీణ్ బైక్ హెడ్‌లైట్ డ్యామేజ్‌కి రీజనేంటి? ప్రవీణ్ బుల్లెట్ బండి లైట్ డ్యామేజ్‌పై మొదటినుంచీ అనుమానాలు ఉన్నాయి. 5 రోజుల విచారణ తర్వాత కూడా పోలీసుల సరైన కారణం చెప్పలేకపోయారు. సీసీకెమెరాల్లో ఆయన నడుపుతున్న బైక్‌కు హెడ్‌లైట్ వెలగలేదు. ఘటనకు ముందే లైట్ డ్యామేజ్ అయింది. స్పాట్‌లో పడి ఉన్న బండిని చూస్తే ఆ విషయం తెలిసిపోతోంది. మరి, ఆ లైట్ ఎక్కడ డ్యామేజ్ అయింది? ఎలా డ్యామేజ్ అయింది? స్పాట్‌కు ముందు మరో అవాంఛనీయ ఘటన ఏదైనా జరిగిందా? ఇలాంటి ప్రశ్నలకు పోలీసుల నుంచి జవాబు రాలేదు. డౌట్ నెంబర్ 3 : ఆ రెడ్ కలర్ కారు సంగతేంటి? సీసీకెమెరాలో కనిపించిన ఆ 4 వాహనదారులను విచారించామని.. వారికి ప్రవీణ్ ఘటనకు ఎలాంటి సంబంధంలేదని పోలీసులు తేల్చి చెప్పారు. అయితే, ప్రవీణ్ ఘటనతో సంబంధం లేకపోతే.. వాళ్లు అలా నిర్లక్ష్యంగా ఎందుకు వెళ్లిపోయారనే అనుమానం వ్యక్తం అవుతోంది. ప్రవీణ్ డెడ్‌బాడీపై బైక్ ఎలా పడిందని ప్రశ్నిస్తున్నారు. కారు ఢీ కొడితేనే బుల్లెట్ బండి కింద పడిందా? లేదా? అనేది ట్రాన్స్‌పోర్టు అధికారులు పరిశీలిస్తున్నారని ఐజీ చెప్పారు. ఈ విషయం చెప్పేందుకు 5 రోజుల సమయం సరిపోలేదా? అని ప్రవీణ్ అభిమానులు అడుగుతున్నారు. డౌట్ నెంబర్ 4 : ప్రవీన్ ఒంటిపై గాయాలు.. పోస్ట్‌మార్టం రిపోర్ట్.. పాస్టర్ ప్రవీణ్ ముఖం, చేతులపై కొన్ని గాయాలు ఉన్నాయని పోలీసులు వెల్లడించారు. అయితే, ఆ గాయాలు ఎలా అయ్యాయి అనే విషయం మాత్రం చెప్పలేకపోతున్నారు. పోస్ట్‌మార్టం పూర్తి రిపోర్ట్ ఇంకా తమకు అందలేదని చెబుతున్నారు. ఇంతటి కీలకమైన కేసులో పూర్తి స్థాయి పోస్ట్‌మార్టం రిపోర్టు ఇచ్చేందుకు ఇంత సమయం ఎందుకు తీసుకుంటున్నారనే డౌట్ చాలామందిలో ఉంది.

# పిఠాపురం వర్మ వైసీపీ టచ్ లోకి వెళ్లారా



**కాకినాడ :** పిఠాపురం వర్మ వైయస్సార్ కాంగ్రెస్ టచ్లోకి వెళ్లారా? డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఇరకాటంలో పెట్టాలని చూస్తున్నారా? గత కొద్దిరోజులుగా దీని పైనే పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది. తాజాగా ముద్రగడ పద్మనాభం కుమార్తె ఇదే విషయాన్ని ప్రస్తావించారు. వర్మ వైయస్సార్ కాంగ్రెస్ టచ్ లోకి వెళ్లి పవన్ కళ్యాణ్ పై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఏమైనా ఉంటే టిడిపి హై కమాండ్ తో తేల్చుకోవాలని వర్మకు సూచించారు ముద్రగడ పద్మనాభం కుమార్తె క్రాంతి. కొద్ది రోజుల కిందటే ఆమె జనసేనలో చేరిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె జనసేనలో చాలా యాక్టివ్ గా ఉన్నారు. పవన్ కళ్యాణ్ కోసం తండ్రిని ఆమె విభేదించారు. కొద్ది రోజులుగా పిఠాపురం నియోజకవర్గంలో రాజకీయాలుశరవేగంగా మారిపోతున్నాయి. గడిచిన ఎన్నికల్లో పిఠాపురం నుంచి పవన్ కళ్యాణ్ కోసం సీటు త్యాగం చేశారు వర్మ. చంద్రబాబు ఆదేశాల మేరకు పోటీ నుంచి తప్పుకోవడమే కాదు పవన్ కళ్యాణ్ గెలుపు కోసం కృషి చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన మరుక్షణం ఎమ్మెల్సీ పదవి ఇస్తామని అప్పట్లో హామీ ఇచ్చినట్లు ప్రచారం సాగింది. అయితే ఎన్నికల్లో పవన్ గెలుపు కోసం వర్మ కృషి చేశారు. వర్మ కృషిని పవన్ కళ్యాణ్ సైతం అభిమానించారు. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్సీ పదవుల భర్తీ జరిగింది కానీ.. వర్మకు మాత్రం పదవి దక్కలేదు. దీంతో ఆయనలో ఒక రకమైన అసంతృప్తి ఉంది. మరోవైపు ఎన్నికల ఫలితాల అనంతరం పిఠాపురంలో వర్మను దూరం పెడుతూ వచ్చింది జనసేన. ఈ క్రమంలో జనసేన ఆవిర్భావ సభలో నాగబాబు సంచలన కామెంట్స్ చేశారు. పిఠాపురంలో పవన్ గెలుపు ఎవరి కృషి కాదని పరోక్షంగా వర్మకు గట్టి సంకేతాలు పంపారు నాగబాబు. అటు తర్వాత పూర్తిగా సీన్ మారింది. అప్పటినుంచి జనసేన వర్సెస్ వర్మ అన్నట్టు పరిస్థితి ఉంది. తనకు పదవి రాకుండా పవన్ కళ్యాణ్ అడ్డుకుంటున్నారని వర్మ అనుచరుల వద్ద బాధపడుతున్నారు. టిడిపి సోషల్ మీడియాలో సైతం ఇదే ప్రచారం నడుస్తోంది. ఇంకోవైపు పిఠాపురం నియోజకవర్గంలో వర్మ విస్తృత పర్యటనలు చేస్తూ ప్రజలతో మమేకం అవుతున్నారు. అయితే అది పవన్ కళ్యాణ్ కు చెక్ చెప్పేందుకేనని టాక్ నడుస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో ముద్రగడ కుమార్తె, జనసేన నేత క్రాంతి సోషల్ మీడియా వేదికగా అనేక వ్యాఖ్యలు చేశారు. వర్మకు ఎమ్మెల్సీ పదవి రాకపోవడానికి డిప్యూటీ సీఎం కారణం కాదని తేల్చి చెప్పారు. అది టిడిపి సొంత వ్యవహారమని చెప్పుకొచ్చారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని వర్మపై ఆరోపించారు. మీ వ్యాఖ్యలతో కూటమి పార్టీలో విభేదాలు ఏర్పడుతున్నాయని వర్మకు గుర్తు చేశారు. ప్రస్తుతం ముద్రగడ పద్మనాభం కుమార్తె కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.

# దువ్వాడపై చర్యలేవీకేడర్ లో అసంతృప్తి జ్వాలలు




**శ్రీకాకుళం :** ఇటీవల కాలంలో వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ వ్యవహారం మరింత ముదిరిపోయింది. ఆమధ్య ఆయన ఏదో ఊరూపేరూ లేని యూనివర్శిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. అది కూడా తన స్నేహితురాలు మాధురితో కలసి. ఆ తర్వాత ఉగాది పురస్కారాలు అంటూ దువ్వాడ-మాధురి స్టేజ్ మీదే దండలు మార్చుకున్నారు. తాజాగా విద్యుత్ శాఖ ఏఈపై దువ్వాడ బూతులతో విరుచుకుపడ్డారు. ఇవన్నీ చూస్తున్నా ఇంకా దువ్వాడ విషయంలో జగన్ నోరు మెదప లేదు, కనీసం పార్టీ క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకోవడం లేదు. భార్యని వదిలిపెట్టి, ప్రియురాలితో పబ్లిక్ గా తిరుగుతున్న దువ్వాడ ఏపీ పెద్దల సభలో తమ పార్టీ సభ్యుడు అని చెప్పుకోడానికి కూడా వైసీపీకి పరువు తక్కువే. రాజకీయ నాయకులైనంత మాత్రాన కుటుంబ కలహాలు ఉండకూడదు అనుకోలేం. ఆ మాటకొస్తే వివాహాల విషయంలో కూడా ఎవరి వ్యక్తిగత నిర్ణయాన్ని ఇంకెవరూ తప్పుబట్టడానికి లేదు. అయితే దానికి కూడా ఓ పద్ధతుంటుంది. రెండో వివాహం చేసుకోవాలంటే మొదటి భార్యకు విడాకులు ఇవ్వాలనేది చట్టం. కానీ ఆచట్టాన్ని పక్కనపెట్టి, భార్యని వదిలిపెట్టి, ఎంచక్కా ప్రియురాలితో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నారు వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్. ఈమధ్య వీరి జోరు బాగా ఎక్కువైంది. మీడియా వీరిద్దర్నీ హైలైట్ చేయడంతో దువ్వాడ ఏమాత్రం వెనక్కి తగ్గడంలేదు. మాధురి జంటగా ఆయన కెమెరాలముందు ఇస్తున్న ఫోజులు వైరల్ గా మారుతున్నాయి. కూతురు వయసున్న మహిళతో దువ్వాడ సాన్నిహిత్యం ఎంతవరకు కరెక్ట్..? ఆ విషయం తెలిసినా కూడా ఆయన్ను వైసీపీ వెనకేసుకు రావడం ఇంకెంత వరకు కరెక్ట్. గతంలో పవన్ కళ్యాణ్ వివాహాల గురించి తీవ్ర విమర్శలు చేసిన జగన్, దువ్వాడ కథపై మాత్రం నోరు మెదపడం లేదు. కనీసం ఆయనపై పార్టీ పరంగా క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకోకపోవడం విశేషం. దువ్వాడలో ప్రేమాయణం అనే యాంగిల్ మాత్రమే కాదు, బూతుల కోణం కూడా ఉంది. కరెంటు బిల్లు కట్టకుండా ఆపేసి, కనెక్షన్ తొలగించినందుకు ప్రభుత్వ అధికారిపై ఆయన దుర్భాషలాడిన ఆడియో ఇప్పుడు వైరల్ గా మారింది. ఈ ఆడియో బయటపడిన తర్వాత వైసీపీని జనం మరింతగా చీదరించుకుంటున్నారు. ఇలాంటి వారందర్నీ ఆ పార్టీలో జగన్ ఎందుకు ఇంకా ఎంటర్టైన్ చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. మూడు నెలలు విద్యుత్ బిల్లులు చెల్లించని దువ్వాడ, కనెక్షన్ తీసేసినందుకు ఏఈపై బూతులతో విరుచుకుపడ్డారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి విద్యుత్ శాఖ ఏఈ మురళీమోహన్ కి ఫోన్ చేసి బూతులు తిట్టి బెదిరించారు. మురళీమోహన్ దళిత వర్గానికి చెందిన అధికారి కావడంతో ఆ సామాజిక వర్గం భగ్గుమంది. దళితులంటే అంత చులకనా అని వారు మండిపడ్డారు. కనీసం ఈ విషయంలో అయినా జగన్ స్పందించాలని, దళిత అధికారిని బూతులు తిట్టిన దువ్వాడపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దువ్వాడ వ్యక్తిగత విషయాలను ఎవరూ పెద్దగా ప్రశ్నించకపోయినా, ఇప్పుడిలా అధికారులపై బూతుల దండకంతో విరుచుకుపడటం మాత్రం కచ్చితంగా ఖండించాల్సిన విషయమే. దువ్వాడ లాంటి నాయకుడు టీడీపీలో ఉంటే కచ్చితంగా వైసీపీ నుంచి కౌంటర్లు పడేవి, జగన్ కూడా ఏమాత్రం సందేహించకుండా విమర్శించేవారు. మరి అదే నాయకుడు వైసీపీలో ఉంటే మాత్రం ఆ పార్టీ నోరు మెదపడం లేదు.

# అజ్ఞాతంలో కాకాణి..




**నెల్లూరు :** మాజీ మంత్రి, నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాణి గోవర్దన్ రెడ్డి రెండు రోజులుగా అజ్ఞాతంలోనే ఉన్నారు. ఈరోజు పోలీసులు ఆయన ఇంటికి వచ్చిన అక్రమ క్వారీ నిర్వహణ కేసులో నోటీసులు ఇవ్వాలని ప్రయత్నించారు. ఆయన వస్తారని వేచి చూసినా రాలేదు, ఫోన్లో సంప్రదించాలని చూసినా ఫలితం లేదు. చివరకు ఆయన ఇంటి గేటుకి పోలీసులు నోటీసులు అంటించి వెళ్లారు. నెల్లూరు జిల్లా పొదలకూరు మండలంలో రుస్తుం మైన్స్ ఉంది. అందులోనుంచి క్వార్ట్జ్ ఖనిజాన్ని అక్రమంగా తరలించారనేది కేసు. అంతే కాదు, ఇక్కడ అనధికారికంగా పేలుడు పదార్థాలను వినియోగించారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ అభియోగాల కింద పోలీసులు ఇటీవల కేసు నమోదు చేశారు. ఇందులో మాజీ మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డి ఏ-4గా ఉన్నారు. కొంతమందిని ఇటీవల పోలీసులు అరెస్ట్ చేయగా, కోర్టు వారికి రిమాండ్ విధించింది. ఈ నేపథ్యంలో కాకాణి అరెస్ట్ కూడా తప్పదని అనుకున్నారంతా. ఈరోజు కాకాణి ఇంటికి పోలీసులు వెళ్లగా ఆయన అక్కడ లేరు. దీంతో ఇంటి గేటుకి పోలీసులు నోటీసులు అంటించారు. అరెస్ట్ భయంతో కాకాణి రెండు రోజులుగా అజ్ఞాతంలోకి వెళ్లారు. అయితే ఆయన అరెస్ట్ లకు తాను భయపడేది లేదంటూ గతంలో గంభీరంగా మాట్లాడేవారు. పోలీసులు అరెస్ట్ చేసినా బెయిల్ వస్తుందనేది ఆయన ధీమా. అయితే పోలీసులు తెలివిగా వరుస సెలవల నేపథ్యంలో ఆయన్ను అరెస్ట్ చేస్తారనే అనుమానం వచ్చింది. అందుకే సెలవలకు ముందే ఆయన నెల్లూరు నుంచి జంప్ అయ్యారు. ఆయన ఎక్కడ ఉన్నారో కూడా పార్టీ నేతలకు తెలియదంటున్నారు. క్వారీ అక్రమ రవాణా కేసులో విచారణకు హాజరు కావాలంటూ పోలీసులు నోటీసులు ఇచ్చారు. నోటీసులు ఇచ్చేందుకు కాకాణి ఇంటికి వెళ్లారు పొదలకూరు ఎస్సై హనీఫ్. ఆయన లేకపోవడంతో రెండు గంటల సేపు అక్కడే ఉన్నారు. చివరకు గేటుకి నోటీసులు అంటించి వచ్చారు. ఈనెల 31, సోమవారం ఉదయం 11 గంటలకల్లా కాకాణిని నెల్లూరు రూరల్ డీఎస్పీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. గతంలో కూడా కాకాణిపై పలు కేసులు ఉన్నాయి. మాజీ మంత్రి సోమిరెడ్డి ఆస్తుల గురించి ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించారనే కేసుంది. ఆ తర్వాత నెల్లూరు జిల్లా కోర్టులో సాక్ష్యాల దొంగతనంలో కూడా ఆయన హస్తం ఉందని ఆరోపణలు వినిపించాయి. తాజాగా అక్రమంగా క్వార్ట్జ్ తరలించారనే కేసు నమోదైంది. ఈ కేసునుంచి కాకాణి తప్పించుకునే అవకాశం కనిపించడంలేదు. దీంతో ఆయన పరారీలో ఉన్నారని తెలుస్తోంది. సర్వేపల్లిలో వరుస విజయాలు సాధించిన కాకాణి గత ఎన్నికల్లో మాజీ మంత్రి సోమిరెడ్డి చేతిలో ఓడిపోయారు. అప్పట్నుంచి ఆయన దూకుడు కాస్త తగ్గింది. అయితే నెల్లూరు జిల్లా నుంచి ఒక్క వైసీపీ నేత కూడా గెలవకపోవడంతో జగన్ కి ఆయనే దిక్కయ్యారు. దీంతో ఎన్నికల తర్వాత కాకాణికి మళ్లీ జిల్లా అధ్యక్ష పదవి కట్టబెట్టారు. జగన్ నమ్మకాన్ని నిలబెడుతూ ఇటీవల కాకాణి నిరసన కార్యక్రమాలతో హడావిడి మొదలు పెట్టారు. ఈలోపు ఆయనపై కేసు నమోదు కావడం విశేషం.

# అమరావతిలో చంద్రబాబు సొంత ఇల్లు 9న శంకుస్థాపన



**విజయవాడ :** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అమరావతిలో భూమి కొనుగోలు చేశారు. వెలగపూడికి సమీపంలో ఇ-6 రోడ్ లో ఐదు ఎకరాల భూమిని ఆయన కొంతకాలం క్రితం కొన్నారు. ఏప్రిల్ 9న అక్కడ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేయబోతున్నారు. ఏప్రిల్ 15 తర్వాత అమరావతి పనుల నిర్మాణానికి సంబంధించిన పనులు ప్రారంభం కాబోతున్నాయి. ఆరేళ్లగా ఆగిపోయిన ఈ పనులకు ప్రధాని మోదీ మరోసారి శంకుస్థాపన చేయబోతున్నారు. దానికంటే ముందుగానే తన సొంత ఇంటి నిర్మాణానికి భూమి పూజ జరిపించాలని చంద్రబాబు భావిస్తున్నారు. రాష్ట్ర విభజన జరిగినప్పటి నుంచి చంద్రబాబుపై విపక్షాలు ఎక్కుపెట్టిన ప్రధానమైన విమర్శ ఆయనకు అమరావతిలో సొంత ఇల్లు లేదని. ప్రస్తుతం ఆయన ఉంటున్న ఉండవల్లిలోని నివాసం పారిశ్రామికవేత్త లింగమనేని రమేష్‌కు చెందినదని వారి ఆరోపణ. అదే సమయంలో వైసీపీ అధ్యక్షుడు తాడేపల్లిలో తన సొంత ఇల్లు నిర్మాణం చేశారు. 2019కి ముందే గృహప్రవేశ కార్యక్రమం కూడా పూర్తి చేశారు. అప్పట్లో వైసిపి ఇదే అంశాన్ని హైలైట్ చేస్తూ అమరావతిలో చంద్రబాబుకు సొంతిల్లు లేదనీ హైదరాబాదులోనే నివాసం ఉంటూ ఇక్కడ రాజకీయాలు నడిపిస్తున్నారంటూ చంద్రబాబును విమర్శించేవారు. 2024 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాక ప్రస్తుతం చంద్రబాబు నివాసం ఉంటున్న ఉండవల్లి ఇంటిని ముఖ్యమంత్రి నివాసంగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాకుండా వెలగపూడి లోని సెక్రటేరియట్ వెనకాల ఐదు ఎకరాల 20 సెంట్ల భూమిని కొనుగోలు చేశారు. ఎమి కాలేజీకి దగ్గర్లో ఉన్న ఈ స్థలంలో చంద్రబాబు ఇంటికి సంబంధించిన నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 9న భూమి పూజ చేయడానికి ముహూర్తం నిర్ణయించినట్టు తెలుస్తుంది. ఇప్పటికే ఇంజనీర్లు ఆ స్థలంలోని మట్టిని పరీక్ష చేశారు. అక్కడ ఇంటి నిర్మాణానికి అనువుగా ఉంటుందా లేదా అనే టెస్టులు కూడా పూర్తయ్యాయి. వెలగపూడి సచివాలయానికి, ఎమి కాలేజీకి, హైకోర్టు మధ్యలో ఉన్న ఈ స్థలం అమరావతి కోర్ క్యాపిటల్‌కి సెంటర్‌గా ఉండబోతుంది. దానితో ఈ ఏరియా రూపు రేఖలే మారిపోతాయని స్థానికులు అంటున్నారు. ఏకంగా ఏపీ ముఖ్యమంత్రి తన సొంత ఇంటి కోసం తమ స్థలాల మధ్యలోనే కొంత ఏరియాను కొనడం అక్కడ ఆయన నివాసం రావడం వల్ల రియల్ ఎస్టేట్‌పరంగా కూడా తమ భూములకు మంచి రెట్లు వస్తాయని స్థానిక గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# తమ్ముళ్లలో కొత్త ఉత్సాహం



**విజయవాడ :** ఆవిర్భావ దినోత్సవ వేళ.. పసుపు శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. కార్యకర్తల్లో ఒకడిని.. కార్యకర్తలకు ఒకడిని.. ఒక కార్యకర్తను అన్నట్లుగా.. చంద్రబాబు, లోకేశ్ ఇస్తున్న ధైర్యం.. ఆ ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తోంది. టీడీపీకి మూల బలం కార్యకర్తల అనడంలో ఎలాంటి అనుమానం లేదు. ఐతే అలాంటి కేడర్‌ను కాపాడుకుంటూ.. మరింత జోష్ నింపేలా టీడీపీ పెద్దలు తీసుకుంటున్న నిర్ణయాలు ఆసక్తికరంగా మారాయ్. టీడీపీది 43ఏళ్ల ప్రస్థానం.. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుని శక్తిమంతంగా మారిన ప్రాంతీయ పార్టీగా ఎదిగింది. 43ఏళ్ల ప్రస్థానంలో ఎన్నెన్నో ఆటుపోట్లు.. అయినా రాటుదేలి జాతీయ రాజకీయాల్లో కీలక శక్తిగా మారింది. జాతీయ రాజకీయాలను కూడా నడిపించే స్థాయికి ఎదిగింది. పార్టీ కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం.. కష్టపడి పనిచేసే కరుడుకట్టిన కార్యకర్తలే ఈ బలానికికారణం అనడంలో ఎలాంటి అనుమానం లేదు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ పగ్గాలు అందుకున్న చంద్రబాబు.. అభివృద్ధి దిశగా మాత్రమే ఆలోచించడం మొదలుపెట్టారు. పార్టీని లైట్ తీసుకున్నారు. పార్టీ నేతలు చెప్పేది కూడా ఇదే ! దీనివల్లే గ్రౌండ్ లెవల్‌లో పార్టీ ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఐతే ఇప్పుడు ఆ పరిస్థితి రావొద్దని.. వచ్చే పరిస్థితి కూడా తీసుకురావద్దని.. టీడీపీ పెద్దలు స్ట్రాంగ్‌గా ఫిక్స్ అయినట్లు కనిపిస్తున్నారు. మీకోసం, మీవెంటే అన్నట్లుగా కార్యకర్తల మీద చంద్రబాబు, లోకేశ్ చేస్తున్న వ్యాఖ్యలు దీనికి అద్దం పడుతున్నాయ్తెలుగువారు ఉన్నంతవరకూ టీడీపీ శాశ్వతంగా ఉంటుందని.. పార్టీకి మనమంతా వారసులమే కానీ పెత్తందారులం కాదంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు.. కార్యకర్తల్లో కొత్త జోష్ నింపుతున్నాయ్. పార్టీనే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి.. చంద్రబాబు పాదాభివందనం తెలిపారు. కార్యకర్తలు హుషారుగా ఉంటే.. టీడీపీకి తిరుగేలేదని.. కార్యకర్తల్లో హుషారు తగ్గినప్పుడే విపక్షం పుంజుకునే ప్రయత్నం చేస్తుందంటూ కీలక సూచనలు చేశారు. ప్రతీ కార్యకర్తకు తప్పనిసరిగా గుర్తింపు ఇస్తామని.. ఆవిర్భావ దినోత్సవం వేదికగా హామీ ఇచ్చారు. జనాల చుట్టూ తిరిగే కార్యకర్తలకు, కార్యకర్తల చుట్టూ తిరిగే నాయకులకు పార్టీ అండగా ఉంటుందని ప్రామిస్ చేశారు. చంద్రబాబు కార్యకర్తల కోసం మాట్లాడుతుంటే.. లోకేశ్ కార్యకర్తల తరపున మాట్లాడుతున్నారనిపిస్తోంది. ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన జెండా దించకుండా నిల్చున్న పసుపు సైన్యానికి హ్యాట్సాఫ్ అన్న లోకేశ్.. నామినేషన్ పత్రాలు లాగేసుకుంటే తొడగొట్టి మీసం మెలేసిన అంజిరెడ్డి.. కత్తివేటు పడి రక్తం కారుతున్నా పోలింగ్ బూత్ వదలని మంజులారెడ్డి పేర్లను ప్రత్యేకంగా ప్రస్తావించారు. కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపే ప్రయత్నం చేశారు. కార్యకర్తల కోసం తాను బయట ఎంత పోరాడతానో.. పార్టీలోనూ అంతే పోరాడతానని లోకేష్ అన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలు, నాయకులను గుర్తించడమే తన టార్గెట్ అంటూ కొత్త జోష్ ఇచ్చారు. త్వరలనే అన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తున్నామని చెప్పారు. ఇక రెడ్‌బుక్ గురించి ప్రస్తావించినప్పుడు కార్యకర్తల్లో కనిపించిన ఊపు అంతా ఇంతా కాదు. అధికారంలో ఉన్నామన్న గర్వం వద్దని.. అందరం కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. అటు చంద్రబాబు అయినా.. ఇటు లోకేశ్ అయినా.. కార్యకర్తల్లో కొత్త జోష్ నింపే ప్రయత్నం చేశారు. నిజానికి 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు.. రాష్ట్ర అభివృద్ధి మీద మాత్రమే చంద్రబాబు ఫోకస్ పెట్టినట్లు కనిపించారు. కార్యకర్తల విషయంలో లైట్ తీసుకున్నట్లు అనిపించారు. దీంతో ఐదేళ్లు తిరిగేసరికి సీన్ రివర్స్ అయింది. ఐతే ఇప్పుడు మాత్రం అలాంటి పొరపాటు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రాష్ట్రం బాధ్యత తాను చూసుకుంటూ.. పార్టీ బాధ్యతలు లోకేశ్‌కు అప్పగించారేమో అనిపిస్తోంది పరిస్థితి చూస్తుంటే! కార్యకర్తల కోసం పార్టీతోనూ పోరాడతానంటూ లోకేశ్ మాట్లాడిన మాటలు.. దీనికి నిదర్శనంగా కనిపిస్తున్నాయ్. ఏమైనా గత అనుభవం నేర్పిన పాఠంతో.. ఇప్పుడు ఆచీతూచీ అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తున్నారు. ఇక అటు కార్యకర్తలకు ఉగాది గిఫ్ట్ కూడా టీడీపీ సిద్ధం చేసింది. ఇప్పటికే 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించింది. సభ్యులతో కలిపి త్వలో 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేయబోతోంది. ఇలా కనిపెడుతున్నాం.. కాపాడుకుంటాం.. గుర్తిస్తాం.. గుండెల్లో పెట్టుకుంటాం అన్నట్లుగా కార్యకర్తలకు టీడీపీ పెద్దలు సందేశాలు పంపిస్తున్నట్లు అనిపిస్తుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్.

# వక్షోజాలు బాగా పెరగాలన్నా.. ఇళ్లు అందంగా ఉండాలన్నా.. ఇంకా చాలా వాటికి క్యాబేజీ అవసరమే

మనం ఆహారంగా తీసుకునే క్యాబేజీలో ఎన్నో రకాల పోషకాలు ఉన్నాయి. నొప్పులను నివారించే గుణాలు, శరీర అందాన్ని ఇనుమడింపజేసే ఔషధ కారకాలు కూడా క్యాబేజీలో ఉన్నాయి. దీన్ని తరచూ తీసుకోవడం వల్ల కలిగే లాభాలతోపాటు ఇది ఏయే రకాల అనారోగ్యాలకు ఔషధంగా పనిచేస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం. వాపులను తగ్గించడంలో క్యాబేజీ బాగా పనిచేస్తుంది. శరీరంలో ఏదైనా ప్రదేశంలో వాపులుంటే రాత్రి పడుకునే ముందు వాటిపై కొన్ని క్యాబేజీ ఆకులను ఉంచితే సరిపోతుంది. తెల్లవారే సరికి వాపులు తగ్గుముఖం పడతాయి. రాత్రి పూట పడుకునే ముందు శరీర పెరుగుదలకు, మెటబాలిజం ప్రక్రియకు థైరాయిడ్ గ్రంథులు అత్యంత కీలకమని అందరికీ తెలిసిందే. అయితే వీటి పనితీరు మెరుగు పడాలంటే రాత్రి పూట పడుకునే ముందు కొన్ని క్యాబేజీ ఆకులను గొంతుపై ఉంచితే సరిపోతుంది. శరీరానికి కలిగే నొప్పులను తగ్గించడంలో క్యాబేజీ ఆకులు సమర్థవంతంగా పనిచేస్తాయి. తలనొప్పిని తగ్గించడంలో ఇవి బాగా ఉపయోగపడతాయి. పాలిచ్చే తల్లులకు ఒక్కోసారి వక్షోజాలు, నిపుల్స్‌లో నొప్పి, మంట కలుగుతాయి. దీన్ని నివారించాలంటే కొన్ని క్యాబేజీ ఆకులను రాత్రంతా వాటిపై ఉంచితే చాలు. శరీర పనితీరు మెరుగవుతుంది శరీరంలోని వ్యర్థపదార్థాలను బయటకు పంపించడంలో క్యాబేజీ బాగా పనిచేస్తుంది. తరచూ క్యాబేజీని తీసుకుంటే శరీర పనితీరు మెరుగవుతుంది. క్యాబేజీలో సల్ఫర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది చర్మానికి అందాన్నిస్తుంది. వెంట్రుకలను సంరక్షిస్తుంది. పలు రకాల క్యాన్సర్‌లకు వ్యతిరేకంగా పోరాడే గుణాలు క్యాబేజీలో ఉన్నాయి. క్యాబేజీ రక్తపోటును నియంత్రిస్తుంది. ఇందులోని పొటాషియం రక్తనాళాలను తెరుచుకునేలా చేసి రక్త సరఫరాను మెరుగుపరుస్తుంది. బరువు తగ్గాలనుకునుకుంటే బరువు తగ్గాలనుకునే వారికి క్యాబేజీ బాగా ఉపయోగపడుతుంది. పచ్చి క్యాబేజీ జ్యూస్ తాగితే ఆశించిన స్థాయిలో ఫలితాలు వస్తాయి. దంతాలను తెలుపుగా చేయడంలో క్యాబేజీ అమోఘంగా పనిచేస్తుంది. దీన్ని తరచూ తీసుకుంటే దంత సంబంధ వ్యాధులు కూడా తొలగిపోతాయి. ఒటబ ఎఎ జిఎఔఅ ఆర్నమెంటల్ క్యాబేజీలు ఇక ఇంటిని అలంకరించేందుకు క్యాబేజీ పువ్వులు బాగా ఉపయోగపడతాయి. వీటినే ఆర్నమెంటల్ క్యాబేజీలుగానూ పిలుస్తారు. తోట అలంకరణకు ఇదొక వైవిధ్యమైన ఎంపిక.మామూలుగా క్యాబేజీ అంటే ఆకుపచ్చ నుంచి తెలుపు రంగులో ఉంటుంది. కానీ ఈ అందమైన క్యాబేజీలు మాత్రం గులాబీ, పీచ్, వంగపువ్వు, గోధుమ... ఇలా విభిన్న రంగులూ, వాటి మిశ్రమ వర్ణాల్లో ఆకట్టుకుంటాయి. క్యాబేజీ మొక్కలో, చుట్టూ ఆకులు విచ్చుకున్నట్టు ఉండి వాటి మధ్యలో ఆకులన్నీ కలిసి ఓ బంతిలా కనిపిస్తాయి. ఆ బంతిలాంటిదాన్నే మనం కోసుకుని, క్యాబేజీగా వాడుకుంటాం. వివిధ రంగుల్లో ఈ అందాల క్యాబేజీ రకాల్లో ఆ బంతిలాంటి భాగం గులాబీని పోలి విచ్చుకుంటుంది. అలా విచ్చుకునే రేకులు మనం నాటిన రకాన్ని బట్టి వివిధ రంగుల్లో కనిపిస్తాయి. చల్లని వాతావరణాలు ఉండేచోట ఈ రంగులు ముదురు వర్ణంలోకి మారుతూ మనోహరంగా దర్శనమిస్తాయి. కొన్నిచోట్ల వీటికి మరింత అందాన్ని అద్దేందుకు కృత్రిమ పద్ధతుల్ని ఉపయోగించి నీలంలాంటి భిన్నమైన రంగుల్నీ తెప్పిస్తున్నారు. రెండు మూడు నెలల పాటు మొట్టమొదటగా ఈ రకం క్యాబేజీలను జపాన్‌వాళ్లు పండించారట. ఇవి చూసేందుకు బాగుండటంతో తర్వాత్తర్వాత ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచాయి. వీటిని ఎక్కువగా పూల తోటలను విభిన్నంగా తీర్చిదిద్దేందుకు వాడతారు. వంగపువ్వు రంగూ, గోధుమా, గులాబీ రంగుల క్యాబేజీలను



వరుసలుగా వేసి వాటి చుట్టూ ఆకుపచ్చటి చెట్లను పెంచుతూ తోటను ముస్తాబుచేస్తారు. మామూలు పువ్వుల రేకులంటే సుకుమారంగా ఉంటాయి కనుక మహా అయితే వారం రోజుల పాటు బాగుంటాయి. కానీ వీటిలో మధ్యలోని ఆకులే రంగుమారతాయి కనుక రెండు మూడు నెలల పాటు ఇవి అందంగా కనువిందు చేస్తాయి. బొకేలూ, ఫ్లవర్‌వేజుల్లోనూ ఇక కుండీలూ, ఫ్లవర్‌బెడ్లూ, పెరటిలోనూ వీటిని పెంచుకుంటారు. ఈ క్యాబేజీ పువ్వుల్లో చిన్నసైజులో ఉండేవాటిని బొకేలూ, ఫ్లవర్‌వేజుల్లోనూ ఉపయోగిస్తారు. క్యాబేజీ జాతికే చెందిన కేల్ రకం మొక్కలూ ఇదే తరహాలో భిన్న రంగుల్లో ఆకట్టుకుంటాయి. ఇక ఈ అలంకరణ మొక్కల్లో కొన్ని ముద్దగా పువ్వు పూసినట్టు కనిపిస్తే, కొన్నింటి రెక్కల కొసలు వంకర టింకరగా ఉండి చూసేందుకు చిత్రంగా కనిపిస్తాయి. వంగపండు రంగులోకి మొత్తంగా... మధ్యలో ఓ నిండు రంగు ఉండి చుట్టూ ఆకుపచ్చ రంగు ఉండటం ఈ క్యాబేజీపూల ప్రత్యేకత. కొన్నింటిలో అయితే ఆ చుట్టూ ఉండే ఆకులు కూడా వంగపండు రంగులోకి మారిపోయి కనిపిస్తాయి. ఇక, ఈ క్యాబేజీల్ని కొన్ని రకాల వంటకాలతోపాటు రెస్టారెంట్లలో సలాడ్లలాంటి వాటి అలంకరణలో ఉపయోగిస్తారట. వక్షోజాలు అందవిహీనంగా మారితే వక్షోజాలు అందవిహీనంగా మారిపోతే.. క్యాబేజీ ఆకులను వాడాలి. ఎలాగంటే..? క్యాబేజీ ఆకులను తీసుకుని రాత్రి నిద్రించే ముందు.. చపాతీలు రుద్దుకునే దానిపై వుంచి రెండుసార్లు దంచుకోవాలి. ఆపై ఆ ఆకులను వక్షోజాలపై రాత్రి పూట అలానే వుంచి.. ఉదయం తొలగించాలి. ఇలా నెల రోజులు చేయడం ద్వారా వక్షోజాల సైజులు క్రమంగా వుంటాయి. వక్షోజాలు అందంగా మారుతాయి. మోకాళ్ల నొప్పులు కాకుండా అలాగే రాక్రి నిద్రించే ముందు క్యాబేజీ ఆకులను చిదిమిన తర్వాత మోకాలిపై పూర్తిగా ఆకును పెట్టి బ్యాండేజీ క్లాత్ లేదా ప్లాస్టర్‌తో చుట్టేయాలి. ఇలా చేస్తే మోకాళ్ల నొప్పులు కాకుండా కాలిపై ఇతర భాగాల్లో నొప్పి ఎక్కడున్నా ఇలా క్యాబేజీ ఆకులతో చుట్టేస్తే మంచి ఫలితం వుంటుంది. ఇన్ని రకాల లాభాలు ఇంకా ప్రతి రోజూ క్యాబేజీ జ్యూస్‌ను తాగితే బరువు తగ్గుతారు. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్న క్యాబేజీ నొప్పులను తగ్గించేందుకు ఉపయోగపడుతాయి. క్యాబేజీలో సల్ఫర్ సమృద్ధిగా ఉంటుంది. పలు రకాల క్యాన్సర్లకు వ్యతిరేకంగా పోరాడే గుణాలు క్యాబేజీలో ఉన్నాయి క్యాబేజీ రక్తపోటును నియంత్రిస్తుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. క్యాబేజీ వల్ల ఇన్ని రకాల లాభాలున్నాయి. మీరు ట్రై చేయండి

# నిద్రపోతున్నప్పుడు చొంగ కారుస్తున్నారా? ఇలా చేస్తే సరి

నిద్రపోతున్నప్పుడు చొంగకారే అలవాటు ఉండడం సర్వసాధారణమైన విషయం. దాని గురించి ఆందోళన అవసరం లేదు. కానీ మీ ముఖం మరియు దిండుపై వికారంగా చొంగ కారడం ముఖ్యంగా మీరు వేరొకరి స్థలంలో ఉంటున్న సమయంలో ఈ రకమైన అలవాటు అసౌకర్యానికి గురిచేస్తూ ఉంటుంది. ఈ చొంగ కారడం అనే అలవాటు సాధారణంగా అనేకమందిలో, ఘాడ నిద్రలో ఉన్న సమయంలోనే జరుగుతూ ఉంటుంది. ఈ సమయంలో మీ ముఖ కండరాలు పూర్తిగా సడలింపబడి ఉండడమే దీనికి కారణం. కానీ ఈ అలవాటుకు శాశ్వత పరిష్కారం దిశగా అనేక ఇంటి నివారణా పద్దతులు కూడా ఉన్నాయి. ఈ పద్దతులను పాటించడం మూలంగా ఈసారి ఎవరైనా ఇంటికి వెళ్ళినప్పుడు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఉండగలరు. 1. ఉసిరి పొడి ఈ రోజు మనం ఉసిరి పొడి(ఆమ్లా పౌడర్) గురించి మాట్లాడుకోబోతున్నాము, ఇది కడుపులోని ఆమ్ల స్థాయిల హెచ్చుతగ్గులను పర్యవేక్షించడమే కాకుండా, నెమ్మదిగా చొంగ కారే అలవాటును కూడా దూరం చేస్తుంది. మిగిలిన సమయాలలో కన్నా, భోజనం తర్వాత గోరువెచ్చని నీటిలో ఈ పొడిని కలిపి తీసుకోవడం వలన ఉత్తమమైన ఫలితాలను పొందవచ్చు. తద్వారా కడుపులోని ఆమ్లాలు సరైన మోతాదులో పర్యవేక్షించబడి, ఆమ్లాల హెచ్చుతగ్గులు క్రమబద్ధీకరించబడి, నెమ్మదిగా చొంగ కారే లక్షణం తగ్గుముఖం పడుతుంది. ఈ వైద్యం ఒక వయసు పిల్లల నుండి పెద్దవారి దాకా ఎవరైనా అనుసరించవచ్చు. మరియు ఎటువంటి ప్రతికూల ప్రభావాలు లేకుండా, ఉత్తమమైన



ఫలితాలను ఇస్తుంది. 2. దాల్చిన చెక్కతో చేసిన టీ ఒకవేళ మీకు ఉసిరి పొడి పద్ధతి నచ్చకుంటే మరొక గృహవైద్యం కూడా అందుబాటులో ఉంది. అదే దాల్చిన చెక్కతో చేసిన టీ. ఇది అత్యంత ప్రభావవంతంగా పని చేస్తుంది కూడా. ఇది కూడా అధిక లాలాజలతను నియంత్రిస్తుంది, నెమ్మదిగా చొంగ కారే లక్షణాన్ని నివారిస్తుంది. ఇక్కడ మీకు కావలసిందల్లా 1 కప్పు నీరు, తేనె 2 టీస్పూన్లు మరియు దాల్చినచెక్క పొడి 1/4 టీస్పూన్. 3. పుదీనా లేదా తులసి ఆకులు మొదటగా దాల్చిన చెక్కను పొడిగా చేసి పక్కన పెట్టుకోండి. ఒక బౌల్ లో నీటిని తీసుకుని, అందులో దాల్చిన చెక్క పొడిని కలిపి 10, 15 నిమిషాల పాటు బాగా మరగబెట్టండి. ఇప్పుడు ఈ నీటిని వడకట్టి ఒక గ్లాసులోనికి తీసుకున్న పిదప, అందులో 2స్పూన్ల తేనెను జోడించి సేవించండి. ఒకవేళ ఇంకా రుచిని కోరుకున్న నేపథ్యంలో, పుదీనా లేదా తులసి ఆకుల మిశ్రమాన్ని కూడా జతచేయవచ్చు. ఈ పరిహారం కూడా చొంగకారే లక్షణాలను తగ్గించడంలో చక్కగా పని చేస్తుంది. 4. వెల్లకిలా పడుకోండి నిద్రకు ఉపక్రమించే ముందు, వెల్లకిలా పడుకునే అలవాటు చేస్కోండి. ఈ అలవాటు నిద్ర సజావుగా సాగుటకు సహాయం చేస్తుంది. మరియు ఎక్కువ చక్కెరలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవడం కూడా నెమ్మదిగా తగ్గించాలి. ఈ వ్యాసం మీకు నచ్చినట్లయితే మీ ప్రియమైన వారితో పంచుకోండి. ఇటువంటి అనేక ఆసక్తికర ఆరోగ్యసంబంధ విషయాలకై బోల్డ్స్కై పేజీని తరచూ సందర్శించండి. ఈ వ్యాసంపై మీ అభిప్రాయాలను క్రింది వ్యాఖ్యల విభాగంలో మాకు తెలియజేయండి.



# అరటి రోజ్ వాటర్ తయారు చేసిన ఫేస్ ప్యాక్ తో వస్తుంది ఫెయిర్ నెస్


వాతావరణ ఉష్ణోగ్రతలో వచ్చే మార్పుల పట్ల మీరు సరైన జాగ్రత్తలను తీసుకోకపోతే, మన చర్మం దాని సహజమైన అందాన్ని కోల్పోతుంది. పెరుగుతున్న కాలుష్యం, ధూళి, దుమ్ము, వాతావరణ ఉష్ణోగ్రతలో వచ్చే హెచ్చుతగ్గులు, ఇంకా అనేక ఇతర కారణాలు మన చర్మాన్ని కఠినమైనదిగానూ, నిర్జీవంగానూ, పొడిగానూ మారుస్తుంది కాబట్టి మనము మన చర్మం కోసం వారంలో ఒక్కసారైనా జాగ్రత్తలు తీసుకోవాలసిన అవసరం ఉంది. కాబట్టి, మనం పోగొట్టుకున్న అందాన్ని తిరిగి మనం ఏవిధంగా పొందాలి ? ఇలాంటి సమయంలో మనము సరైన చికిత్స కోసం దగ్గరలో ఉన్న సెలోన్కు వెళ్తాం, కానీ మీరు మీ ఇంట్లోనే తయారు చేసుకోగల ఫేస్ ప్యాక్ల మాటేమిటి మరి ? మీరు మీ ఇంట్లోనే తయారుచేసుగల ఫేస్ ప్యాక్ లు చాలా సురక్షితమైనవి ఉ సులభంగా తయారుచేసుకోవచ్చు కూడా. మీరు ఈ ఆర్టికల్ను చదివిన తర్వాత, అరటి + రోజ్ వాటర్తో చేసిన ఫేస్ ప్యాక్ను ట్రై చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, సెలూన్కు వెళ్లడానికి బదులు మీరు ఈ ప్యాక్నే ఎక్కువగా ఉపయోగిస్తారు. అరటి అనేది సంవత్సర మొత్తం కాలంలో దొరికే ఏకైక పండుగా ఉండటమే కాకుండా, ఇది మీ చర్మాన్ని సంరక్షించే ఒక "సూపర్ ఫుడ్" అని కూడా మనందరికీ బాగా తెలుసు. ఎందుకు దీనినే సూపర్ ఫుడ్గా పిలుస్తారు అని మీరు అడగవచ్చు ? ఎందుకంటే, అరటిలో ఉండే విటమిన్లు, పోషకాలు మీ చర్మానికి కావలసిన పోషణను అందించి మరింత సజీవంగా ఉంచుతుంది. అలాగే ఇది మీ చర్మాన్ని కాంతివంతంగా, మృదువుగా కూడా ఉంచుతుంది. ఏ పండు గొప్పతనం ఏమిటంటే, ఇది అన్ని రకాల చర్మాలకు గొప్పగా ఉపయోగపడుతుంది. ఫేస్ ప్యాక్ కోసం కావలసిన పదార్థాలు : 1 అరటిపండు (మెత్తనిది) 1 టీ స్పూను దాల్చిన చెక్క పొడి 5 చుక్కల రోజ్ వాటర్ తయారీ విధానం : ? ఒక గిన్నెలోకి అరటి పండును తీసుకుని బాగా మెత్తగా చేసుకోవాలి. ? ఆ తర్వాత అందులో 1 టేబుల్ స్పూన్ దాల్చిన చెక్క పొడిని, 5 చుక్కల రోజ్ వాటర్ను జతచేసి బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని ఎలా వాడాలి ఇలా తయారుచేసుకున్న ఫేస్ ప్యాక్ ను మీ ముఖానికి సమాంతరంగా అప్లై చేతరంగా అప్లై చేప్లై చేసి, 10 నిమిషాల వరకు బాగా ఆరేలా ఉండనివ్వాలి. పది నిమిషాల తర్వాత చల్లని నీటితో మీ ముఖాన్ని శుభ్రపరుచుకోవాలి. మీరు ఇలా వారానికి ఒకసారి చేయటం వల్ల మీరు మరింత ప్రకాశవంతమైన చర్మాన్ని పొందగలరు. (గమనిక : దాల్చిన చెక్క పొడికి బదులుగా మీరు తేనెను కూడా వాడవచ్చు) అరటి, దాల్చిన చెక్క పొడి ఉ రోజ్ వాటర్ తో చేసిన ఫేస్ ప్యాక్ వల్ల కలిగే లాభాలు నిస్తేజంగా ఉన్న చర్మానికి సరైన చికిత్సను చేయటంలో దాల్చిన చెక్క పొడి చాలా అద్భుతంగా పనిచేస్తుంది. దీనిలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ ఉ యాంటీ ఫంగల్ లక్షణాలు మొటిమలను, పింపుల్స్ను ఏర్పరిచే కారకాలతో పోరాడటానికి సహాయం చేస్తాయి, అంతేకాకుండా చనిపోయిన చర్మ కణాలను తొలగించడం, చర్మంపై పుట్టే మంటను తగ్గించడం, చర్మంపై ఏర్పడే చారలను తగ్గించడం, పొడిచర్మాన్ని చికిత్స చేయడం ఉ మీ చర్మానికి సహజసిద్ధమైన కాంతిని అందించడం వంటివి చేస్తాయి. ఇప్పటివరకు ఈ ఫేస్ ప్యాక్ను ఎలా తయారు చేయాలో, ఎలా ఉపయోగించాలో చూసాం కానీ, ఇప్పుడు అరటి ఉ రోజ్-వాటర్ వల్ల కలిగే ప్రయోజనాలను గురించి తెలుసుకుందాం. 1. స్కిన్ మాయిశ్చరైజర్ అరటిలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది, ఇది మీ చర్మాన్ని హైడ్రేట్గా ఉంచి, చాలాకాలం పాటు తేమగా ఉంచడానికి సహాయపడుతుంది. కాబట్టి అరటి మీ ముఖాన్ని అందంగా మార్చి హెడ్రైట్గా, తేమగా ఉండేలా చేస్తుంది. 2. శరీరంపై అధికంగా ఉత్పత్తి అయ్యే ఆయిల్ను నియంత్రిస్తుంది అరటిలో ఉండే విటమిన్-సి ఒక అద్భుతమైన ఎక్స్ఫోలియేటర్గా పనిచేస్తుంది. ఇది మీ చర్మం ఉపరితలం పై చనిపోయిన చర్మకణాలను, అదనపు కొవ్వును, శ్లేష్మమును తొలగించడానికి సహాయపడుతుంది. అలాగే ఇందులో ఉన్న పొటాషియం, విటమిన్లు మీ చర్మాన్ని కాంతివంతంగా ఉంచేటట్లుగా చేయడంలో మిమ్మల్ని ప్రోత్సహిస్తుంది. 3. వృద్ధాప్యమును దూరంగా ఉంచుతుంది అరటిలో ఉండే విటమిన్ ం, ః లు వయసు పైబడటం వల్ల వచ్చే మడతలను, గీతలను నివారించడంలో సమర్థవంతంగా పోరాడగలవు. ఇది అకాల వృద్ధాప్యాన్ని కలిగించే స్వేచ్ఛా రాడికల్స్ - చర్మం పై దాడి చేయకుండా రక్షిస్తుంది, అందువల్ల మీరు మరింత ఆకర్షణీయమైన చర్మాన్ని పొందగలరు. 4. మొటిమలతో పోరాడుతుంది జిడ్డు గల చర్మము మొటిమలకు, చర్మంపై తెరవబడి ఉన్న రంధ్రాలను మూసివేసేటట్లుగా దారితీస్తుంది. అరటిలో లెప్టిన్ అనబడే ప్రోటీన్లు ఉండటంవల్ల మొటిమలకు కారణమైన బ్యాక్టీరియాను చంపడానికి సహాయపడుతాయి. 5. డార్క్ స్పాట్స్ను నివారిస్తుంది వయసు ఆధారిత మచ్చలు, మొటిమలు గుర్తులు, పింపుల్ మార్కుల వంటి ఇతరాలు మీ చర్మాన్ని నిస్తేజంగా, నిర్జీవంగా ఉంచుతాయి. మీ ముఖంపై అరటిని ఉపయోగించడం ద్వారా డార్క్ స్పాట్స్ను తేలికగా నివారించగలరు. అలా కొంతకాలం పాటు అరటి ఉపయోగించడం వల్ల మీ ముఖము కోల్పోయిన కాంతిని తిరిగి పొందగలుగుతుంది. 6. రోజ్-వాటర్ వల్ల మీ చర్మానికి కలిగే ప్రయోజనాలు ఇది మొటిమలను నివారిస్తుంది . రోజు వాటర్ లో ఉండే అద్భుతమైన లక్షణాలు ముఖం నుండి అదనంగా ఉత్పత్తి అయ్యి మొటిమలకు కారణమైన శ్లేష్మమును తొలగిస్తుంది. మీ చర్మంపై మొటిమలు ఏర్పడటానికి కారణమయ్యే బ్యాక్టీరియాను ఈ రోజ్-వాటర్ చంపుతుంది. 7. మీ స్కిన్ను బాగా టోన్ చేస్తుంది చర్మ సంరక్షణ పద్ధతులలో టోనింగ్ అనేది అత్యంత ప్రధానమైనది. ఈ టోనింగ్ వల్ల మీ చర్మం నుంచి అధికంగా ఉత్పత్తి అయ్యే ఆయిల్ను ఉ దుమ్మును తొలగించడంలో సహాయపడుతుంది. అలాగే చర్మాన్ని ఎల్లప్పుడూ హైడ్రేట్గా ఉంచుతుంది. రోజ్-వాటర్ చర్మము చేస్తుంది. 8. మీ చర్మాన్ని హైడ్రేట్గా ఉంచుతుంది టోనర్లు మీ చర్మాన్ని పొడిగా మారుస్తాయని మీరు వినే ఉంటారు. మీరు మీ చర్మంపై స్వచ్ఛమైన రోజ్వాటర్ వంటి తేలికైన పదార్థం కాదు.

# మెరిసే చర్మం కోసం ఆలోవెరా, పాల మీగడ ఫేస్ మాస్క్

ప్రతిఒక్కరికీ కాంతివంతమైన చర్మం కావాలనే ఉంటుంది. కానీ కాంతివంతమైన మెరిసే చర్మం కావాలంటే సరైన సంరక్షణ, ఎండ నుంచి,కాలుష్యం నుంచి, పాడవుతున్న వాతావరణం నుంచి రక్షణ అవసరం. మెరిసే చర్మం కోసం ఆలోవెరా ఇంకా పాల మీగడ కలిపి వాడాలని ప్రత్యేకంగా చాలామంది చర్మనిపుణులు సూచించారు. మేము ఈ అద్భుతమైన పదార్థాలు కలిసివుండే ఒక సూపర్ ఫేస్ ప్యాక్ తో మీ ముందుకు వచ్చాం. ఇది వాడి మీ పర్ఫెక్ట్ చర్మాన్ని పొందండి. మనం అందులోకి వెళ్ళేముందు మీరు ఇప్పటికే ఆలోవెరా,పాలమీగడ ప్రత్యేకత ఏంటి అని ఆలోచిస్తున్నారు, కదా?ఆయుర్వేదంలోనే కాక అనేక పుస్తకాలలో కూడా ఈ పదార్థాలు అందాన్ని పెంచుతాయని తెలపబడ్డాయి. విడివిడిగా కూడా ఈ పదార్థాలు మీ చర్మం అందంగా ఉండటంలో చాలా సాయపడతాయి. అయితే మనం ఆలోవెరా, పాలమీగడ ఫేస్ ప్యాక్ మన చర్మం కాంతివంతంగా మారటానికి, అందాన్ని నిలిపివుంచటానికి ఎందుకంత ప్రత్యేకమో మొదటగా తెలుసుకుందాం. ఆలోవెరా లాభాలు ఆలోవెరా చాలా లాభాలనిచ్చే, ఉపయోగపడే మొక్కల్లో ఒకటి. ఇది మీ రక్తప్రసరణను, జీర్ణశక్తిని మెరుగుపర్చటమేకాక మీ శరీరంలో విషాలను కూడా తొలగిస్తుంది. ఉన్న చాలా లాభాలలో ఆలోవెరా యొక్క చర్మాన్ని బాగుచేసే, ఉపశమనపర్చే గుణం ప్రసిద్ధి చెందింది. ఆలోవెరా ముఖ్యంగా కమిలిపోయిన చర్మం, మంటల వల్ల గాయాలు, అలర్జీలు, మంట, మొటిమలని నయం చేయటంలో ఉపయోగపడుతుంది. ఈ లాభాలనిచ్చే మొక్క చాలామంది ఇళ్ళ పెరట్లో లేదా పూల కుండీలలో కన్పిస్తుంది.చాలా సులభంగా వాడగలిగే దీని ప్రొసీజర్ ఫేసు మాస్కులుగా మొటిమలను తగ్గించి, ఎటువంటి వాపులకైనా, చర్మానికి నొప్పికైనా, మంటకైనా ఉపశమనం కలిగిస్తుంది. పాల మీగడ లాభాలు పాలపై కట్టే మందపాటి పసుపు రంగు కొవ్వు,ప్రొటీన్ పొరలా ఏర్పడే తెట్టును మీగడ అంటారు. ఈ మీగడను సాధారణంగా తీసేస్తారు, పంచదారతో కలుపుకుని లేదా నేరుగా తినేస్తారు, లేదా వంటల్లో వాడతారు. పాల మీగడను చాలా రుచికరమైన వంటలలో, స్వీట్లలో భాగంగా వాడతారు. మన వంటిల్లే



కాకుండా, పాల మీగడకి అందాల పనుల్లో చాలా ముఖ్య పాత్ర ఉంది. ఆయుర్వేదంలో చాలా శతాబ్దాలుగా భారతీయ స్త్రీలకి దీన్ని అందం కోసం సూచించారు. నిజానికి పసుపు, సున్నిపిండుల తర్వాత పాల మీగడే చర్మ సమస్యలన్నిటికీ, అందంకు ప్రభావవంతమైన సరైన చిట్కాగా సూచించబడింది. నిద్ర వేళల్లో ఆత్మ ప్రయాణం, ఏం జరుగుతుందో తెలుసా: సంతోషకరమైన జంటలు ఎట్టి పరిస్థితుల్లోనైనా దూరంగా ఉండాల్సిన అలవాట్లు ఒకే గోత్రం ఉన్న అమ్మాయిని చేసుకుంటే ఆ విషయంలో సమస్య వస్తుంది.. సగోత్రీకులు పెళ్లి చేసుకోకూడదు ఈవజీబిబీతీవట ఖనీబబిబ ఆలోవెరా, పాలమీగడ మాస్క్ చర్మాన్ని హీల్ చేసే గుణం,యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలుండే ఆలోవెరాను మనవైపు చాలా సంప్రదాయ పద్ధతుల్లో,చాలా కాలంగా వైద్యంలో వాడుతూ వస్తున్నారు. నిజానికి, ఆలోవెరాను కేవలం నేరుగా కాలిన చర్మంపై రాసేస్తే చిన్న రకం కాలిన గాయాలు తగ్గిపోతాయి. ఈ అద్భుతమైన ఆలోవెరా మీ కమిలిన చర్మం, గుర్తులు, ఇంకా మీ మొటిమలు కూడా తగ్గించటంలో సాయపడుతుంది. ఆలోవెరా జెల్ ను మాత్రమే వాడితే సున్నితమైన చర్మం ఉన్న వారికి చర్మం ఎండిపోయినట్లుగా మారిపోతుంది. అందుకని దీన్ని మరింత ఉపశమనాన్నిచ్చే, ఎక్కువ తేమను ఇచ్చే పాలమీగడతో కలిపాం. పాల మీగడతో ఉండే క్రీంలో తేమగా, పోషణనిస్తూ ఉండి, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి చర్మానికి తేమనిచ్చి మీ చర్మాన్ని ఫర్ఫెక్ట్ గా, అందంగా తయారుచేసి వస్తుంది.




# చరణ్ 'పెద్ది'.. ఈ సారి చాలా తొందరగానే..



టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్ ప్రస్తుతం పెద్ది సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. రీసెంట్ గా సంక్రాంతికి గేమ్ ఛేంజర్ మూవీతో వచ్చిన చరణ్.. అనుకున్నంత స్థాయిలో మెప్పించలేకపోయారు. దీంతో ఇప్పుడు పెద్ది మూవీపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఉప్పెన ఫేమ్ డైరెక్టర్ బుచ్చిబాబు సనా దర్శకత్వం వహిస్తున్నారు. చరణ్ ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకుంది. మూవీపై హైప్ క్రియేట్ చేసింది. ఆ తర్వాత ఇటీవల గ్లింప్స్ రిలీజ్ డేట్ ను మేకర్స్ ఖరారు చేశారు. ఏప్రిల్ 6వ తేదీన రిలీజ్ చేస్తున్నట్లు తెలిపారు. శ్రీరామనవమి కానుకగా మేకర్స్ సందడి చేయనున్నారు. ఉగాది స్పెషల్ గా ఆ చిన్న అప్డేట్ ఇచ్చి అందరినీ ఖుషీ చేశారు మేకర్స్. ఆ సమయంలో రామ్ చరణ్ గాల్లోకి ఎగిరి ఏదో ఆటకు బరిలో దిగుతున్నట్లు ఉన్న పోస్టర్ రిలీజ్ చేయగా.. అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. పోస్టర్.. చాలా ఇంట్రెస్టింగ్ గా ఉందని నెటిజన్లు, సినీ ప్రియులు, అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. అయితే ఇప్పుడు సోషల్ మీడియాలో కొత్త చర్చ మొదలైంది. పెద్ది మూవీ షూటింగ్ కొద్ది రోజుల క్రితమే స్టార్ట్ అయిన విషయం తెలిసిందే. అలా షూటింగ్ స్టార్ట్ అయిన 135 రోజులకే సినిమా గ్లింప్స్ రానుంది. దీంతో ఇప్పుడు ఆ విషయం నెట్టింట వైరల్ గా మారగా.. నెటిజన్లు చరణ్ గత సినిమాల కోసం డిస్కస్ చేసుకుంటున్నారు. చరణ్ రీసెంట్ గా చేసిన గేమ్ ఛేంజర్ మూవీ గ్లింప్స్.. షూటింగ్ మొదలైన 1114 రోజుల తర్వాత రిలీజ్ అయింది. అంతకుముందు ఆయన నటించిన ఆర్ఆర్ఆర్ మూవీ గ్లింప్స్.. చిత్రీకరణ స్టార్ట్ అయిన 494 రోజుల తర్వాత విడుదలైంది. ఇప్పుడు పెద్ది సినిమా గ్లింప్స్ మాత్రం.. చాలా త్వరగా వస్తుందనే చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. దాని బట్టి చూస్తే పెద్దిపై అటు చరణ్.. ఇటు మేకర్స్ ఎంతలా ఫోకస్ పెట్టారో క్లియర్ గా తెలుస్తోంది. వచ్చే ఏడాది వేసవి కానుకగా సినిమాను రిలీజ్ చేసే యోచనలో మేకర్స్ ఉన్నారని సమాచారం. రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా.. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ సహా పలువురు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్ బ్యానర్లు గ్రాండ్ గా నిర్మిస్తున్నాయి.

# పాన్ ఇండియా సినిమాల రిలీజ్ కష్టాలు!

ఒకే భాషలో సినిమాను విడుదల చేస్తే పోటీ గురించి ఎక్కువ ఆలోచించాల్సిన అవసరం ఉండదు. పెద్ద సినిమాలు, క్రేజ్ ఉన్న సినిమాల మేకర్స్ ఇండస్ట్రీలో లోకల్‌గా చర్చించి సోలో రిలీజ్‌కి ప్లాన్ చేస్తారు. కానీ భారీ పాన్ ఇండియా సినిమాలకు అన్ని భాషల్లో సోలో రిలీజ్ లభించడం కష్టంగా ఉంది. ఉదాహరణకు టాలీవుడ్ స్టార్ హీరో పాన్ ఇండియా సినిమాకు తెలుగు రాష్ట్రాల్లో సోలో రిలీజ్ దక్కే అవకాశం ఉంటుంది. కానీ ఇతర భాషల్లో సోలో రిలీజ్ కావాలంటే కష్టమే. కనుక ఇతర భాషల సినిమాలతో పోటీగానే పాన్ ఇండియా సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. ఆ పోటీలో కొన్ని సినిమాలు నిరాశను మిగిల్చితే కొన్ని సినిమాలు హిట్ టాక్‌తో అక్కడ ఇక్కడ అన్ని చోట్ల సక్సెస్ సొంతం చేసుకుంటున్నాయి. పాన్ ఇండియా సినిమాల విడుదల తేదీ విషయంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా ఏదో ఒక భాషలో పోటీ తప్పడం లేదు. సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందిన 'కూలీ' సినిమా విడుదల తేదీ విషయంలో కన్ఫ్యూజన్ నెలకొంది. ఆగస్టులో సినిమాను విడుదల చేసేందుకు గాను నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారని ఆమధ్య వార్తలు వచ్చాయి. అయితే ఆ సమయంలోనే హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న 'వార్ 2' సినిమా విడుదల కాబోతుంది. ఆగస్టు 14న వార్ 2 విడుదల కానున్నట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది. వార్ 2 షూటింగ్ ముగింపు దశకు వచ్చింది. కనుక ఆగస్టులో విడుదల చేయాలనే పట్టుదలతో ఉన్నారు. 'వార్ 2' సినిమా ఆగస్టులో విడుదలైతే 'కూలీ' సినిమా విడుదల ఎప్పుడు అనేది క్లారిటీ లేదు. ఒకవేళ వార్ 2 సినిమా ఆగస్టు నుంచి తప్పుకుంటే ఆ తేదీకి రావాలని భావిస్తున్నారు. ఒక వైపు రజనీకాంత్ కూలీ సినిమా మేకర్స్ విడుదల విషయంలో సందిగ్దంలో ఉంటే మరో వైపు సూపర్ స్టార్ శివరాజ్ కుమార్, ఉపేంద్ర నటిస్తున్న '45' సినిమాను ఆగస్టులో విడుదల చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. కేవలం కన్నడంలో మాత్రమే కాకుండా హిందీ, తెలుగు, తమిళ్, మలయాళంలోనూ సినిమాను రిలీజ్ చేసేందుకు గాను రెడీ అయ్యారు. ఇటీవల విడుదలైన టీజర్‌తో ఒక్కసారిగా అందరి దృష్టిని తమ వైపుకు తిప్పుకున్నారు. అంచనాలు భారీగా ఉన్న 45 సినిమా వస్తే కూలీ సినిమాకు పోటీ తప్పదు. బాలీవుడ్ మూవీ వార్ 2 ఉన్నప్పటికీ ఆగస్టులోనే అది కూడా 15వ తారీకు విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు. ముందుగానే వార్ 2 సినిమా విడుదల వాయిదాను 45 మేకర్స్ ఊహించారా లేదంటే కంటెంట్ పై నమ్మకంతో పోటీకి సిద్ధం అయ్యారా అనేది తెలియాల్సి ఉంది. కూలీ సినిమా సేఫ్ టైమ్‌లో విడుదల చేయాలని, పోటీ లేని సమయంలో విడుదల చేయాలని భావించి డేట్ ప్రకటించక పోవడంతో రంగంలోకి 45 దిగింది. ఇప్పుడు వార్ 2 విడుదల కాకున్నా కూడా '45' సినిమాతో పోటీ తీవ్రంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. ముందుగా డేట్‌ను ప్రకటించక



# ఊరిని కాపాడటం కోసం హీరో వెళ్తే.. హీరోయిన్ ఏం చేసింది

"నాకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గారంటే చాలా ఇష్టం. 'ఖుషి' నాకు బాగా నచ్చింది. ఎన్ని సార్లు చూశానో కూడా లెక్కలేదు. అలాగే, 'పుష్ప'రాజ్ అల్లు అర్జున్ కూడా ఇష్టమే అన్నారు హీరోయిన్ దివ్య భారతి . జీవీ ప్రకాష్ కుమార్ హీరోగా నటించడంతో పాటు నిర్మించిన సినిమా 'కింగ్స్టన్' . ఈ శుక్రవారం తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతోంది. ఇండియాలో ఫస్ట్ సి అడ్వెంచర్ థ్రిల్లర్ ఇది. ఇందులో దివ్యభారతి హీరోయిన్ గా నటించారు. 'బ్యాచిలర్' తర్వాత జీవీ ప్రకాష్ కుమార్ సరసన మరోసారి నటించారు. శుక్రవారం సినిమా విడుదల అవుతున్న సందర్భంగా మీడియాతో ముచ్చటించారు. 'మహారాజా'లో కనిపించింది కాసేపే అయినా నాకు మంచి గుర్తింపు వచ్చింది. ఆ సినిమా తెలుగులో కూడా బాగా ఆడింది. తమిళంలో ఎంత మంచి పేరు వచ్చిందో... తెలుగులోనూ అంతే మంచి పేరు వచ్చింది. ఆ సినిమాతో కంపేర్ చేస్తే ఇది చాలా డిఫరెంట్ మూవీ. ఇండియాస్ ఫస్ట్ సీ అడ్వెంచర్ థ్రిల్లర్ సినిమా. అందులోనూ జీవీ ప్రకాష్ కుమార్ నిర్మాతగా చేస్తున్న తొలి సినిమా 'కింగ్స్టన్'లో నేను నటించడం సంతోషంగా ఉంది. ఫస్ట్ నాకు ఆఫర్ వచ్చినప్పుడు ఆయన ఒక్కరే నిర్మాత. తర్వాత జీ స్టూడియోస్ వచ్చింది. సినిమా కోసం జీవీ ప్రకాష్ కుమార్ చాలా కష్టపడ్డారు. 'బ్యాచిలర్'లో నేను సిటీ గాళ్ రోల్ చేస్తే... 'కింగ్స్టన్'లో ఒక పల్లెటూరి అమ్మాయి రోల్ చేశారు. చేపలు పట్టడం ఆ ఊరి ప్రజల జీవనాధారం. సముద్ర తీరంలోని ఆ ఊరంతా మత్యకారులు ఉంటారు. వాళ్ళు సముద్రంలో చేపలు పట్టడానికి ఎందుకు వెళ్లడం మానేశారు? వాళ్ళకు ఉన్న శాపం ఏమిటి? దాన్ని హీరో హీరోయిన్లు ఏం చేశారు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. నాది హీరో గాళ్ ఫ్రెండ్ రోల్. ఊరిని కాపాడటం కోసం హీరో ప్రయత్నిస్తే హీరోయిన్ ఎలా సాయం చేసింది? అతనితో సముద్రంలో ఎందుకు వెళ్ళింది? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. 'కింగ్స్టన్'ను ఫ్రాంచైజీలో కూడా నా పాత్ర ఉంటుంది. తర్వాత పార్టుల్లో కూడా నా రోల్ కంటిన్యూ అవుతుంది. ఇందులో నేను యక్షన్ సీన్స్ చేశా. చాలా అరుదుగా ఇటువంటి క్యారెక్టర్లు లభిస్తాయి. ఫస్ట్ యాక్షన్ చేయడం కొంత థ్రిల్లింగ్ ఫీలింగ్. ఇందులో నేను రోప్ సీన్స్ చేశా. యాక్షన్ సీన్స్ చేయడం ఎంత కష్టం అనేది తెలిసింది. ఇటువంటి ఛాలెంజింగ్ ప్రాజెక్ట్ మరొకటి నాకు వస్తుందో లేదో తెలియదు. ఆల్రెడీ సినిమా చూశా. హ్యాపీగా ఉన్నాను. ఆడియన్స్ ఎప్పుడు సినిమా చూస్తారా? అని ఎగ్జైటెడ్ గా ఉన్నాను. తమిళంలో రెండు సినిమాలు చేశా. విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. తెలుగులో రెండు ప్రాజెక్ట్స్ డిస్కషన్లో ఉన్నాయి.




# బాలీవుడ్ స్టార్లు సెట్స్‌కి లేట్‌గా వస్తారు.. దక్షిణాది స్టార్లు గ్రేట్!

బాలీవుడ్ లో క్రమశిక్షణ తక్కువ. వారితో పోలిస్తే దక్షిణాదిన స్టార్లు, టెక్నీషియన్ల క్రమశిక్షణ ఎంతో గొప్పదని అక్కడి వారు చెబుతుంటారు. ఇప్పుడు ప్రముఖ వెటరన్ స్టార్ పూనమ్ థిల్లాన్ దక్షిణాదికి కితాబిచ్చారు. ఓ సినిమా కోసం కమల్ హాసన్ తో కలిసి నటించానని, ఆ మసయంలో తనకు అనూహ్య సంఘటన ఎదురైందని పూనమ్ గుర్తు చేసుకున్నారు. కమల్ హాసన్ తనను తిట్టారని ఈ వెటరన్ నటి గుర్తు చేసుకున్నారు. సహజంగానే తనకు షూటింగుకి ఆలస్యంగా వెళ్లే అలవాటు ఉంది. హిందీ చిత్రాల షూటింగుల సమయంలో అది అలవాటైంది. అగ్ర హీరోలు రాజేష్ ఖన్నా, శత్రుఘ్న సిన్హా లాంటి స్టార్లు సెట్స్ కి ఆలస్యంగా వస్తుండేవారని పూనమ్ థిల్లాన్ తెలిపారు. వారిని తాను కూడా అనుసరించి సెట్స్ కి ఆలస్యంగా వచ్చేదానిని అని తెలిపారు. అదే పద్ధతిలో సౌత్ లో ఓ సినిమా షూటింగ్ కోసం ఆలస్యంగా వెళ్లాను. నేను సెట్‌లో మొదటిసారి తిట్లు తిన్నాను... కమల్ హాసన్ నన్ను తిట్టారు. ఎందుకంటే నేను సెట్‌కి ఆలస్యంగా వచ్చాను అని తెలిపింది. రాజేష్ ఖన్నా, శత్రుఘ్న వంటి స్టార్లతో తాను పని చేసాను. వారంతా ఎప్పుడు అనుకుంటే అప్పుడు వచ్చేవారు. ఉదయం 7 గంటలకు రావాలి.. అని అడిగితే నాకు అర్థం కాదు. నేను ఉదయం 8 గంటలకే వచ్చేదానిని అని పూనమ్ చెప్పింది. ముంబైలో 30-45 నిమిషాలు ఆలస్యంగా రావడం పర్వాలేదు. నా సీనియర్లు అలానే చేసేవారు. దానివల్ల నేను స్వేచ్ఛ తీసుకోవడం అలవాటు చేసుకున్నాను! అని ఆమె గుర్తుచేసుకుంది. అయితే చెన్నైలో షూటింగ్ చేస్తున్న సమయంలో ఉదయం 7 గంటల షిఫ్ట్ కోసం రావాల్సి ఉండగా, ఉదయం 8 గంటలకు వచ్చానని, తాను ఆలస్యం కాలేదని భావించానని, కానీ కమల్ పక్కకు తీసుకెళ్లి బాగా తిట్టారు! అని తెలిపారు. నేను గుడ్ మానింగ్ చెప్పినా ఎవరూ స్పందించలేదు. గంభీరంగా కూచున్నారు. వారంతా ఉదయం 7 గంటల నుండి ఇక్కడే ఉన్నారు.. వాళ్ళ దగ్గర కార్లు లేవు.. దూరం నుండి వచ్చారు. లైట్‌మెన్లు, కెమెరామెన్లు టీమ్ అంతా... కాబట్టి వాళ్ళు తమ ఇంటి నుండి ఎప్పుడు బయలుదేరారో ఊహించుకోండి. వాళ్ళు ఉదయం 5 గంటలకు అంతకు ముందే నిద్రలేచి ఉంటారు.. మీరు 8 గంటలకు వచ్చారు. వాళ్ళంతా వేచి ఉన్నారు.. అది సరైనది కాదు! అని తిట్టారు. కమల్ అన్ని విషయాలు ఎంతో చక్కగా చెప్పడం ఆశ్చర్యం కలిగించింది. అంత పెద్ద స్టార్ ఆలస్యంగా రావొచ్చు.. కానీ ఆయన అలా చేయలేదు అని కూడా ప్రశంసించింది. దక్షిణాదిన సెట్లో టెక్నీషియన్లు కూడా ఎంతో మర్యాదగా నడుచుకుంటారని, స్టార్లు మందలిస్తే వారంతా శ్రద్ధగా ఉంటారని కూడా తెలిపింది. ఈ అనుభవం తనకు ఒక మేల్కొలుపు పిలుపు అని పూనమ్ చెప్పారు. అలాగే సెట్లో తనను చిత్రబృందం ఎంతో బాగా చూసుకున్నారని కూడా పూనమ్ థిల్లాన్ వెల్లడించింది. సాయంత్రం స్నాక్స్ వడ్డించినప్పుడు... మేము దానిని టిఫిన్ అని పిలుస్తాం. ఇడ్లీ, వడ, ఉత్తపం అని పిలుచుకుంటాం. నటులు మాత్రమే కాదు.. అందరూ దానిని తింటారు. దక్షిణాదిలో టెక్నీషియన్లను చాలా గౌరవిస్తారు! అని తెలిపింది.




# నిశ్శబ్దమే ప్రస్తుతానికి ఉత్తమ ఫార్ములా... నమ్రత ఇంట్రెస్టింగ్ కామెంట్!

ఎస్ ఎస్ ఎంబీ 29పై ఎలాంటి అంచనాలున్నాయి? అన్నది చెప్పాల్సిన పనిలేదు. మహేష్ హీరోగా రాజమౌళి దర్శకత్వంలో భారీ కాన్వాస్ పై తెరకెక్కుతోన్న చిత్రమిది. ఇప్పటికే సినిమా స్టోరీ ఏంటి? అన్నది లీకైంది. ఆఫ్రికన్ అడవుల నేపథ్యంలో సాగే అడ్వెంచర్ థ్రిల్లర్ ఇది. మహేష్ అడ్వెంచర్ పాత్రలో అదరగొడతాడని అంతా నమ్ముతున్నారు. మహేష్ నటన....రాజమౌళి మేకింగ్ తో ఈ సినిమా పాన్ ఇండియాని దాటి పాన్ వరల్డ్ నే షేక్ చేస్తుందని అంచనాలున్నాయి. అందుకు తగ్గట్టే జక్కన్న చిత్రాన్ని చెక్కుతున్నాడు. అయితే ఈ సినిమా గురించి రైటర్ విజయేంద్ర ప్రసాద్ మినహా ఎవరూ ఇంతవరకూ స్పందించలేదు. మహేష్ గానీ, రాజమౌళి గానీ ఆ ఫ్యామిలీకి సంబంధించి ఇంకెవరూ కూడా ఎలాంటి లీక్ ఇవ్వ లేదు. అయితే తాజాగా మహేష్ సతీమణి నమ్రతను ఈ సినిమా గురించి ఏదైనా మాట్లాడాల్సిందిగా కోరినప్పుడు? ఆమె ఇంట్రెస్టింగ్ లీక్ ఇచ్చారు. ఆమె సింపుల్ గా 'నిశ్శబ్దమే ప్రస్తుతానికి ఉత్తమ ఫార్ములా' అంటూ ముగించారు. దీంతో ఈ సినిమా విషయంలో నమ్రత ఎంత క్లారిటీగా ఉన్నారు? ఇంకెంత నమ్మకంగా ఉన్నారు? అన్నది అర్థమవుతుంది. మౌనం...సైలెన్స్ అన్నది ఎంత ప్రమాదకరంగా ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. మౌనం.. సైలెన్స్ ను దాటి బ్లాస్ట్ అయితే ఆ రిజల్ట్ ఊహకి కూడా అందదు. హిస్టరీలో నిలిచిపోతుంది. అలాంటి సినిమా మహేష్ - రాజమౌళి కాంబినేషన్లో వస్తుంది? అన్న హిట్ ను నమ్రత అందించారంటూ ఘట్టమనేని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఎస్ ఎస్ ఎంబీ 29 షూటింగ్లో ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవలే ఒడిశా షెడ్యూల్ పూర్తి చేసారు. ప్రస్తుతం ఫారిన్ షెడ్యూల్ కి సంబంధించి ఏర్పాట్లు జరుగుతున్నాయి. విదేశాల్లో మహేష్ సహా ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. ఇందులో ప్రియాంక చోప్రా జాయిన్ అవుతుందా? లేదా? అన్న దానిపై ఇంకా సరైన క్లారిటీ లేదు



# ఎర్ర కోకలో జిల్లనిపించిన ఎల్లీ

ఎల్లి అవ్రామ్ పరిచయం అవసరం లేదు. సోషల్ మీడియాల్లో నిరంతరం వేడెక్కించడం ఈ అమ్మడి హ్యాబిట్. అందమైన బికినీలు మోనోకినీల్లో ట్రీటిచ్చే ఎల్లీ ఈసారి పద్ధతిగా చీరకట్టులో కనిపించింది. ఎల్లీ రెడ్ హాలి శారీలో ముగ్ధమనోహరిని తలపిస్తోంది. ది చెర్రీ ఆన్ ది కేక్ లాగా అనిపించింది అంటూ ఎల్లీ ఈ ఫోటోషూట్ కి ట్యాగ్ ని ఇచ్చింది. అలాగే మరాఠీ ఇండస్ట్రీలో తన తొలి అవార్డును అందుకున్న సందర్భంగా ఈ భామ ఉబ్బితబ్బిబ్బయింది. నేను 12 సంవత్సరాల క్రితం బాలీవుడ్ డ్రీమ్‌తో ముంబైకి వెళ్లినప్పుడు, ఒక రోజు నేను మరాఠీ సినిమాలో కూడా నటిస్తానని, మరాఠీలో మాట్లాడతానని, డబ్బింగ్ చెబుతానని, తర్వాత దానికి గుర్తింపు లభిస్తుందని నాకు తెలియదు. చాలా కృతజ్ఞతగా ఉన్నాను అని ఎల్లీ చెప్పింది. ధన్యవాదాలు ముంబై మేరీ జాన్! అని కూడా అభిమానం చాటుకుంది. మరాఠీలో డెబ్యూ నటిగా రేడియో సిటీ ముంబై ఐకానిక్ అవార్డుకు ఎంపికైనందున కృతజ్ఞతతో ఎల్లీ ఇలా తన ఆనందం వ్యక్తం చేసింది. చెర్రీ అంటే ఆనందం .. నేను ఆ చిన్న చిరునవ్వును చూసినప్పుడు వావ్ అనిపిస్తుంది..చాలా అందంగా ఉంది పారో! అంటూ ఒక అభిమాని ఎల్లీపై ప్రేమను కురిపించాడు. తాజా లుక్ పై వ్యాఖ్యానిస్తూ.. ఎల్లీ చంపుతోంది.. మరిగిస్తోంది! అంటూ ఒక అభిమాని ఒకరు దీనిపై వ్యాఖ్యానించారు. మరికొందరు కామెంట్స్ విభాగంలో ఫైర్- హార్ట్ ఎమోజీలను షేర్ చేసారు. ప్రస్తుతం ఈ ఫోటోలు వేగంగా యువతరంలో షేర్ అవుతున్నాయి. కిస్ కిస్కో ప్యార్ కరూన్, గణపత్, గుడ్ బై, మలంగ్, కోయి జానే నా.. లాంటి చిత్రాల్లో నటించింది ఎల్లీ అవ్‌రామ్. ఆమె సల్మాన్ ఖాన్ వివాదాస్పద రియాలిటీ షో బిగ్ బాస్ 13లో కూడా పాల్గొంది. గత సంవత్సరం, ఎల్లి అవ్రామ్ హౌటర్‌ఫ్లైకి ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కన్యత్వానికి సంబంధించిన విషయాలను మాట్లాడి, సినీఇండస్ట్రీలో తన అనుభవాలను గురించి ఓపెనైంది. పరిశ్రమలోని ఒక వ్యక్తిని కలిసినప్పుడు.. అతడు తన కన్యత్వం గురించి నిర్మొహమాటంగా అడిగిన సంఘటన గురించి ఎల్లీ వెల్లడించింది.



# ఇప్పపువ్వు లడ్డూ మాట.. దాని ప్రయోజనాలేంటో తెలుసా?



ఆదిలాబాద్‌లోని ఉట్నూర్ ప్రాంతంలో, 'భీమ్ బాయి ఆదివాసీ మహిళా సహకార్ సంఘ్' అధ్యక్షురాలు కుమ్ర భాగుబాయి నాయకత్వంలో 12 మంది మహిళలు 'ఆదివాసీ ఆహార్' అనే కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఈ ఇప్పపువ్వు లడ్డూలను తయారు చేసి విక్రయిస్తుంటారు. ఆదివాసీ మహిళల కృషిని, వారు తయారుచేసిన పోషకమైన లడ్డూలను ప్రధానమంత్రి మోదీ ప్రశంసించారు. ఇది వారి స్వయం ఉపాధికి ఉదాహరణ మాత్రమే కాదు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మెచ్చిన లడ్డూ.. అలాంటి ఇలాంటి లడ్డూ కాదు.. పోషకాల బాండగారం. మహిళల రక్తహీనతను దూరం చూసి ఆరోగ్య ప్రదాయినిగా నిలుస్తున్న లడ్డూ అది. నిన్న మొన్నటివరకు మత్తెక్కించే సారాయిగా ఆదివాసీ గూడాలు, తండాలను గమ్మత్తుకు గురి చేసిన ఆ లడ్డూ ముడిసరుకు ఇప్పుడు ఆరోగ్య దాతగా మారి భారత ప్రధానమంత్రి ప్రశంసలు అందుకుంది. ఆ లడ్డూ కథా కమామిసి తెలుసుకోవాలంటే అడవుల జిల్లా ఆదిలాబాద్ కు వెళ్లాల్సిందే..! ఇప్పపువ్వు.. వేసవి కాలంలో మాత్రమే లభించే ప్రత్యేకమైన పువ్వు. ఈ పువ్వు ఆదివాసీలకు ఆర్థిక వనరుగా మారి జీవనోపాదినిస్తోంది. గత దశాబ్దం క్రితం ఈ ఇప్పపూలతో నాటు సారా తయారుచేసే వారే గిరిజనులు. ప్రభుత్వం సహయ సహకారాలు అందించడంతో గిరిజన మహిళల రక్తహీనతను తగ్గించేందుకు ఇప్ప పువ్వుతో లడ్డూలను తయారు చేసేందుకు ముందుకొచ్చారు ఆదివాసీ గిరిజన మహిళలు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రంలో దేశంలోనే తొలిసారిగా 2020లో పైలట్ ప్రాజెక్టు కింద భీంబాయి సహకార సంఘం పేరిట ఇప్పపువ్వు లడ్డూల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో 1,845, కుమురం భీం అసిఫాబాద్ జిల్లాలో 817 మంది గిరిజన గర్భిణులకు ఈ ఇప్పపువ్వు లడ్డూలను అధికారులు అందించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆశ్రమ స్కూళ్లలో చదువుతున్న గిరిజన విద్యార్థినులకు ఈ లడ్డూలను సరఫరా చేస్తున్నారు. అధికారులు నెలకు దాదాపు 20 క్వింటాళ్ల ఇప్పపువ్వు లడ్డూలను భీంబాయి సంఘం నుంచి కొనుగోలు చేసి విద్యార్థినులకు అందిస్తున్నారు. మన్ కీ బాత్‌లో ఈ విషయాన్ని మోదీ ప్రస్తావించడంతో సర్వత్ర ఇప్పపువ్వు లడ్డూ చర్చనీయాంశమైంది. ఆదిలాబాద్ జిల్లా సోదరీమణులు ఇప్పపువ్వుతో కొత్త ప్రయోగం చేశారన్నారు మోడీ. రకరకాల వంటలు చేస్తున్నారని.. వీటిని ప్రజలు చాలా ఇష్టంగా తింటున్నారని%ౌ% వారి వంటల్లో ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయం, కమ్మదనం కనిపిస్తుందని ప్రదాని మోదీ ప్రశంసించారు. ప్రధాని ప్రశంసించడంపై భీంబాయి ఆదివాసీ మహిళా సంఘం అధ్యక్షురాలు కుమ్ర భాగుబాయి, ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో పరిశ్రమను విస్తరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఇప్పపువ్వుతో తయారు చేస్తున్న లడ్డూలను గిరిజన గర్భిణులు, బాలింతలు, రక్తహీనతతో బాధపడుతున్న వారికి కూడా అందజేస్తున్నారు. ఒక లడ్డూ 20 గ్రాముల బరువుంటుండగా.. కిలో లడ్డూల ధర రూ.300గా నిర్ణయించారు. కిలో లడ్డూ తయారీకి 400 గ్రాముల ఇప్పపువ్వులు, 190 గ్రాముల బెల్లం, 190 గ్రాముల పల్లీలు, 190 గ్రాముల నువ్వులు, 30 గ్రాముల కిస్మిస్, మంచి నూనెను కలిపి తయారు చేస్తారు. లడ్డూల తయారీ కోసం ముందుగా ఇప్పపువ్వును సేకరిస్తారు. సేకరించిన ఇప్పపువ్వును ఆరుబయట ఎండలో ఆరబెడతారు. ఆ తర్వాత వాటిని నూనెలో వేయిస్తారు. వేయించిన నువ్వులు, పల్లీలను దానికి జత చేసి చల్లబడ్డాక బెల్లం కూడా కలుపుతారు. ఈ పదార్థాలతో పాటు కిస్మస్, యాలకులు, మిరియాలపొడి కలిపి ఉండలుగా చుట్టి లడ్డూలు తయారు చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని ఎక్స్ రోడ్ లో ఆదివాసి ఆహారం పేరిట ఆదివాసీ మహిళలు ఇప్పపువ్వు లడ్డు తయారీ కేంద్రాన్ని నడిపిస్తున్నారు. భీంబాయి ఆదివాసీ మహిళ సహకార సంఘం అధ్వర్యంలో ఈ లడ్డూ కేంద్రాన్ని 12 మంది ఆదివాసీ మహిళలు కలిసి నడిపిస్తున్నారు. టీం లీడర్ గా కుమ్ర భాగుబాయి దీన్ని ముందుకూ తీసుకెళ్తున్నారు. గత ఐదేళ్ల కిందట అప్పటి జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్ ఈ లడ్డూ కేంద్రానికీ సహకారం అందించారు. దీంతో ఆదివాసీ మహిళలు స్వయం ఉపాధిని పొందుతూ ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసి మహిళలలు నెలకొంటున్న రక్త హీనత సమస్యను సైతం దూరం చేస్తున్నారు. ఇప్పపువ్వు ఈ వేసవిలో వస్తుంది. వేసవిలో లభించే ఈ ఇప్పపువ్వులను ఆదివాసి మహిళలు వేకువజామున వెదురుబుట్టలలో సేకరించి ఇంటికి తీసుకొచ్చి ఎండలో ఆరబెట్టి ఈ ఇప్ప పూలతో రక రకాల వంటకాలు తయారు చేసుకొని తింటారు. ఈ ఇప్పపువ్వులను లడ్డు కేంద్రానికి సైతం విక్రయిస్తూ ఆదివాసీ మహిళలు ఉపాధిని సైతం పొందుతున్నారు. ఈ లడ్డులను ఆర్డర్లు ఉన్న చోట బాక్సులలో పెట్టి విక్రయిస్తున్నారు. ఈ లడ్డు తినడానికి ఎంతో కమ్మగా రుచికరంగా ఉంటుంది. ఈ రుచికరమైన ఇప్ప పువ్వు లడ్డులను తింటే మంచి బలం వస్తుంది, ఆరోగ్యానికి ఎంతో బాగుంటుంది. ముఖ్యంగా మహిళలకు ఉన్న రక్త హీనత సమస్య బాగుపడుతుంది. ఈ లడ్డూ తింటే రక్తం వృద్ధి చెందుతుంది. ఆదివాసీ మహిళల స్వయం కృషిని అభినందిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పలు సంస్థలు అవార్డులను సైతం అందించారు. 2023లో ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆది మహోత్సవ్ నేషనల్ ట్రైబల్ ఫెస్టివల్ కార్యక్రమంలో.. స్కిల్ డెవలప్‌మెంట్.. ఇక్రిశాట్, జిల్లా కలెక్టర్ ఐటిడిఎ పిఓలు అవార్డులను అందజేశారు. ఇదే విషయాన్ని ఉగాది పర్వదినం సందర్భంగా ప్రదాని నరేంద్ర మోదీ ఇప్పపువ్వు లడ్డూపై ప్రశంసలు కురిపించారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం తరఫున జారండ్ రాష్ట్రానికి వెళ్లి ఇప్పపువ్వు లడ్డు వంటకాల తయారీ గురించి అక్కడి ప్రజలకు అవగాహన కలిగించారు భీంబాయి సంఘం సభ్యులు. ఇప్పపువ్వులతో శరీరానికి ఎంతో మేలని, ఈ లడ్డు తినడం వల్ల కండరాలు బలంగా ఉండడంతో పాటు మోకాళ్ళ నొప్పులు రక్తహీనత మొదలైన వ్యాధులను నియంత్రిస్తుందని రక్తం వృద్ధి చెందుతుందని ఇక్రిశాట్ పరిశోధనలోను వెల్లడైందని తెలిపారు. ఆదివాసీ మహిళల కృషిని, వారు తయారుచేసిన పోషకమైన లడ్డూలను ప్రధానమంత్రి మోదీ ప్రశంసించారు. ఇది వారి స్వయం ఉపాధికి ఉదాహరణ మాత్రమే కాదు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఆదిలాబాద్‌కు చెందిన ఈ గిరిజన మహిళల విజయగాథ స్థానిక వనరులను ఉపయోగించడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను ఎలా సృష్టించవచ్చో, సమాజంలో సానుకూల మార్పును ఎలా తీసుకురావచ్చో చూపిస్తుందని ప్రధాని మోదీ కొనియాడారు.

# యూపీఐ, ఆదాయపు పన్ను నుండి బ్యాంకుల వరకు.. ఏప్రిల్ 1 నుండి అనేక నియమాలు మార్పు!




మార్చి నెల ముగిసింది. ఏప్రిల్ నెల వచ్చేస్తోంది. అయితే ఏప్రిల్ 1 నుండి అనేక నియమాలు అమలు కానున్నాయి. ఇది మీ జేబుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఈ మార్పులలో క్రెడిట్ కార్డులకు సంబంధించిన అప్‌డేట్‌లు, పొదుపు ఖాతాలకు సంబంధించిన నియమాలు, ఏటీఎంల నుండి డబ్బు ఉపసంహరించుకునే ఛార్జీలు, అనేక ఇతర మార్పులు ఉన్నాయి. మీరు ఈ ముఖ్యమైన మార్పులను విస్మరిస్తే, తరువాత మీరు నష్టాలను చవిచూడాల్సి రావచ్చు.

1 గ్యాస్ ధరలు:

నిత్యావసర వస్తువుల్లో ఒకటైన గ్యాస్ సిలిండర్ ధరలు అంతర్జాతీయ ముడి చమురు ధరలపై ఆధారపడి ఉంటాయి. ఈ ధరలను ప్రతి నెల ఒకటో తేదీన సవరిస్తుంటారు. ప్రతి నెలా 1వ తేదీ రాగానే ధరలు తగ్గుముఖం పడతాయోమోనని సామాన్య ప్రజలు కొండంత ఆశతో ఎదురుచూస్తారు. అయితే ఏప్రిల్‌లో 1న గ్యాస్ ధరల్లో మార్పులు ఉండే అవకాశం ఉంది.

2.డెబిట్ కార్డులో మార్పు:

నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏప్రిల్ 1, 2025 నుండి అమలు చేయనున్న రూపే డెబిట్ సెలెక్ట్ కార్డ్‌కు సంబంధించి పెద్ద మార్పులు చేయబోతోంది. ప్రజల ఆధునిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్డును రూపొందించారు. ఇందులో ప్రయాణం, ఫిట్‌నెస్, వెల్నెస్, ఇతర అవసరాలు కూడా ఉన్నాయి. విమానాశ్రయ లాంజ్ యాక్సెస్, బీమా కవర్‌కు సంబంధించిన మార్పులు కూడా ఉంటాయి.

3. బ్యాంకు కనీస బ్యాలెన్స్:

ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇతర బ్యాంకులు కూడా తమ కనీస బ్యాలెన్స్ నియమాలను మార్చబోతున్నాయి. ఖాతాలో నిర్వహించాల్సిన కనీస బ్యాలెన్స్ మీ ఖాతా ఉన్న సెమీ అర్బన్, గ్రామీణ లేదా నగరంపై ఆధారపడి ఉంటుంది. నిర్దేశించిన కనీస బ్యాలెన్స్‌ను నిర్వహించనందుకు మీరు జరిమానా చెల్లించాల్సి రావచ్చు.

4. పాజిటివ్ పే సిస్టమ్ అమలు:

లావాదేవీ భద్రతను పెంచడానికి, అనేక బ్యాంకులు పాజిటివ్ పే సిస్టమ్‌ను ప్రవేశపెడుతున్నాయి. రూ.5,000 కంటే ఎక్కువ చెక్కు చెల్లింపులకు ఈ వ్యవస్థకు ధృవీకరణ అవసరం. ప్రాసెస్ చేయడానికి ముందు కస్టమర్లు చెక్ నంబర్, తేదీ, చెల్లింపుదారు పేరు, మొత్తం వంటి వివరాలను నిర్ధారించాలి. తద్వారా మోసం, లోపాలను తగ్గించవచ్చు.

5. వడ్డీ రేట్లలో మార్పులు:

ఇది కాకుండా, చాలా బ్యాంకులు తమ ఎఫ్‌డీ, పొదుపు ఖాతాల వడ్డీ రేట్లను మార్చవచ్చు. సేవింగ్స్ ఖాతా వడ్డీ ఇప్పుడు ఖాతా బ్యాలెన్స్‌పై ఆధారపడి ఉంటుంది. అంటే అధిక బ్యాలెన్స్‌లు మెరుగైన రేట్లను అందిస్తాయి. డిజిటల్ విప్లవం తీసుకురావడానికి, బ్యాంకులు వినియోగదారులకు అందించే ఆన్‌లైన్, మొబైల్ బ్యాంకింగ్ సేవలను అప్‌గ్రేడ్ చేస్తున్నాయి.

6. బ్యాంకులు సహాయం:

కస్టమర్ల ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి అనేక బ్యాంకులు చాట్‌బాట్‌లను ఉపయోగిస్తున్నాయి. డిజిటల్ లావాదేవీలను మరింత సురక్షితంగా చేయడానికి, బయోమెట్రిక్ ధృవీకరణ, రెండు-కారకాల ధృవీకరణ వంటి సేవలు ఏప్రిల్ 1 నుండి సహాయంతో మరింత బలోపేతం చేయనున్నట్లు తెలుస్తోంది.

7. సవరించిన క్రెడిట్ కార్డ్ ప్రయోజనాలు:

ఫస్ట్ బ్యాంక్ వంటి ప్రధాన బ్యాంకులు తమ కో-బ్రాండెడ్ విస్తారా క్రెడిట్ కార్డులను మారుస్తున్నాయి. టికెట్ వోచర్లు, పునరుద్ధరణ ప్రోత్సాహకాలు, రివార్డులు వంటి ప్రయోజనాలు నిలిపివేయనున్నాయి. యాక్సిస్ బ్యాంక్ ఏప్రిల్ 18 నుండి ఇలాంటి మార్పులను అమలు చేస్తుంది. ఇది దాని విస్తారా క్రెడిట్ కార్డ్ హోల్డర్లను ప్రభావితం చేస్తుంది.

8. కార్ల ధరలు:

ఏప్రిల్ 1 నుండి అనేక ప్రధాన ఆటోమొబైల్ తయారీదారులు తమ కార్ల ధరలను పెంచుతున్నారు. మారుతి ధరలు 4 శాతం వరకు పెరుగుతున్నాయి. హ్యుందాయ్, మహీంద్రా, టాటా మోటార్స్, రెనాల్ట్, కియా వంటి కంపెనీలు 2 నుంచి 4 శాతం వరకు ధరలు పెంచవచ్చు.

9. జీఎస్టిలో ఎంఎఫ్ఎ నియమాలు:

ఏప్రిల్ 1 నుండి ఇన్‌పుట్ టాక్స్ డిస్ట్రిబ్యూటర్ సిస్టమ్ అమలు చేయనున్నారు. ఈ వ్యవస్థ కింద వ్యాపారాలు ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ కోసం నమోదు చేసుకోవడం తప్పనిసరి. గతంలో వ్యాపారవేత్తలకు నమోదు చేసుకోవాలా వద్దా అనే ఎంపిక ఉండేది. ఇప్పుడు ఒక వ్యాపారి దానిని ఉపయోగించకపోతే ఐటీసీ అందించరు. నిబంధనలను ఉల్లంఘిస్తే రూ.10,000 వరకు జరిమానా విధించవచ్చు.

10. టీడీఎస్ నిబంధనలలో కూడా మార్పులు:

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తర్వాత ఇప్పుడు ఏప్రిల్ 1, 2025 నుండి ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానున్నందున పన్ను మినహాయింపు, మూలం వద్ద పన్ను వసూలు నియమాలలో మార్పు రాబోతోంది.

# గ్రామీణ సాధికారత, ఆరోగ్య భారతదేశంగా మార్చడమే లక్ష్యం..!




పతంజలి భవిష్యత్తు ప్రణాళికలు స్వావలంబన, సంపూర్ణ ఆరోగ్యంపై దృష్టి సారించాయి. పతంజలి ఆయుర్వేదం రైతులు, మూలికా ఉత్పత్తిదారులు, స్థానిక చేతివృత్తులవారికి మద్దతు ఇవ్వడం ద్వారా దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహిస్తోంది. తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తోంది. అలాగే, యోగా, ఆయుర్వేద పరిశోధన కేంద్రాలను స్థాపించడం ద్వారా, పతంజలి ఆయుర్వేదాన్ని ప్రపంచ ఆరోగ్య వ్యవస్థలో ప్రభావవంతమైన వైద్య వ్యవస్థగా ఏర్పాటు చేస్తోంది. భారతీయ వెల్‌నెస్ పరిశ్రమలో పతంజలి ఆయుర్వేదం కొత్త విప్లవాన్ని తీసుకువచ్చింది. ఆయుర్వేదాన్ని ఆధునిక శాస్త్రంతో కలపడం ద్వారా ప్రపంచవ్యాప్త గుర్తింపును పొందింది. యోగా గురువు బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ నాయకత్వంలో పతంజలి ఆరోగ్యం, ప్రకృతివైద్య రంగంలో కొత్త కోణాలను స్థాపించడమే కాకుండా, స్వావలంబన భారతదేశాన్ని సృష్టించడంలో కూడా ఒక ముఖ్యమైన సహకారాన్ని అందించింది. పతంజలి ఆయుర్వేద భవిష్యత్తు ప్రణాళికలు స్వావలంబన, సమగ్ర ఆరోగ్యం, ఆవిష్కరణల ద్వారా భారతదేశాన్ని బలమైన, ఆరోగ్యకరమైన దేశంగా మార్చడానికి ప్రపంచ విస్తరణపై దృష్టి సారించాయి. పతంజలి ఆయుర్వేదం తన ప్రపంచవ్యాప్తంగా విస్తరణ ద్వారా ప్రాచీన భారతీయ వైద్య విధానాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందేలా చేస్తోంది. అమెరికా, యూరప్, ఆఫ్రికా, ఆసియాకు తన ఉత్పత్తుల ఎగుమతిని పెంచడం ద్వారా, పతంజలి అంతర్జాతీయ మార్కెట్లలో స్వదేశీ ఉత్పత్తులకు డిమాండ్‌ను బలోపేతం చేసింది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, అంతర్జాతీయ భాగస్వామ్యాలను ఉపయోగించి కంపెనీ తన ఉత్పత్తుల ప్రపంచవ్యాప్తంగా లభ్యతను నిర్ధారించుకుంది. దీంతో పాటు, యోగా, ఆయుర్వేద పరిశోధన కేంద్రాలను స్థాపించడం ద్వారా, పతంజలి ఆయుర్వేదాన్ని ప్రపంచ ఆరోగ్య వ్యవస్థలో ప్రభావవంతమైన వైద్య వ్యవస్థగా ఏర్పాటు చేస్తోంది. పతంజలి భవిష్యత్తు ప్రణాళికలు స్వావలంబన, సంపూర్ణ ఆరోగ్యంపై దృష్టి సారించాయి. పతంజలి ఆయుర్వేదం రైతులు, మూలికా ఉత్పత్తిదారులు, స్థానిక చేతివృత్తులవారికి మద్దతు ఇవ్వడం ద్వారా దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహిస్తోంది. తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తోంది. యోగా, సహజ జీవనశైలి, సమతుల్య పోషకాహారాన్ని ప్రోత్సహించడం ద్వారా, పతంజలి సమగ్ర ఆరోగ్య నమూనాను అభివృద్ధి చేస్తోంది. అంతేకాదు ఆయుర్వేద పరిశోధన, శాస్త్రీయ ఆధారాల ద్వారా దాని ఉత్పత్తుల నాణ్యత, ప్రభావం మరింత బలోపేతం అవుతోంది. ఆయుర్వేద ఉత్పత్తులను ఆధునిక శాస్త్రంతో కలపడం ద్వారా వాటి ప్రభావాన్ని పెంచడానికి పతంజలి తన తదుపరి వ్యాపార అధ్యాయంలో పరిశోధన, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోంది. టెలిమెడిసిన్, డిజిటల్ హెల్త్‌కేర్, బయోటెక్నాలజీ, పర్యావరణ అనుకూల ఉత్పత్తి ప్రక్రియల ద్వారా, కంపెనీ ఆరోగ్య సంరక్షణను మరింత ప్రభావవంతంగా అందుబాటులోకి తెస్తోంది. పతంజలి దీర్ఘకాలిక దార్శనికత భారతదేశ అభివృద్ధి లక్ష్యాలైన స్వావలంబన భారతదేశం, ఆరోగ్య భద్రత, గ్రామీణ సాధికారత స్థిరమైన అభివృద్ధితో పూర్తిగా ముడిపడి ఉంది. సేంద్రీయ వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ స్థాయిలో భారతీయ వైద్య వ్యవస్థను స్థాపించే ప్రయత్నాల ద్వారా, భారతదేశాన్ని ఆరోగ్యకరమైన, బలమైన, స్వావలంబన దేశంగా మార్చడంలో పతంజలి కీలక పాత్ర పోషిస్తోంది.

# దేశంలో ఏసీలకు పెరుగుతున్న డిమాండ్ పాత ఏసీల గుడ్‌బై చెప్పేలా కొత్త పాలసీ?



భారతదేశంలో ప్రస్తుతం ఎండలు దంచికొడుతున్నాయి. మధ్యాహ్న సమయంలో ప్రజలు ఎండదెబ్బకు బయటకు రావాలంటే భయపడుతున్నారు. అయితే ఇటీవల కాలంలో చాలా మంది ప్రజలు మండుతున్న ఎండల నుంచి రక్షణకు ఎయిర్ కండిషనర్స్ (ఏసీ)లను ఆశ్రయిస్తున్నారు. గతంలో సంపన్న వర్గాలకే పరిమితమైన ఏసీలు నేడు మధ్యతరగతి ప్రజల ఇళ్లల్లో కూడా కనిపిస్తున్నాయి. సాధారణంగా ఎలక్ట్రానిక్ వస్తువులు అంటేనే కొన్ని రోజులకు పాడైపోతాయి. అయితే వేసవి ప్రారంభానికి ముందు చాలా మంది పాత ఎయిర్ కండిషనర్‌ను మారుస్తూ ఉంటారు. అయితే ఇలా మార్చాలనుకునే వారికి ప్రభుత్వం ప్రత్యేక పథకం ప్రవేశపెట్టే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మీ వద్ద ఎనిమిది సంవత్సరాల కంటే పాత ఏసీ ఉంటే కొత్తది కొనడం ద్వారా మీరు కొంత ప్రయోజనం పొందవచ్చు. పాత ఏసీలను ఇంధన సామర్థ్యం గల 5-స్టార్ రేటింగ్ ఉన్న మోడళ్లతో భర్తీ చేయడానికి ప్రభుత్వం ప్రోత్సాహక పథకాన్ని పరిశీలిస్తోందని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రతిపాదన విద్యుత్ మంత్రిత్వ శాఖ నుంచి వచ్చింది. అలాగే ఈ స్కీమ్ ఇంచుమించు వాహన స్క్రాప్ విధానంలా ఉంటుంది.

ప్రోత్సహకాలు ఇవే

వినియోగదారులు తమ పాత ఏసీలకు రీసైక్లర్లకు విక్రయించి, సర్టిఫికెట్ పొందవచ్చు. అలాగే కొత్త 5 స్టార్ ఏసీలను కొనుగోలు చేయడం ద్వారా ప్రయోజనాన్ని పొందవచ్చు.

ఏసీ తయారీ కంపెనీల నుంచి ఎక్స్ఛేంజ్ డిస్కౌంట్లను ఇవ్వవచ్చు.

విద్యుత్ బిల్లులపై తగ్గింపులు కూడా పొందవచ్చు.

ఈ పథకం నాన్-స్టార్ ఏసీలను బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ 5 స్టార్ మోడళ్లతో భర్తీ చేయడం ద్వారా విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ స్కీమ్ 5 స్టార్ ఏసీల కొనుగోలును పెంచుతుంది. బ్లూ స్టార్, గోద్రేజ్, హావెల్స్ (లాయిడ్స్), ఎల్జీ, వోల్టాస్, ఓ'జనరల్, సామ్‌సంగ్ వంటి ప్రముఖ బ్రాండ్లు ఈ పథకంపై తమ అభిప్రాయాలను తెలియజేయాలని ప్రభుత్వం ఆహ్వానించింది. దేశంలో పెరుగుతున్న ఎండల కారణంగా చల్లదనం కోసం విద్యుత్ వినియోగం వేగంగా పెరుగుతోంది. 2023-24లో నగరాల్లో గంటకు 500 టెరావాట్ల విద్యుత్తును వినియోగించారు. దేశం మొత్తం వినియోగంలో దాదాపు మూడింట ఒక వంతుగా ఉంది. ఈ విద్యుత్‌లో దాదాపు 25 శాతం విద్యుత్‌ను కేవలం చల్లదనం కోసమే ప్రజలు వినియోగించారు. దేశంలో ఏసీ డిమాండ్ 2021-22లో 84 లక్షల యూనిట్ల నుంచి 2023-24 నాటికి 1 కోటి యూనిట్లకు పెరిగింది. బీఈఈ నివేదిక ప్రకారం 2017-18లో 8 శాతం ఇళ్లలో ఏసీలు ఉన్నాయి. ఇది 2027-28 నాటికి 21 శాతానికి, 2037-38 నాటికి 40 శాతానికి పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.

# జగన్ వైపే... అందరి చూపు కనీసం సపోర్ట్ చేయని కేడర్




**విజయవాడ :** వైసీపీలో అంతర్గత ప్రజాస్వామ్యం మాత్రమే కాదు.. ఐక్యత కూడా కరువేనా అంటే ఔననే సమాధానమే వస్తోంది..కారణమేంటని చూస్తే అందరి చూపు జగన్ వేపే.. ఒక కాకికి దెబ్బ తగిలితే వంద కాకులు వచ్చి మూగుతాయ్. అవి మూగ జీవాలైనా ఐకమత్యంలో టాప్ ప్లేస్ లో నిలుస్తాయి. అలాంటి కాకి ఫార్ములా మన పార్టీ లో లేదు ఏం చేద్దాం.. ప్చ్.. అంటూ తెగ ఫీలవుతున్నారట.. ఫ్యాను పార్టీ లీడర్లు.చిన్నా చితకా.. సాదా సీదా.. చోటా మోటా లీడర్ల ఆవేదన అయితే పర్లేదనుకోవచ్చు. కానీ, పార్టీలో ఒక వెలుగు వెలిగి ప్రస్తుతం.. కేసులు, అరెస్టులు, జైళ్ల పాలై సతమతమవుతున్న వారు.. తీవ్ర నిరాశా నిస్పృహలు వ్యక్తం చేస్తున్నారట. అధికారంలో ఉన్నపుడు కాదు లేనప్పుడు.. అందరం ఒక్కటే అన్న ఐక్యతారాగం ఆలపించాలి. కానీ ఇక్కడ జరుగుతున్నదేంటి? నాపేరు బికారీ నా దారి ఎడారీ అన్న ఆరున్నొక్క రాగాలు ఆలపించాల్సి వస్తోందని వీరు వాపోతున్నారట.అధికారంలో ఉన్నపుడు.. తెగ హగ్గులూ షేక్ హ్యాండ్లు ఇచ్చుకున్న ఈ లీడర్లు.. ఇప్పుడు ఎడమొహం పెడమొహం పెట్టుకోవడం మాత్రమే కాదు.. ఒకరికొకరు అసలు గుర్తు పట్టనట్టే వ్యవహరిస్తున్నారట. అప్పట్లో ఒళ్లంతా నోరు చేసుకుని.. ప్రతిదానికీ రియాక్టయిన కొడాలి వంటి వారు కూడా.. ఇప్పుడు పిన్ డ్రాప్ సైలెన్స్ మెయిన్ టైన్ చేస్తున్నారట. ఊద్యోగం ఊడింది. ఉన్నా లేనట్టే ఉందాం అన్న ధోరణిలోకి జారుకుంటున్నారటఎంత మాత్రం కంట్రోల్లో లేదట. ఇలా నోరున్నోళ్లు కూడా భయపడి.. మౌన ముద్రలోకి వెళుతుంటే.. ఇక సాదాసీదా లీడర్ల పరిస్థితి ఏమిటన్న ప్రశ్న వినిపిస్తోందట. అది నీతో అవినీతో. కష్టమో నష్టమో.. మన వాళ్లకంటూ ఒక దెబ్బ తగిలితే.. దాన్ని ఖచ్చితంగా ఖండించాలి. అలా జరిగి ఉండదన్న కామెంట్లు చేయాలి. కానీ గతంలో క్లోజ్ గా మూవ్ అయిన వారు కూడా ఇప్పుడు అంటీ ముట్టనట్టు వ్యవరిస్తున్నారట.ప్రస్తుతం అందరిలోకీ.. విడదల రజనీ వ్యవహారమైతే అత్యంత దారుణంగానే ఉందట. ఎంత మాత్రం ఆశాజనకంగా లేదట. అది ఆమె స్వయంకృతాపరాధమే కావచ్చు. కానీ ఒకే పార్టీలో ఉన్నాం. ఆ మాత్రం ఒకరికొకరం కోపరేట్ చేసుకోకుంటే ఎలా? ఇలాగేనా పార్టీలో బిహేవ్ చేసేదంటూ.. ఏకంగా ఆమె అనుచరులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. కొందరైతే.. విజయసాయిరెడ్డి ఇందుకేగా పార్టీ పదవులు, సభ్యత్వం వదిలి వెళ్లిపోయిందంటూ.. ఆయన ఉదంతాన్ని ఉదహరిస్తున్నారట.ఏంటీ ఒంటరి పోరాటాలు.. మాకు మేము పోరాడుకోడానికేనా పార్టీలో చేరిందంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. మరలాంటప్పుడు మేం పార్టీలో ఉంటే ఏంటి లేకుంటే, ఏంటి? అని వీరు తీవ్ర ఆగ్రహం వెళ్లగక్కుతున్నారటమొన్న కాకాని వ్యవహారంలో కూడా ఇలాగే జరిగిందనీ చెప్పుకొస్తున్నారట. మాజీ మంత్రిపై ఎఫ్ఐఆర్ నమోదైతే.. జిల్లాలో ఒక్క నాయకుడు కూడా రియాక్ట్ కాలేదు. పార్టీలో ఒకరిపట్ల మరొకరికి ఎంత సఖ్యత ఉందో దీన్నిబట్టీ చెప్పొచ్చంటున్నారట.ఇది ఒక విడదల రజనీ, కాకాని గోవర్ధన రెడ్డి వంటి ఒకరిద్దరి వ్యవహారం కాదనీ.. బోరుగడ్డ అనిల్ కావచ్చు, నందిగం సురేష్ కావచ్చు.. పార్టీ కోసం అంతగా గొంతు చించుకుని పని చేసిన వారికి మిగిలిందేంటి? అరెస్టులు, కేసులు, జైలు పాలు కావడం తప్ప? అంటూ తీవ్ర ఆవేదనా పూరిత స్వరంతో తమ ఆక్రోశమంతా వెళ్లగక్కుతున్నారట.వంశీ అరెస్టు సమయంలో జగన్ జైలుకు రాలేదా? మరింకేం కావాలంటూ కొందరు వీరిని ప్రశ్నిస్తుంటే.. ఇక్కడే తమకు కాలుతుందోని అంటున్నారట. ఆయనొక్కరు వస్తే సరిపోతుందా? ఒకరి పట్ల మరొకరికి కేరింగ్ ఏదీ? అన్న కోణంలో తీవ్ర నిరాశగా వీరు ఎదురు ప్రశ్నిస్తున్నారటజగన్ తన పార్టీ లీడర్లలో ఒకరి మధ్య మరొకరికి యూనిటీ ఉండేలా.. పార్టీని తయారు చేయలేదని ఎలాంటి భయం బెరుకూ లేకుండానే ఓపెన్ స్టేట్మెంట్లు ఇస్తున్నారట. అంతర్గత ప్రజాస్వామ్యం అసలే లేదని బాధ పడుతున్నారట. పార్టీని తీర్చి దిద్దిన విధానంలోనే లోపముందని మాట్లాడుకుంటున్నారట.ఒక వేళ ఎవరైనా యాక్టివ్ లీడర్లు.. పార్టీకి ఏదైనా మేలు చేయాలని ముందుకేస్తే.. వీరిపై క్రమశిక్షణ ఉల్లంఘన చర్యలు చేపడతారన్న భయంతో నిమ్మకుండి పోతున్నారట. దీంతో తమకు ఎందుకొచ్చిన గొడవలెమ్మని చోద్యం చూస్తుండిపోతున్నారట. ఇదంతా అధినేత జగన్ పార్టీని రన్ చేసే పద్ధతిలోని అతి ప్రధాన లోపమనీ.. తాము ఏమీ చేయలేమని వీరిలో వీరు భావిస్తున్నారట.మరి దీనికి పరిష్కారమేంటని అధిష్టానానికి దగ్గరగా ఉన్నవారు వీరిని ప్రశ్నిస్తున్నారట. అధినేత జగన్ జనంలోకి వెళ్లడం కాదు.. ముందు తమతో విస్తృతంగా భేటీ అయ్యి.. మా మనోగతం ఏంటో అడిగి తెలుసుకోవాలని వీరు చెప్పుకొస్తున్నారట. జగన్ మీడియా ముందు ఒకటీ అరా కామెంట్ల ద్వారా కార్యకర్తలను సంతృప్తి పరచలేరనీ వీరు ఖరాకండిగా చెప్పేస్తున్నారట. సింగిల్ లైన్ కామెంట్లతో తమలో ఒక భరోసా రాదనీ వీరు కుండబద్ధలు కొడుతున్నారట. ఎప్పుడైతే అధినేత నుంచి ఒక ఇన్ స్పిరేషన్ దొరుకుతుందో.. ఆటోమేటిగ్గా.. ఒకరిలో మరొకరికి యూనిటీ పెరుగుతుందని వీరు అధినేతకే ఎదురు పాఠాలు చెబుతున్నారట.మొన్నటికి మొన్న విజయసాయిరెడ్డి చేసిన మెయిన్ కంప్లయింట్ ఇదేనని వీరు ఉదహరిస్తున్నారట. జగన్ చుట్టూ ఒక కోటరీ ఏర్పడిందనీ.. దీంతో సామాన్య కార్యకర్త నుంచి విడుదల రజనీ వంటి నేతల వరకూ కూడా వీరు అడ్డుగోడల్లా నిలుస్తున్నారనీ.. దీంతో పార్టీలో అనైక్యత నానాటికీ పెరిగిపోతుందని వీరు అంటున్నారట. దీంతో ఎవరికి వారే- ఎమునా తీరే అన్న చందంగా తయారైందనీ కామెంట్ చేస్తున్నారట. జగన్ కూడా మమ అనిపించేస్తూ.. నెట్టుకొస్తున్నారనీ.. ఈ మూడు ముక్కలాటతో తమలో యూనిటీ వచ్చే పరిస్థితే లేదని వీరు తెగేసి చెబుతున్నారట.గతంలో టీడీపీ లీడర్లు అరెస్టయినపుడు.. కేసులు ఎదుర్కున్నపుడు.. ఆ పార్టీలోని ఎందరో లీడర్లు ముందుకొచ్చేవారు. ధర్నాలు, నిరసనలు నిర్వహించేవారు. వైసీపీకి ఎదురు తిరిగి అందరూ కలసి ఏకతాటిపై నిలిచేవారు. ఫలితంగా పార్టీ బలం ఎపాటిదో అప్పట్లో అందరికీ తెలిసేది. అంతే కాదు పార్టీలో, ఐక్యత ఎంత మేరకు ఉందో స్పష్టమయ్యేది కావాలంటే గతం తరచి చూసుకోమంటున్నారట.ప్రస్తుతం వైసీపీలో విడుదల రజనీ, కాకాని గోవర్ధన్ రెడ్డి, వల్లభనేని వంశీ విషయంలో.. వారికి వారు చేసుకుంటున్న ఒంటరి పోరాటం తప్పించి.. తమ వెంట పార్టీ ఉందన్న భరోసా ఎంత మాత్రం కనిపించడం లేదని వాపోతున్నారట. మరిప్పుడేం చేయాలి? అంటే అందరి చూపు అధినేత జగన్ వైపే మళ్లుతోందట. మరి చూడాలి అధినేత జగన్.. దేవుడు, ప్రజలే నా బలం అని మాత్రమే కాకుండా.. నాయకులు, కార్యకర్తలే నా సైన్యమన్న ధోరణిలోకి ఎప్పుడస్తే అప్పుడే పార్టీ తిరిగి పూర్వవైభం సాధిస్తుందన్న కామెంట్లు చేస్తున్నారట. జగనన్నకొకసారి బలగం సినిమా చూపించాలి. కాకి ఫార్ములా తెలియచేయాలన్న సెటైర్లు విసురుతున్నారట.

# విశాఖలో ఐసిసి చైర్మన్ పర్యటన



**విశాఖపట్నం :** విశాఖ అంతర్జాతీయ క్రికెట్ స్టేడి యంలో ఐసీసీ ఛైర్మన్ జైషాతో కలిసి ఢిల్లీ-హైదరాబాద్ మ్యాచ్ మంత్రి లోకేశ్ వీక్షించారు. అంతకు ముందు క్రికెట్ స్టేడియానికి చేరు కున్న మంత్రి లోకేశ్, ఐసీసీ ఛైర్మన్ జైషా, బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీలకు ఆంధ్ర క్రికెట్ అసోసియే షన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, ఇతర సభ్యులు ఘనస్వాగతం పలికారు. ఈ క్రమంలో మంత్రి లోకేశ్ను ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని శాలువాతో సత్కరించి మొమెంటో బహూకరిం చారు. అనంతరం రాష్ట్రంలో అంత ర్జాతీయ క్రికెట్ స్టేడియం ఏర్పాటుపై జైషాతో మంత్రి లోకేశ్ చర్చలు జరిపారు. స్టేడియం పునరుద్ధరణ, ఆధునీకరణను పురస్కరించుకుని ఐసీసీ ఛైర్మన్ జైషా, బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ, ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని చిన్నితో కలిసి మంత్రి లోకశ్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, ఎంపీ శ్రీ భరత్, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, మాజీ క్రికెటర్ చాముండేశ్వరినాథ్, బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా, భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్, ఏసీఏ సెక్రటరీ సానా సతీష్, ట్రెజరర్ దండమూడి శ్రీనివాస్, ఇతర ఏసీఈ అపెక్స్ మెంబర్స్ పాల్గొన్నారు.

## మదనపల్లెలో భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**మదనపల్లె :** పవిత్ర రంజాన్ పండుగను మదనపల్లెలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణ,రూరల్లోని ఈద్గాలవద్దకు సోమవారం ఉదయం7.30కే వెళ్లారు. నెల రోజులు ఉపవాస దీక్షలుచేపట్టిన ముస్లింలు, నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ పండుగను వాడవాడలా జరుపుకుంటున్నారు. పట్టణంలోని ముస్లింలు బెంగళూరుబస్టాండ్ నుంచి, వేలాదిమంది అల్లా హుఅక్బర్ అంటూ బెంగుళూరు రోడ్డులోని నక్కలదిన్నె ఈద్గాకు చేరుకుని ఆలింగనం చేసుకుని ప్రార్థనలు చేశారు..

# భారీగా తగ్గనున్న టోల్ చార్జీలు

**హైదరాబాద్ :** రవాణా మార్గాలు పెరిగిన తర్వాత రోడ్డు ప్రయాణాలు సరదా మారిపోయాయి. ప్రయాణ ధోరణి ప్రారంభమైనప్పటి నుండి, ప్రజలు మరింత ఎక్కువ రోడ్డు ప్రయాణాలు చేయడం ప్రారంభించారు. అయితే కారు తీసుకొని ప్రయాణం ప్రారంభించాలనుకుంటే, ముందుగా మ్యాప్ని చూసి, ఆ తర్వాత టోల్ ఎంత ఖర్చవుతుందో చూస్తాం. ఇటీవల టోల్ ట్యాక్స్ చూసిన తర్వాత, కొన్నిసార్లు మన ప్లాన్లను కూడా రద్దు చేసుకుంటాం. అయితే కేంద్ర సర్కార్ నిర్ణయంతో భారీగా టోల్ ట్యాక్స్లు తగ్గాయి. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలను కలిపే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి ఊరట లభించింది. వాహనాలకు టోల్ ట్యాక్స్ తగ్గిస్తూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్-విజయవాడ హైవేపై ఏప్రిల్ 1 తెల్లవారుజాము నుంచి అమలులోకి రానున్నాయి.హైదరాబాద్-విజయవాడ మార్గంలోని 65 జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలకు టోల్ ట్యాక్స్ తగ్గిస్తూ ఎన్హెచ్ఏఐ నిర్ణయం తీసుకుంది. తగ్గిన టోల్ట్యాక్స్ ఏప్రిల్ 1 నుంచి అమలులోకి రానున్నాయి. తెలంగాణలో చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, ఆంధ్రప్రదేశ్లోని నందిగామ సమీపంలోని చిల్లకల్లు టోల్ప్లాజాల ద్వారా ప్రస్తుతం టోల్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. అత్యధికంగా పంతంగి టోల్ ప్లాజా వద్ద కార్లు, జీపులు, వ్యాన్లకు ఒక వైపు ప్రయాణానికి రూ.15, ఇరువైపులా కలిపి రూ.30, తేలికపాటి ట్రాన్స్పోర్టు వాహనాలకు అయితే ఒక వైపు ప్రయాణానికి రూ.25, ఇరువైపులా కలిపి రూ.40, బస్సు, ట్రక్కులకు ఒక వైపు ప్రయాణానికి రూ.50, ఇరువైపులా కలిపి రూ.75 వరకు తగ్గించినట్లు ఎన్హెచ్ఏఐ పేర్కొంది.అటు ఆంధ్రప్రదేశ్లోని చిల్లకల్లు టోల్ప్లాజా వద్ద అన్ని వాహనాలకు కలిపి ఒక వైపునకు రూ.5, ఇరువైపులా కలిపి రూ.10 చొప్పున మాత్రమే తగ్గించారు. 24




గంటలలోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని రకాల వాహనాలకు టోల్ రుసుములో 25 శాతం మినహాయింపు ఉంటుందని ఎన్హెచ్ఏఐ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. 2026 మార్చి 31 వరకు తగ్గిన టోల్ ధరలు అమలులో ఉంటాయని తెలిపింది.ఇదిలావుంటే, తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లా దండుమల్కాపురం నుంచి ఆంధ్రప్రదేశ్లోని నందిగామ వరకు 181.5 కిలోమీటర్లను జీఎమ్మార్ సంస్థ రూ.1,740 కోట్లతో బీవోటీ పద్ధతిలో నాలుగు వరుసల రహదారిని నిర్మించింది. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై 2012 డిసెంబరు నెల నుంచి పంతంగి, కొర్లపహాడ్, చిలకల్లు వద్ద ఉన్న మూడు టోల్ ప్లాజాల ద్వారా టోల్ వసూళ్లు ప్రారంభమయ్యాయి. 2024 జూన్ 31 వరకు జీఎమ్మార్ సంస్థ టోల్ వసూళ్లు, రహదారి నిర్వహణను పర్యవేక్షించింది. గతేడాది జులై 1 నుంచి టోల్ వసూళ్లను ఎన్హెచ్ఏఐ ఏజెన్సీల ద్వారా చేపడుతోంది. జీఎమ్మార్ సంస్థ ఉన్నప్పుడు ఏడాదికోసారి టోల్ ట్యాక్స్లను పెంచుకునేందుకు ఒప్పందం ఉండేది. ఇప్పుడు ఎన్హెచ్ఏఐ టోల్ వసూళ్లను చేపడుతున్న నేపథ్యంలో టోల్ టాక్సులను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది

# ఒక్క శాతం మంది వద్ద 1 మిలియన్ డాలర్లు

**న్యూఢిల్లీ :** భారతదేశంలో సగం మంది ప్రజల వద్ద రూ.3.5 లక్షలు కూడా లేవు. ప్రపంచవ్యాప్తంగా చూస్తే 90 శాతం మంది ఒక్క నెల జీతం రాకపోతే వారు ఉండలేరని చెన్నైకి చెందిన ఫైనాన్షియల్ ప్లానర్ డి ముత్తుకృష్ణన్ పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ప్రస్తుతం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ వైపు చూస్తున్న సమయంలో ప్రపంచంలో ఈ సమస్య తీవ్రతరం అవుతుందని హెచ్చరించారు. ముత్తుకృష్ణన్ వరుస పోస్ట్లలో కఠినమైన వాస్తవాలను బహిర్గతం చేశాడు. సంపద కొందరి వద్దే ఉండటం, సాంకేతిక, ఆర్థిక పలు ఇతర కారణాలతో భవిష్యత్తు మరింత దారుణంగా ఉండబోతోందని తన పోస్టులలో రాసుకొచ్చారు. ప్రపంచంలోని అత్యంత ధనిక దేశాలలో కూడా ఇలాంటి సమస్యలు ఉత్పన్నం అవుతాయని తెలిపారు. ధనిక దేశాలు ఉన్నప్పటికీ చాలా తక్కువ మంది ధనవంతులు ఉన్నారు. ప్రపంచంలో వయోజనుల జనాభాలో కేవలం 1 శాతం మంది మాత్రమే వి1 మిలియన్ (8.6 కోట్లు రూపాయలు) కంటే ఎక్కువ నగదు కలిగి ఉన్నారని తెలిపారు. ప్రపంచ జనాభాలో కేవలం 10 శాతం మంది మాత్రమే జీతం అంతగా ఆధారపడి ఉండటం లేదు. మిగతా 90 శాతం మంది ఒక్క నెల జీతం రాకున్నా వాళ్లు ఆ నెల గడపలేరని పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. టెక్నాలజీతో భవిష్యత్తులో సమస్యలు తప్పవని, ఏఐ, ఆటోమేషన్, రోబోల వినియోగంతో ప్రపంచం ముందు మరిన్ని సవాళ్లు ఉత్పన్నం అవుతాయని ముత్తుకృష్ణన్ అభిప్రాయపడ్డారు.స్విట్జర్లాండ్ విషయానికొస్తే అక్కడ కేవలం ఒక శాతం మంది వద్దే దేశ సంపదలో 43 శాతం వాటా కలిగి ఉన్నారు. టాప్ 7 శాతం మంది వద్ద దేశ సంపదలో 70 శాతానికి మించి కలిగి ఉన్నారు. అసమానత అనేది ప్రతిచోటా ఉంటుంది. అయితే సగటు




సంపద పరంగా చూస్తే ప్రపంచంలోనే అత్యంత ధనిక దేశంగా స్విట్జర్లాండ్ ఉంది. ఆ దేశంలో ప్రతి వయోజనుడు? పేరిట సగటున వి685,000 (సుమారు ?6 కోట్లు) ఆస్తి కలిగి ఉన్నారని ముత్తుకృష్ణన్ వెల్లడించారు.సగటు సంపద విషయానికొస్తే స్విట్జర్లాండ్ లో సగం మంది వద్ద వి167,000 (?1.4 కోట్లు) కంటే తక్కువ నగదు ఉంది. ప్రపంచంలో అందరు వ్యక్తుల సగటు సంపద వి8,654 డాలర్లు కాగా, ప్రపంచంలోని సగం మంది వద్ద 7.5 లక్షల కంటే తక్కువ నగదు కలిగి ఉన్నారు. భారత్లో సగటు సంపద దాదాపు వి4,000 డాలర్లు కాగా సగం మంది ప్రజలు వద్ద 3.5 లక్షల కంటే తక్కువ మొత్తాన్ని కలిగి ఉన్నారు.యూబీఎస్ గ్లోబల్ వెల్త్ రిపోర్ట్ 2024ను ప్రస్తావించిన ముత్తుకృష్ణన్ ప్రపంచ సంపద పంపిణీ అనేది చాలా మంది అంతకంటే తక్కువే ఉందని స్పష్టం చేశారు. అమెరికా, స్విట్జర్లాండ్ లాంటి దేశాలు అధిక సగటు సంపదను కలిగి ఉన్నా, సూక్ష్మంగా పరిశీలిస్తే చాలా వ్యత్యాసం కనిపిస్తుంది. ఉదాహరణకు అమెరికాను తీసుకుంటే సగటు సంపన్న దేశాలలో నాల్గవ స్థానంలో ఉండగా.. వ్యక్తుల వద్ద సగటు సంపద సూచీలో 14వ స్థానానికి పడిపోయింది.

# తిరుమలలో తగ్గని భక్తుల రద్దీ



తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. సోమవారం అయినప్పటికీ భక్తులు అధిక సంఖ్యలో తిరుమలకు వస్తున్నారు. వరస సెలవులు రావడంతో భక్తులు అధిక సంఖ్యలో తిరుమలకు చేరుకుంటున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు. ఉగాది, రంజాన్ తో పాటు వరస సెలవులతో భక్తులు శ్రీవారి దర్శనం కోసం తిరుమలలో బారులు తీరారు. తమ మొక్కులు తీర్చుకునేందుకు ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి ఏడుకొండల వాడిని దర్శించుకుంటున్నారని టీటీడీ అధికారులు తెలిపారు. వరస సెలవులతో పాటు ఈ నెలలో పెళ్లిళ్ల సీజన్ కూడా ఉండటం కూడా తిరుమలలో భక్తులు రద్దీ పెరగడానికి ఒక కారణమని చెబుతున్నారు. అందుకే ఎక్కడ చూసినా భక్తులతో తిరుమల వీధులన్నీ కిటకిటలాడిపోతున్నాయి. తలనీలాలను సమర్పించే కేంద్రాలు కూడా రద్దీగా ఉన్నాయి. ఇక లడ్డూ కేంద్రాల వద్ద కూడా అధిక శాతం మంది భక్తులు ఉండటంతో క్యూ కౌంటర్లను పెంచాల్సి వచ్చిందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు. అలాగే అన్నదానం సత్రం వద్ద కూడా అదే రద్దీ కొనసాగుతుంది. తిరుమలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని 31 కంపార్ట్ మెంట్లలో భక్తులు శ్రీవారి దర్శనం కోసం వేచి ఉన్నారు. ఉచిత దర్శనం క్యూ లైన్ లోకి ఉదయం ఏడున్నర గంటలకు టోకెన్లు లేకుండా ప్రవేశించిన భక్తులకు శ్రీవారి దర్శనం పద్దెనిమిది గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు. టైమ్ స్లాట్ దర్శనానికి ఆరు గంటల సమయం పడుతుంది. మూడు వందల రూపాయల ప్రత్యేక దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులకు శ్రీవారి దర్శనం మూడు గంటలకు పైగానే పడుతుంది. నిన్న తిరుమల శ్రీవారిని 62,263 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 25,733 మంది భక్తులు తమ తలనీలాలను సమర్పించుకున్నారు. నిన్న తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం 3.65 కోట్ల రూపాయలు వచ్చిందని అధికారులు తెలిపారు.

# రంజాన్ ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట :** పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా నెక్కొండ ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక నమాజ్ ప్రార్థన కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముస్లిం సోదరులతో ప్రార్థనలు చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రంజాన్ అనేది నిస్వార్థతకు, ఉపవాసానికి,ఆధ్యాత్మిక నియమనిష్టలకు ప్రాతినిధ్యం వహించే పవిత్రమైన సమయమని,ఈ నెల మనలో సహనాన్ని పెంపొందించి, దయా కరుణలు నింపుతుందన్నారు.అన్ని మతాల మధ్య సౌహార్దం, భౌతికాభివృద్ధి కన్నా మానవత్వం ప్రధానమని ఈ పండుగ గుర్తు చేస్తుందన్నారు.ముస్లిం సోదర కుటుంబాల్లో ఆనందం,శాంతి, ఆయురారోగ్యాలు నిండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి,మతభేదాలు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేరేలా నా వంతు కృషి కొనసాగుతుందని,అందరి ఆశీర్వాదాలతో ప్రజాసేవ నిరంతరం సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలోనర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,నర్సంపేట ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, నెక్కొండ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ,



కొల్లి వెంకట సుబ్బారెడ్డి,మైనార్టీ నాయకులు ఉస్మానియా మస్జిద్ కమిటీ కమిటీ అధ్యక్షులు షేక్ షబ్బీర్,ఎండి అన్వర్, తాజ్ హోటల్ సోదరులు షమీం,షఫీక్, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, దొడ్డ విజయ్, తాళ్లూరి నరసింహస్వామి, పోలిశెట్టి భాను,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, కొత్తకొండ గణేష్, పేరాల ఉపేందర్, పట్టణ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, మూసిన శ్రీనివాస్,గుంటుపల్లి ప్రభాకర్ రావు,మువ్వ వెంకటేశ్వర్ రెడ్డి, వజ్రాల వెంకట్ రెడ్డి, బత్తుల సుబ్బారెడ్డి,రామారపు రాము, యాకుబ్ పాష,ఎండీ ఇబ్రహీం, ఎండి అఫ్జల్,అమీర్, యాకుబ్ పాషా, సలీం,నియోజకవర్గ ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com